
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఉగాది సంచిక

30-3-79
75 పైసలు





పాతరోలరు తీసిపారవేసినందున మీడబ్బు నష్టమై పోతుంది

సుందరం ఇండస్ట్రీస్ మీపాత రోలర్లను, క్రొత్త రోలర్లంత మంచివిగా చేయగలరు. వెడిపోయిన భాగములను ఉపయోగిస్తూ పాత రోలరు పైన సాటిలేని తమ సాంకేతిక నేర్పుతో మరల రబ్బరు కప్పు వేస్తారు. ఆ విధంగా చేయుటవలన ఒక క్రొత్త రోలరు అనేకమార్లు తయారవుతుంది మీ డబ్బును మీరు మరల మరల అదా చేసికొనేందుకు వీలు కలుగుతుంది

పాత రోలర్లకు క్రొత్తవి

మాకు మూడు వారముల వ్యవధిని, మీ పాత రోలర్లను, (27 సెంటిమీటర్ల నుండి 500 సెంటిమీటర్ల పిరకుగల వాటిని) యివ్వండి అవి మరల పని చేయగలట్లు మేము చేస్తాము. ప్రత్యేకమైన కలపడంతో వానికి మరల రబ్బరు కప్పువేసి, అవి తిరుగా మీ అచ్చు, తోళ్ళ పదును, కాగితం, వస్త్రముల కన్ఫెక్షనరీ, మరియు తేయాకు తయారు యంత్రములందు పనిచేయుటకు సంసిద్ధమగునట్లు చేయగలము

అధిక మన్నికనిచ్చు మా రహస్య విధాన రోలరుమీది రబ్బరు, మరల మరల వదలి పోకుండా గట్టిపట్టు నిచ్చుటకు, అధిక ఉష్ణోగ్రతలందు, తేమయందు త్వరగా అరిగి పోకుండుటకు తగిన విధములో శ్రేష్ఠమైన మా రబ్బరు మిశ్రమములను మేమే తయారు చేసికొందుము.


క్రొత్త జీవితం యిచ్చుటకు పూర్తిగా విప్పి నిర్మిస్తాము

మేము మరల రబ్బరు కప్పు వేయుటలో కూడా యెంతో భేదము గలదు మీ రోలరు రబ్బరు మీద మేము రబ్బరుపూత మాత్రమే వేయము మీ రోలరును పూర్తిగా మధ్య భాగమునందున్న లోహంతో సహా క్రొత్తదిగా నిర్మిస్తాము. ఇందువలన మీ రోలరుమీద పాత రబ్బరు యే మాత్రం వుండదు. దీని ఫలితం ఇది క్రొత్త రోలరువలెనే పనిచేస్తుంది మరొకమారు మీ రోలర్లు బాగా అరిగిపోయి సరిగా పనిచేయకుండా వుంటే వాటిని మా వద్దకు పంపండి వానికి మేము పరిపూర్ణమైన క్రొత్త జీవితాన్ని యిస్తాము.

SIRUBBER TVS

మీ రోలర్లని తిరిగి పరిభ్రమింప చేస్తాం. మరొకసారి, మరొకసారి మరియు మరొకసారి.

సుందరం ఇండస్ట్రీస్ లిమిటెడ్,
ఉసిలంపట్టి రోడ్డు
కోచ్చడై మధురై - 625 016



SAA/SI/257/TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 1972]
శుక్రవారం : 30-3-'79
కాలయుక్తనామ సం. చైత్ర శు. విదియ
సంపుటము 72 : సంచిక 29
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

పోస్టేజితో సంవత్సర చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

మనలో మాట

మా పాఠకులకు రచయితలకు, ఏజెంటులకు, ప్రకటన కర్తలకు అందరికీ ఉగాది శుభాకాంక్షలు!

* * *

మేము నిర్వహించిన ఫిలిం బ్యాలట్ ఫలితాలను యీ సంచిక మధ్య పేజీలలో వేశాము. బ్యాలట్ విజేతలకు మా శుభాభినందనలు. బ్యాలట్‌ను విజయవంతం చేసిన పాఠకులకు మా కృతజ్ఞతలు.

* * *

ఈ వారం నుంచి పెద్దకథ 'ప్రెసిడెంట్‌గారి అబ్బాయి' ప్రారంభిస్తున్నాము. రచయిత్రి శ్రీమతి బొప్పలగడ్డ లలితాదేవి మా పాఠకులకు సుపరిచితురాలే

* * *

ఉత్తరాల శీర్షికకి రాసేవారు కూడా, వారి పూర్తి చిరునామా ఉత్తరం చివర పొందుపరచవలసి వుంటుంది ఉత్తరాల క్లుప్తంగా వుండటం కూడా అవసరం.

ఉత్తరాలు

ముఖచిత్రం

ముద్దులొలికే సత్యకళ వర్ణచిత్రంతో ముఖచిత్రంగా వెలువడిన 16—3—79 నాటి మా (మా) ఆంధ్రసచిత్రవారపత్రిక సర్వాంగసుందరంగా యుండి కన్నుల పండుగగా యుండినది.

ఎ. పి. పుల్లారెడ్డి (గుత్తి)

* * *

సత్యకళ ముఖచిత్రంతో 16—3—79 నాటి ఆంధ్రవారపత్రిక కళకళలాడినది.

కృష్ణశీల, వై. చంద్రశేఖరన్, (చిత్తూరు

ధర్మపథం

శివుని అష్టోత్తరనామాలు గూర్చి రమణయ్యగారు చక్కగా తెలిపారు. మాకు తెలియని ఎన్నో విషయాలు ధర్మపథం ద్వారా తెలుసుకుంటున్నాము.

శ్రీమతి కోట నాగరాజకుమారి, సీతారామయ్య (పేర్నవారపేట)

కార్టూనులు

కార్టూన్లను యింకా పెంచితే బాగుంటుంది.

ముత్యాల భవాని, సూర్యకుమారి, పెద్దిరెడ్డి రాజరాజేశ్వరి పార్వతీదేవి. (మచిలీపట్నం)

లోకంపోకడ



మన తొలి పండుగ

ప్రతి సంవత్సరం ఎన్నో పండుగలు వస్తూ వుంటాయి వాటిలో కొన్నిటికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుంది. ఆ ముఖ్యమైన వాటిలో శ్రీరామనవమి, వినాయకచవితి, శ్రీజయంతి, మొదలైనవి ప్రజలలో కొన్ని తెగలవారికే ప్రధానమైనవి. సంవత్సరాది, దీపావళి, పెద్దపండుగ అధిక సంఖ్యాకుల ఆదరాన్ని పొందే పండుగలు. సంవత్సర ప్రారంభ దినంలో వచ్చేది ఉగాది పండుగ అందువల్లనే అది సంవత్సరాది పండుగ అయింది.

ఉత్తరాది వారికీ, దక్షిణాది వారికీ ఆచార వ్యవహారాదుల్లో కొంత వ్యత్యాసం ఉన్నట్టు, కాలమాన పరిగణనంలో కూడా వ్యత్యాసం ఉన్నది. ఉత్తరాది వారు బార్హస్పత్యమానాన్ని అనుసరిస్తే దక్షిణాది వారు చాంద్రమానాన్ని, సౌరమానాన్ని అనుసరిస్తారు. తెలుగువారికీ, కన్నడులకూ చాంద్రమానమే ముఖ్యం. చైత్రశుద్ధ పాడ్యమి వారికి సంవత్సరాది. సౌరమానాన్ని అనుసరించే తమిళులకు చైత్రంలో వచ్చే మేష సంక్రాంతినాడే సంవత్సరాది ప్రారంభమవుతుంది.

పంచాంగ శ్రవణం — చిత్రం : మారేమండ శ్రీనివాసరావు



సంవత్సరాదినాడు ప్రత్యేకించి దేవతా పూజ లేదు కాని వసంత నవరాత్రులు ఈ రోజుతోనే ప్రారంభమవుతాయి. మానవ జీవిత ప్రమాణంలో మరొక మెట్టుమీద అడుగు పెడుతున్న సమయంలో శీతోష్ణమైన ఆనందాన్ని కూర్చే ఈ సమయంలో నూతన సంవత్సరం ముందుకొస్తుంది. వెనకటి కష్టాలను మరిచిపోయి నవజీవనంలో ప్రథమాధ్యాయం ప్రారంభం కాగలదు. అభ్యంగస్నానం, నూతన వస్త్రధారణ, క్రొత్త మామిడి పిందెలు, చింతపండు, బెల్లం, వేపపూతలను పచ్చడిరూపంలో స్వీకరించడం క్రొత్తదనానికి సూచకములు. రాబోయే ఏడాది పాటు వివిధ రంగాలలో జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచనలు కలగడం స్వాభావికం అందువల్లనే పంచాంగం చెప్పే జోస్యులను ఆతురతతో తమ భావిని గూర్చి [illegible]కాలంలో ప్రశ్నించడం, పంచాంగం తలవ్రాతను బట్టి తమకు కలగబోయే మంచి చెడ్డలను తెలుసుకోవడం జరుగుతుంది.

అరవై ఏళ్ళ క్రిందటి మాట! నాకు ఏడేళ్ళ వయస్సు. సిద్ధార్థి సంవత్సరం ఇంకా పదిరోజులున్నదనగా — విజయనగరం సంస్థాన సిద్ధాంతులు — బూండపేటలోని పిసపాటివారు మామూలు ప్రకారం మా నాన్నగారికి పంచాంగం పంపించారు. దానిని మొట్టమొదట నేనే తీసుకుని "శ్రీ సిద్ధార్థినామ సంవత్సర సిద్ధాంత పంచాంగం" అని చదివాను. "కష్టకాలమైన సిద్ధార్థి గుర్రులో రెండో సంవత్సరం ప్రారంభమవుతున్నదన్నమాట" అని మా నాన్నగారు ఆందోళనతో అన్నారు "మరేం లేదు. కాళయుక్తి నుంచి రక్తాక్షివరకూ ఉన్న ఏడు సంవత్సరాల వివరం గుడి ఉంది కదూ! ఈ యేడేళ్ళూ కరువు, కాటకాలవల్ల జనం చాలా బాధ పడతారని చెప్పారు. అన్నిటి వెలలూ విపరీతంగా లేవూ? మరీ ఎక్కువౌతాయన్నమాట అన్నారు. అప్పుడనిపించిందినాకు నా

నా చిన్నప్పుడు 5వ ఏటినుంచీ జరిగిన సంఘటనలు ఎన్నో జ్ఞాపకమున్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కాగానే ఒక్కసారిగా అన్నిటి వెలలూ పెండింత లెక్కాయి. చారెడు నూకలకిచ్చే కొత్తిమిరి, పచ్చిమిరప కాయలు, కానీ (కాణా)కిచ్చే చీపురు కట్టా కూడా ప్రియమై పోయాయి. కారణం అడిగితే "బాబూ! యుద్ధం! యుద్ధం!" అని సమాధానం. యుద్ధానికి చీపురుకట్టలూ, మిరపకాయలూ కావలసి వచ్చాయా? అని పించేది. ఆ యుద్ధం దెబ్బ ఇంకా ఎంతో బాధగ వేఉంది ఇంతలో సప గుళ్ళు కూడా దానికి తోడు పడ్డాయని అందరూ అదరిపోయే వారు నిజానికి నాటి నుంచీ నేటివాకా జీవిత సమస్యలు యధా తథంగానే ఉంటున్నవి.

పర ప్రభుత్వం లో నలిగిపోయినా, స్వాతంత్ర్యం వచ్చాక సుఖపడవచ్చునని భ్రాంతి ఉండేది. దేశ స్వాతంత్ర్యంతోపాటు వ్యక్తి స్వాతంత్ర్యం కూడా లభించినందున సమ్మెలు, బెదరింపులు, సంఘర్షణలు, మున్నగు వాటిమూలంగా సంపాదించేవారి సంపాదన పెరిగి – దానితో అన్నిటి వెలలూ పెరిగిపోవడంవల్ల సంపాదన లేనివారి స్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నది.


సప్తగుళ్ళు వచ్చినందున జనులు వింతో బాధపడతారని భయపడనక్కర్లేదు. అవి రానప్పటి స్థితికీ, ఇప్పటి స్థితికీ వ్యత్యాసం కనబడలేదు.

పెక్కు రంగాలలో దేశంలో పురోగమనం సాగుతూనే ఉన్నది దుష్టశక్తుల ప్రభావమూ ఒక వైపు సాగుతూ ఉన్నది. అనైక్యత, స్వార్థపరత పోయినప్పుడే ప్రజా సామాన్యపు బ్రతుకు సరయైన బాటలో పడుతుంది.

దీనికి ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా నాయకులు తీవ్రకృషి చెయ్యగలరని ఆశిస్తాను.

కొత్త సంవత్సరం వివిధ రంగాలలో మేధావుల మస్తిష్కాలలో ఉదారాశయాలను ప్రవేశ పెట్టి అర్థసిద్ధికై (వస్తూత్పాదన సిద్ధికి) ప్రోత్సాహమిచ్చి ఉత్తమ ప్రయోజనాన్ని సిద్ధింపజేయగలదని ఆశపడవచ్చు – సర్వేజనాః సుఖినోభవంతు.

– అంగీరస ●



ప్రెసిడెంట్ గారి అబ్బాయి

పెద్ద కథ

జొన్నలగడ్డ లలితాదేవి

ప్రారంభం!

విజయవాడలోని ఒక నర్సింగ్ హోమ్ ముందు ఓ గుర్రపు బండీ వచ్చి ఆగింది. అందులోనుంచి తన గ్రామపు పాయితీ ప్రెసిడెంట్‌గా ఆ మధ్యనే ఎన్నికయిన పూర్ణానందం దిగి లోపలకు వస్తూ అక్కడేవున్న నర్సును చూసి "బండిలో మా ఆడవాళ్ళున్నారు" అంటూ పట్టిన చెమట తుడుచుకుంటూ చెప్పాడు.

అతన్ని ఆ ఆస్పత్రికి రావడంచేత ఇంతకు ముందే ఎరుగున్న ఆ నర్సు అదరాబాదరా బండీ దగ్గరకు వచ్చింది. మూలుగుతున్న ఆమెని ఆమెతోపాటు వచ్చిన ఆడవాళ్ళ సాయంతో లోపలికి తీసుకువచ్చి బల్లమీద పడుకోబెట్టింది.

ఆస్పత్రికి వచ్చాక పూర్ణానందం భార్య కామేశ్వరి మూలుగు మరింత పెద్దదిచేసింది. నర్సు గబగబా పైకి పరుగెత్తినట్టే వెళ్ళి డాక్టరమ్మగారిని పిలుచుకు వచ్చింది.

ఆవిడ పరీక్షించి "ఇంజక్షన్ ఒకటిచ్చి గదిలో ఎడ్మిట్ చెయ్యి." అంటూ పైకి వెళ్ళిపోతుంటే ఆపుచేశాడు పూర్ణానందం.

"డెలివరీ ఒక గంటలో అవుతుందా?" అని అడిగాడు.

"గంటా!" అని తనలో తనే నవ్వుకుని రాత్రి ఒంటిగంటలోగా రావచ్చు. ఇప్పుడేం

తొందరపడవలసిన పనిలేదు అంటూ వెళ్ళి పోయింది డాక్టర్ జగదీశ్వరి.

ప్రెసిడెంట్ పూర్ణానందం, ఆ వచ్చిన వాళ్ళూ అసంతృప్తిగా ముఖం పెట్టారు. "ఈ డాక్టరుకు పరీక్ష చేయడం సరిగ్గా రాదులా వుంది. లేకపోతే ఆ మనిషి అలా బాధతో మెలికలు తిరిగిపోతుంటే రాత్రికి పురుడు రావడం ఏమిటి ?" అంటూ వ్యాఖ్యానించాడు. ఆ మాటకి అంతా నిజమే నన్నట్టు తలవూపారు. ఆ మాట వింటూ మరింత పెద్దగా కామేశ్వరి మూల్గుతుంటే—

"వెళ్ళమ్మా నర్సమ్మా! పైకి వెళ్ళి ఆవిడని పిలుచుకురా! వచ్చి సరిగ్గా పరీక్ష చేయమను ఓ అరగంటలో ప్రసవించేటట్టు చూడమను చేతకాదంటే చెప్పమను మరో పెద్ద డాక్టరమ్మకి చూపిస్తాను" అంటూ చిందులు తొక్కసాగాడు పూర్ణానందం.

ఆ మాటే అక్షరాలా వినిపించి వచ్చింది నర్సు. డాక్టరమ్మకి కోపం వచ్చినా తమాయించుకుని మళ్ళీ లేబర్‌రూంకి తీసికెళ్ళి పరీక్ష చేసింది. "నర్స్! మరో ఇంజక్షన్ ఇవ్వు' అంటూ ఏమీ అనకుండానే పైకి వెళ్ళిపోయింది నర్సు అలాగే ఇంజక్షన్ చేసి గదిలో పడుకోబెట్టి 'మీరలా వెళ్ళి కాఫీయో టీయో తాగిరండి" అంటూ చెప్పి తను కూడా పైకి వెళ్ళింది.

"వట్టి ఆర్భాటమే గాని అసలైన పెయిన్స్ కావు అవి. వాళ్ళకి తెలియదు.

చెబితే అర్థంకాదు" అంది విసుగ్గా జగదీశ్వరి.

అవునన్నట్టు తల పంకించింది నర్స్ మేరి.

ప్రెసిడెంట్ భార్య కామేశ్వరి ఆ పేవటికి నిద్రపోయి అందర్నీ రక్షించింది ఆ పూటకి.

సరిగ్గా అదే సమయంలో పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ పూర్ణానందం ఇంట్లో భార్యకి పరిచర్యల కోసం, ఇంట్లో పనిపాటల కోసం ఏర్పాటుచేసిన పద్మావతి అనే ఇరవై రెండేళ్ళ పడుచు తన పూరిపాకలో నెలలు నిండకుండానే నొప్పులు రావడంతో నానా అవస్థా పడుతోంది. ఆ వూళ్ళో వైద్య సహాయం ఏమీ లేదు. నాటు మంత్రసానే ఆవూరికి పెద్ద డాక్టరు. చేతనయినా కాక పోయినా కేసును మ్యాటలం పట్టిందాకా పంపించదు. అలా వెళ్ళాలన్నా కొందరు డబ్బు ఖర్చవుతుందని బెంగతో వెళ్ళరు కొందరికి డబ్బులేక వెళ్ళరు వెళ్ళాలని సాహసించిన వాళ్ళు గతుకుల రోడ్డులో వెళ్ళడానికి తల్లప్రాణం తోకకి వస్తుంది.

నాటుమంత్రసాని చుక్కమ్మే వచ్చింది ఆమె అంటేనే పద్మావతికి అదురు. అయినా తప్పదు.

"నువ్వేదో పాపంచేశావే. లేకపోతే ఏడో నెలలో నెప్పులెందుకు వస్తాయి?" అంది చుక్కమ్మ వస్తూనే.

పద్మావతికి జవాబిచ్చే ఓపికలేదు అలా బాధపడుతూనే వుంది.

రాత్రి పన్నెండింటికి కామేశ్వరికి ఆపరేషన్ చేసి మగబిడ్డను తీశారు ఆమె ప్రసవించిన గంటకు పద్మావతి కూడా మగబిడ్డనే కన్నది.

కొడుకు పుట్టినందుకు ఆనందంతో ఒకటికి పదింతలు యిచ్చాడు పూర్ణానందం.

"ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో కూడా అజా పజా లేకుండా పోయిన భర్తని తలుచుకుని కన్నీరు కార్చింది పద్మావతి."

"ఇలా ఓ అర్థాంతరంగా పుట్టాడు. దేవుడిమీద భారంవేసి పెంచు బతికి బట్ట [illegible]" అంటూ చుక్కమ్మ అనే వ్యంగ్యపు మాటలకి [illegible] ఆమాయకంగా ఊరుకుంది పద్మావతి.

తన భర్త చిన్నాగాడును ప్రెసిడెంట్ పూర్ణానందం పనిమీద పంపి ఏడు నెలలు దాటినా ఇంకా తిరిగి ఇంటికి రాలేదు. [illegible] ఇప్పుడు పద్మావతికి [illegible].

పద్మావతి పక్కనే బిడ్డ చిన్నగానే వున్నాడు. నెలలు నిండని బిడ్డ "ఎలా వుండాలో అలాగే వున్నాడు ఇదే ఏ పెద్దాసుపత్రిలోనో అయితే ఏ [illegible] ఎక్కడో పడుకోబెట్టేవారట ఇప్పుడీ వాతావరణంలో ఈ పూరిపాకలో పుట్టిన వీడు నిజంగా పెరిగి పెద్దవాడైనప్పుడే మాట అనుకుంది ఆశగా పద్మావతి.

కామేశ్వరి కొడుకు చాలాబరువు వున్నాడు.



అంతా సంతోషంగా పడుకోబడిన రోజు బాబుని ఇంటికి తీసుకువచ్చారు. బారసాల అంటూ ఘనంగా విందు ఏర్పాటు చేస్తుంటే

"ఈ పద్మావతి ఎక్కడ చచ్చింది? పిల్లాడిని చూసుకోకుండా!" అంటూ రంకెలు వేసింది కామేశ్వరి.

"దానికి కొడుకు పుట్టాడు" అంటూ అందించింది ఒకామె.

ఆ మాట వింటూ కళ్ళు మిటకరించి చూసింది కామేశ్వరి.

"దానికి కొడుకు పుట్టడమేమిటి?" అంది వెటకారంగా.

ప్రపంచంలో మగబిడ్డని కనే అర్హత తనకే వున్నట్టు, మరెవరికీ లేనట్టు, మిగిలినవారంతా పసుపులే కానట్టు.

"మరే! దరిద్రమొచ్చి, దేశంలో జనాభా ఎందుకు పెరిగిపోతోందని ఇదుగో ఇలాంటి తలకుమాసినవారివల్లే" అంటూ వ్యాఖ్యానించింది.

"ఏడో నెలలో పుట్టినా బాగానే వున్నాడిప్పటివరకు" మరో ఆమె అందించింది.

"ఆ! అదేం సాధనంటే. నెలగడిచివస్తే, అప్పుడు వాడి బతుకు" అంటూ హేళన చేసింది కామేశ్వరి.

"ఏమే ... పద్మావతిరాలా !" అంటూ వచ్చాడు పూర్ణానందం.

"దానికి కొడుకు పుట్టాడట."

ఆ మాట వింటూ అదిరిపోయాడు పూర్ణానందం. "దానికప్పుడే నెలలు నిండాయా?"

"లేదు. లేకుండానే పుట్టాడట."

ఇంకేం అనలేదు పూర్ణానందం.

ప్రెసిడెంటుగారింట్లో నామకరణోత్సవానికి ఆ గ్రామంలోనివాళ్ళందర్నీ భోజనాలకి ఆహ్వానించారు. అందరితో పాటు పద్మావతికి కూడా పిలుపు వచ్చింది. విని నిర్లిప్తంగా వూరుకుంది పద్మావతి.

ఏడోనెల్లో పుట్టిన గుంటవెధవ ఎలా వున్నాడోనన్న ఆరాటం పట్టుకున్న కామేశ్వరి పద్మావతిని పిల్లాడిని తీసుకునిరమ్మని రెండుసార్లు కబురు పెట్టింది. పూర్ణానందం కూడా ఒకసారి పిల్లాడిని తీసుకు రమ్మని చెప్పడంతో పొత్తిళ్ళలో బిడ్డను తీసుకుని వచ్చింది పద్మావతి.

ముఖాన పసుపు, పెద్ద కుంకుమబొట్టు, జారుముడి వేసుకున్న తడితల, కాళ్ళకి పసుపు, నడుముకు కట్టు. పద్మావతి చిక్కినా అదోవిధమైన అందంతో మెరిసిపోతోంది.

పద్మావతి తెల్లగా దంతం బొమ్మలా వుంటుంది. అలాగే వున్నాడు బాబుకూడా!

"ఏమే! నీకొడుక్కేంపేరు పెట్టావు?" అంది కామేశ్వరి పిల్లాడిని చూస్తూ.

"శ్రీ కాం త్" ముభావంగా జవాబిచ్చింది.

"మంచిపేరే పెట్టావే!" అంది సాగదీస్తూ.

పీటలమీద కూర్చుని పిల్లాడికి తనతాత, తండ్రి పేరు కలిపి "రామకృష్ణప్రసాద్" అని నామకరణం చేశాడు పూర్ణానందం.

"తమ్ముడు బాగున్నాడు నాన్నా" అంటూ వచ్చింది ఆరేళ్ళ పార్వతి.

ఆ మాట వింటూ భార్యాభర్తలిద్దరూ గర్వంగా చూసుకోవడం క్రీగంట గమనించింది పద్మావతి.

"నేను వస్తానండీ!" అంటూ బిడ్డనెత్తుకుని బయలుదేరింది పద్మ.

"ఇదుగో పద్మా ఇలా చూడు. నాకు ఆపరేషన్ చేసి పిల్లాడ్ని తీశారు. అందుచేత నేను పిల్లాడిని కూడా మోయలేకుండా వున్నాను. నీ పిల్లాడ్ని కూడా చూసుకో వచ్చు వాడిని తీసుకుని రేపట్నుంచి ఇక్కడే మామూలుగా పని చేస్తుండు" అంది కామేశ్వరి.

ఆ మాటకి కామేశ్వరి ముఖంలోకి చూసింది పద్మ.

"ఆమె బాలింతరాలు. పూచికపుల్ల అని ఎత్తిపెట్టే పని ముందే లేదు సరిగదా ఇప్పుడు పిల్లాడిని కూడా సాకలేదు. మరి తనూ బాలింతే! కాని తను మాత్రం రేపట్నుంచి పనిలోకి రావాలి" అనుకుంటూ పేలవంగా నవ్వుతూ అలాగేనన్నట్టు తల ఆడించి చకచకా వెళ్ళిపోయింది.

ప్రెసిడెంటుగారి అబ్బాయికి ఘనమైన కానుకలే వచ్చాయి. అదేరోజు తన పాత చీర ఒకటి చింపి జబ్బల్లా చేతితో కుట్టి పచ్చి కప్పిటిని అనుకుంటూ పిల్లాడికి తొడిగి పక్కమీద పడుకోబెట్టి నీరసంగా వున్నా ఓపిక చేసుకుని బొంత కుట్టుకుంటూ కూచుంది పద్మావతి. వుయ్యాల, షరుపు, నాప్‌కిన్స్ అన్నీ వేసి ఆర్భాటంగా పిల్లాడిని ఉయ్యాల్లో వేసింది ప్రెసిడెంట్ సతీమణి కామేశ్వరి. తాంబూలం అందుకుని, అంతా పాటలు, ఆశీర్వాదాలతో ముంచెత్తారు.

సాయంత్రం దేవునికి దీపం పెట్టి రెండు చేతులూ జోడించి "నువ్వు ప్రసాదించిన ఈ కనుగందు పెరిగి పెద్దవాడై పది మందికి ఉపయోగపడే బుద్ధిమంతుడిగా తయారుచేసే శక్తిని నాకు ప్రసాదించు. కష్టాల్లోనూ, సుఖాల్లోనూ, బాధల్లోనూ, అవమానంలోనూ అన్నింటా మాకు తోడు నీడా నువ్వే! దిక్కులేనివారికి దేవుడేదిక్కు అన్నమాటని నిజం చెయ్యి" అంటూ మనసారా నమస్కరించింది పద్మావతి.

తెల్లవారిన తరువాత తను పనిలోకి వెళ్ళాలి. తప్పదు. వెళ్ళకపోతే పిల్లాడిని



పెంచేందుకు డబ్బెలా వస్తుంది?" అనుకుంటూ నిట్టూర్చింది.

"కాసిని వ్రఅనీళ్ళు తీసి పొయ్య" అంటూ ఓ ముసలామె సలహా యిచ్చింది కామేశ్వరికి.

ఆవిడ చేయలేదు గనుక పనిమనిషి దిష్టితీసి మెటికలు విరిచి అనీళ్ళు పారబోసి వచ్చింది.

2

"నెలగడిస్తే అప్పుడు!" అని పద్మావతి కొడుకను గురించి హేళనగా అనుకున్న అందరికీ ముఖం తిరిగేట్టు చక్కగా ఒళ్ళు చేశాడు బాబు శ్రీకాంత్!

తెల్లగా కను ముక్కు తీరు చక్కగా వున్న ఆ బిడ్డను చూసి తన బిడ్డతో పోల్చుకోసాగింది కామేశ్వరి.

తన కొడుకు పది పౌన్ల బరువుతో పుట్టాడు. కాని ఏం లాభం ఇప్పుడు ఏడు పౌన్లలోకి వచ్చాడు.

"దీనిదుంపతెగ! దీనికొడుకు రాయిలా వున్నాడే!" అనుకోని క్షణం లేదు.

ఎప్పుడయితే రవ్వంత అసూయ బయలు దేరిందో అప్పుడే అది దిన దిన ప్రవర్ధమానం కాసాగింది.

మూడు నెలలు తిరిగేసరికి శ్రీకాంత్ పసనపండులా తయారైతే పోత పాలుపడక రామకృష్ణ ప్రసాద్ పూచిక పుల్లలా తయారయ్యాడు అది చూసి మండసాగింది కామేశ్వరికి.

ప్రెసిడెంటు గారి అబ్బాయి

"నా పిల్లాణ్ణిచూసి కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నావు. వాడు పీనుగలా అయిపోయాడు." అంటూంటే బాధగా చూసింది పద్మ. "నోరెత్తకుండా చిన్నిపన్ను చేసినా ఈనసపోదు," అనుకుంది భారంగా. "ఛీ! వెధవ ఏందుకలా ఏడుస్తాడు!" అంటూ కస్సుమనడం, కాస్త పిల్లాడికి పాలు ఇవ్వబోతే "ఎలాగైతేనేం కన్నావులే! ఎప్పుడూ నీకు వాడి గోలే" అంటూ తిట్టుకోవడం ఎక్కువయి పోతుంటే అవి భరించలేక పోతోంది పద్మావతి.

"పాపి చూసేద్దామంటే వుండేచోటు కూడా కనిపించలేదు ఈ పల్లెలో. ఇక్కడ గాదు పట్నంవెళ్ళి బ్రతుకుదామనుకుంటే అందుక పిరికితనం అడ్డంవచ్చి "అమ్మో! నేను ఒక్కర్తినీ వెళ్ళి ఎలావుండను, ఎక్కడ వుండను." అనుకోసాగింది. రాను రానూ పిల్లాడితోపాటు కామేశ్వరి అసూయ కూడా పెరుగుతూనే వుంది.

శ్రీకాంత్ దోగాడుతూ దగ్గరకి వస్తే చేతుల్నా, జెర్రులూ పాకినట్టు మంచం అలా అలా లాడుతుంది. మంచం పట్టుకుని నిలబోబోతే విసిరి క్రింద కూలేయడం.

"ఎందుకమ్మా అలా పసివాడిని ఛడేస్తారు" అని సహించలేక పద్మావతి అంటే "ఏమిటే వాగుతున్నావు?" అంటూ చెంప ఛెళ్ళుమనిపించింది కామేశ్వరి.

శ్రీకాంత్ని ఇంటి దగ్గర దింపిరావా అంటే చూసేవాళ్ళెవరూ లేరు. రామకృష్ణ పనులన్నీ టైము ప్రకారం చేస్తూ వుండాలి ఇదొక పెద్ద సమస్యగా తయారైంది పద్మావతికి.

"దాని కొడుకు చూడవయ్యా పందిలా వున్నాడు. మన పిల్లాడికి ముక్కలిగాడుట, బోర్నవిటాలు,హార్లిక్సులు అన్నీపట్టుకురా!" అంటూ పురమాయిస్తే క్షణంలో పట్నం వెళ్ళి అన్నీ తెచ్చాడు పూర్ణానందం

అవన్నీ కలిపి పద్మావతే ఇచ్చింది బరువు తక్కువ, ఆహారం ఎక్కువ అయి పిల్లాడికి అరక్క అజీర్తి పట్టుకుంటే నిముషాలమీద పిల్లాణ్ణి ఆస్పత్రిలో చేర్చి ట్రీట్మెంట్ ఇప్పించారు.

కొంచెం జ్వరం వచ్చిన శ్రీకాంత్కి ఏ మందూ వేయలేదు పద్మావతి. రెండు రోజులు బాధపడితే దానంతటు అదే తగ్గిపోయింది వాడికి.

పూర్ణానందం అప్పుడే ఒయట వ్యవహారాలు చక్కబెట్టుకుని ఇంటికి వచ్చాడు. రామకృష్ణ నిద్రపోతుంటే తన కొడుకును ఎత్తుకుని నుంచుని వుంది పద్మావతి.

"నీ కొడుకు చక్కగా వున్నాడే పద్మా" అన్నాడు పూర్ణానందం అటూ ఇటూ చూసి.

పద్మావతి మాట్లాడలేదు.

జేబులోంచి అయిదు రూపాయల కాగితంతీసి అటూ ఇటూ చూసి "నీ పిల్లాడికి ఓ చొక్కాకొని తొడుగు" అంటూ ఆమె చేతిలోపెట్టి చకచకా లోపలికి వెళి పోయాడు పూర్ణానందం.

ఆ వోటువంక నిర్లిప్తంగా చూస్తుండి పోయింది పద్మావతి.


జేబులోంచి బిస్కట్లుతీసి కొడుకుకిస్తూ ఇక్కడేవున్న శ్రీకాంత్ చేతిలో ఒకటి పెట్టాడు పూర్ణానందం.

"నీకేమన్నా మతుండటయ్యా! పంచాయతీబోర్డు ప్రెసిడెంటువి. పనిమనిషి బిడ్డకి మనవాడితో సమంగా పెట్టొంతుంచి ఇస్తావా?" అంది కామేశ్వరి తీక్షణంగా.


"ఏదో చిన్న వెధవని" అంటూ నసిగాడు పూర్ణానందం

ఆ రోజునుంచి మళ్ళీ ఏంతెచ్చినా ఒక్క పలుకుకూడా విదిలించలేదు పూర్ణానందం.

కాలం ఎవరికోసమూ ఆగదుకనుక దంతో పాటు మనిషి గిర గిరా తిరగక తప్పదుకనుక శ్రీకాంత్ మూడేళ్ళ వాడయ్యాడు. రామ



కీ. శే. అయ్యంకి వెంకట రమణయ్యగారు



గ్రంథాలయోద్యమ వ్యాప్తికి ఆరు దశాబ్దాల పాటు కృషి చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారు తమ 89 వ ఏట మార్చి 7 న విజయవాడలో కాలధర్మం చెందారు.

1890 జులైలో జన్మించిన వీరు 1907 లో శ్రీ బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలు విని తమ జీవితాన్ని దేశ స్వాతంత్ర్యానికి, ప్రజాసేవకు, భాషా సేవకు అంకితం చేశారు. 1910 లో ఆంధ్రభారతి పేరుతో తొలి సచిత్ర మాస పత్రికను ఈయన ప్రారంభించారు. 1911 లో విజయవాడలో ఏర్పాటయిన శ్రీ రామమోహన్ గ్రంథాలయానికి పదిహేను సంవత్సరాలు కార్యదర్శిగా ఉండి, ఆంధ్రదేశములోనే దానిని ఉత్తమ గ్రంథాలయంగా తీర్చిదిద్దారు. 1915 లో గ్రంథాలయ సర్వస్వం అనే పత్రిక ప్రచురణ ప్రారంభించారు 1924లో తొలిభారతీయ గ్రంథాలయ శాస్త్ర పత్రిక ఇండియన్ లైబ్రరీ జర్నల్‌ను ఆంగ్లభాషలో విజయవాడ నుంచి ప్రచురించారు. 1919 లో అఖిలభారత సార్వజనిక గ్రంథాలయ సంఘాన్ని, 1925 లో ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాన్ని, 1928 లో మద్రాసు గ్రంథాలయ సంఘాన్ని, 1929లో పంజాబ్ గ్రంథాలయ సంఘాన్ని వీరు ఏర్పాటు చేశారు.

బాల భటోద్యమ వ్యాప్తికి ఈయన విశేషసేవ చేశారు. విజయవాడ గాంధి కోపరేటివ్ అర్బన్ బ్యాంకిని స్థాపించి సహకార రంగంలో కూడా కృషి చేశారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యుడుగా రెండు సంవత్సరాలు, విజయవాడ మునిసిపల్ కవున్సిలర్‌గా రెండుసార్లు ఈయన పని చేశారు.

భారత దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయోద్యమానికి శ్రీ వెంకటరమణయ్యగారు చేసిన సేవలకు 1977 సంవత్సరానికి 'ప్రొఫెసర్ కౌలా స్వర్ణ పతకాన్ని' అందుకున్నారు. భారత ప్రభుత్వం ఈయనకు పద్మశ్రీ బిరుదాన్ని యిచ్చి సత్కరించింది.

ఈయనకు ముగ్గురు కుమారులు, ఆరుగురు మనుమలు వున్నారు.

— (ఐ. వి.)

కృష్ణ కూడా అదే వయసు వాడైనా అంత చురుకు తెలివి మాత్రం లేదు.

మాటలన్నీ వచ్చేసాయి కాంత్‌కి. కామేశ్వరికి అదో మంట. కొడుకు కోసం రకరకాల ఆటబొమ్మలూ తెచ్చాడు పూర్ణానందం. బాల్య చాపల్యంకొద్దీ కుతూహలంగా రామం కూచుని ఆడుకునేచోట తనుకూడా కూర్చుని బొమ్మలతో ఆడసాగాడు శ్రీకాంత్. కల్లాకపటం లేని పిల్లలిద్దరూ ఆడుకుంటూ ప్రపంచాన్నే మరిచిపోయారు. ఇంతలో కామేశ్వరి, పూర్ణానందం వచ్చారు. ఇంకేముంది! తన బిడ్డతో సమానంగా ఆడుతున్న కాంత్‌ని చూసి ఆగ్రహోదగ్రురాలైంది కామేశ్వరి.

"ఓరి వెధవ?" అంటూ చెయ్యి పుచ్చుకుని లాగి ఈవతల పడేసింది. అంతేనా దబదబా నాలుగు బాదింది కూడా! ఇదంతా చూస్తూనే వున్నాడు పూర్ణానందం.

బాబు ఏడుపుకు పరుగెత్తుకుంటూ వచ్చింది పద్మావతి.

"వెధవ. వెధవాని. వీడి అంతస్తేమిటి వాడి అంతస్తేమిటి?" అంటూ మండిపడుతుంటే —

"పిల్లలకి అంతస్తులు తెలుస్తాయా?" అని అడిగింది పద్మ కొడుకుని దగ్గరకు తీసుకుంటూ.

"తెలియకపోతే తెలిసిన పెద్దదానివి నువ్వు వున్నావుగా!" అని అడిగింది అక్కసుగా.

"నాకంటే పెద్దవారుమీరు. మీ అబ్బాయివి దగ్గరకు రానీయకుండా చూసుకోండి" అంటూ అప్పుడే తన పాకలోకి వెళ్ళిపోయింది విసవిసా పద్మావతి.

"ఎంత పొగరో చూశారా!" మండిపోతూ అడిగింది.

చూశావన్నట్టు తలూపాడు కామేశ్వరమ్మ మొగుడు.

"మరీ మూడోఏటికి ఏబడికి పంపను." అనుకుంటూ నిట్టూర్చింది భారంగా.

ఆ రోజంతా పనిలోకిరాలేదు పద్మ. మూడుసార్లు కబురు చేశాక మర్నాడు వచ్చింది.

"మింగమెతుకులు లేకపోయినా విసాలకు సంపెంగనూనె అని నీకు జరుగుబాటు లేకపోయినా పనిలోకి రావన్న మాట" అని అడిగింది రుస రుసలాడుతూ.

"ఏం చూసుకునే ఆ పొగరు నీకు." అని అడిగాడు పూర్ణానందం.

"పొగరు వుంటేనేం లాభం! మీబోటి వారికుంటే ఎప్పటికైనా ఉపయోగం" అంటూ అవతలకి వెళ్ళిపోయింది పద్మావతి. పూర్ణానందం పళ్ళు కొరుక్కున్నాడు.

వరసనే నాలుగు రోజులు కొడుకుని తీసుకురాకుండా వచ్చింది పద్మ.

"ఏమయ్యాడే నీ కొడుకు?" అంది ఆరాగా.

"బడికి పంపిస్తున్నాను."

ఇంకేముంది. కామేశ్వరి వళ్ళు వేడెక్కిపోయింది. "వెధవ పనిదాని కొడుకు బడికిపోవడం! తన కొడుకు ఇంట్లో కూర్చోవడమా!"

అంతే మూడోనాడు అట్టహాసంగా అక్షరాభ్యాసం చేశాడు రామకృష్ణప్రసాద్‌కి.



ప్రెసిడెంట్‌గారి అబ్బాయి

బడిలో చదువు, ఇంటిదగ్గర ప్రైవేటు. ఇది చూసి నవ్వుకుంది పద్మావతి.

"బాబుగారూ! నా పిల్లాడికి కూడా నాలుగు ఏ. బి. సి. డి. లు నేర్పుతారా! ఏదో నాకు తోచింది ఇచ్చుకుంటాను" అని అడిగింది పద్మ.

"నీ పిల్లాడికేమే! చక్కగా దిద్దుతాడు. నిజానికి వాడికి ఏ ట్యూషనూ అక్కర్లా! అయినా అడిగావు కనుక రేపట్నించి తీసుకురా" అన్నాడు పంతులు.

అది విన్నది కామేశ్వరి. వెంటనే సుడిగాలిలా ప్రెసిడెంటు దగ్గరికి పోయి "ఏమయ్యా! పేరు పెద్దవారిది. తిండి ఇంటివారిదని నువ్వు బోలెడు డబ్బుపోసి ప్రైవేటు చెప్పించడం, మరో వెధవ నేర్చుకోవడమూ" అని అడిగింది.

కథంతా విని "రేపు మాట్లాడతాలే" అని హామీ ఇచ్చాడు భార్యకి.

మర్నాడు పలకా బలపంతో శ్రీకాంత్ కూడా వచ్చి కూర్చున్నాడు. ఇద్దరికీ మామూలుగా చెప్పాడు పంతులు. భార్య కిచ్చిన వాగ్దానం ఆరోజు, మర్నాడు కూడా నెరవేర్చలేక పోయాడు పూర్ణానందం పను లుండటంతో. మూడోనాడు భార్య మళ్ళీ హెచ్చరించడంతో పనులన్నీ మానుకుని ప్రక్కనే కూర్చున్నాడు.

పంతులు చెప్పేవన్నీ తన కొడుకుకంటే శ్రీకాంత్ శ్రద్ధగా వినడం అతనిలో కూడా అసూయ రేపింది.

"ఏమయ్యోయ్ పంతులూ! నువ్వు నా దగ్గర డబ్బుతీసుకుని ఇద్దరికీ చెబుతున్నావు గనక నీకు సగం జీతమే ఇచ్చేది" అన్నాడు ఖరారుగా. ఆ మాటకి తెల్లబోయాడు పంతులు.

అతనేదో అనేలోగా పద్మావతి విని ఉరుగ్గా చూసింది పూర్ణానందం కేసి. అది చూసి కాస్త తత్తర పడ్డాడు పూర్ణానందం.

"నా పిల్లాడు వచ్చాడని పాపం ఆయన నోట్లోదేనికిలెండి మట్టి కొట్టడం" అని "నా అబ్బాయికి మీరు చెప్పద్దులెండి పంతులుగారూ" అని "లేవరా కాంత్! పోయి ఇంటిదగ్గర కూర్చుని దిద్దుకో." అంటూ వెంటనే లేవదీసి పంపేసింది.

విజయ గర్వంగా పూర్ణానందం, కామేశ్వరి ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంటే అది గమనించి మనసులోనే అసహ్యపడ్డాడు పంతులు. ఏపాటి సంస్కారమూలేని ఇలాంటి వ్యక్తిని ప్రెసిడెంటుగా ఎన్నుకున్న ఆ ఊరి ప్రజల అమాయకత్వానికి చాలా చింతించాడుకూడా.

3

మళ్ళీ ఎలక్షన్లు వస్తున్నాయంటే ముందే మొదలుపెట్టాడు పూర్ణానందం.

"ఏరా జోగులూ, ఈసారి మనకి పోటీగా ఎవరైనా నిలబడుతున్నారా?" అనిఅడిగాడు.

"లేదండీ ఈ గ్రామంలో మీకు ఎదురు నిలబడే మగాడెక్కడున్నాడండీ," అంటూ పొగిడాడు జోగులు.

పూర్ణానందం గర్వంగా మీసం మెలివేసుకున్నాడు.

"కాముడూ! ఈసారికూడా మనమేనే ప్రెసిడెంటు" అంటూ భార్యామణి దగ్గర చాటుకున్నాడు గొప్పదనాన్ని. కామేశ్వరిచాలా సంతోషించింది.

పద్మావతి ఆ మాటవిని మనసులోనే చిరాకు పడింది. ఆ సాయంత్రం పొలం కూలీలకు ధాన్యం కొలుస్తూ "ఏమన్నా! మీరంతా పూర్ణానందంగారినే ఎన్నుకున్నా రటగదూ!" అని అడిగింది పద్మావతి.

"మరి మన వూరంతటికీ డబ్బున్నోరు ఆరేగదండీ!" అంటూ జవాబిచ్చారు అమాయకంగా.

పద్మావతి మళ్ళీ ఏం మాట్లాడలేదు.

"ఏమయ్యోయ్! దానికొడుకు చూశావా!

నవయుగాది

ప్రజ్ఞాదీపకం గళమెత్తి పాడినవేళ
ప్రగతికేకి పురివిప్పి ఆడిన వేళ
సౌభ్రాత్ర సహకారం పూసినవేళ
—నాడే నవయుగాది.
నవ జీవనానికి పునాది.
మత్సరపు మంచుతెరలు వీడిన వేళ
మానవత్వం మొగ్గతొడిగిన వేళ
వర్గభేదం నశించిన వేళ
స్వర్గధామం వెలసిన వేళ
—నాడే నవయుగాది!
నవ జీవనానికి పునాది.

- మారుతి.

లక్నో కోర్టులో వింతకేసు!

ఒక సిఫార్సు నిమిత్తం తాను ఓ యు. పి. క్యాబినెట్ సీనియర్ మంత్రిగారింటికి వెళితే ఆయన బలవంతంగా బట్టలు విప్పించి తన కామ వాంఛ తీర్చుకున్నాడని, ఒక 24 సంవత్సరాల యువకుడు లక్నో కోర్టులో చేసిన ఫిర్యాదు విచారణకు వచ్చినప్పుడు అంతా ఆశ్చర్యపోయారట. ఆ యువకుడు తన కేసును ఉపసంహరించుకున్నా, యీ మంత్రిగారు పరువు నష్టం దావా వేయలేదో మరి అని యిది తెలిసిన వారాశ్చర్యపోతున్నారు— పాపం మరి!

తల్లుల ఆవేదన!

బ్రిటనులో ఉద్యోగాలకు తల్లులూ వారి పిల్లలూ కూడా పోటీ పడుతున్నారట. ఉద్యోగార్థులు చూసేవాళ్ళు వయస్సు మళ్ళిన తల్లుల కన్నా వయస్సులో వున్న వారి పిల్లలనే ఎన్నుకుంటున్నారట. దీనివల్ల తమ భర్తల జీతాలతో జీవితం గడవని కుటుంబాలకు తాము సంపాదించి ఆదుకునే అవకాశాలు తక్కువవుతున్నాయని తల్లులు వాపోతున్నారట. అవునుగానీ ఆ తల్లుల పిల్లల సంపాదన ఆ కుటుంబాలకు కాదా! బ్రిటనేమన్నా విడ్డూరంటా!

పాశ్చాత్య డైరీ

షష్ఠిపూర్తి ఐనా....!

పారిస్‌లో షెర్లీ అనే ఆమె గత 45 సంవత్సరాలుగా నృత్య ప్రదర్శనలిస్తున్నదట, ఆమెకిప్పుడు అరవై యేళ్ళట అయినా, యీనాటికి కూడా ఆమె తన బృందంతో నిత్యమూ నృత్యం ప్రాక్టీసు చేస్తూంటుందట. ఆమె కన్నులలో విచిత్రమైన ఆకర్షణ వుండేదట. ఆ ఆకర్షణ కాకర్షితులైన వారామెకారోజులలో 'బ్లూబెల్' అని పేరు పెట్టారట. షెర్లీ యీ నాటికికూడా బ్లూబెల్ పేరుతో నే ప్రసిద్ధట.

రాజస్థాన్‌లో తపాలా సమస్య!

రాజస్థాన్‌లో ఎడారి చుట్టు ప్రక్కల గ్రామాల వారు ఓ ఉత్తరం పోస్టు చేయడానికీ, పొందడానికీ కొన్ని వందల మైళ్ళ ప్రయాణం చేయాలట. ఆ చుట్టు ప్రక్కల వూళ్ళలో పోస్టాఫీసులేదట. ఒంటెల మీద పోస్టు రవాణాలు జరుగుతాయట కొన్ని వూళ్ళకు మాత్రమే. మరి కొన్ని వూళ్ళకు యీ ఒంటె పోస్టు రవాణాలు కూడా లేవట. అవి చాలా పెట్టుబడి, ఖర్చులతో కూడినవని చిన్నచిన్న గ్రామాలకీ సదుపాయం ప్రభుత్వం కలుగజేయటంలేదట.

పద్యాలు, పాఠాలు గడగడా చదివేస్తున్నాడు" అంది కామేశ్వరి అక్కసుగా.

ఆ మాటకి భార్య కళ్ళల్లోకి చూసి "దాని కొడుకు సంగతి ఎవడికి కావాలి?" అని అడిగాడు పూర్ణానందం విసుగ్గా.

పంతులు పయినేటు చెప్పడానికి వచ్చాడు ప్రెసిడెంట్ ఇంటికి "మా అబ్బాయికి ఇంగ్లీషు పుస్తకం కావాలన్నారట. మీరే తెప్పించి పెట్టండి" అంటూ కొంగుకు కట్టుకున్న రెండు రూపాయలు తీసి పంతులుగారి చేతిలో వుంచింది పద్మావతి

అది అందుకుని "నీ పిల్లాడు చాలా చురుకైనవాడే పద్మా: బాగా చదివించు కష్టపడి" అన్నాడు పంతులు.

ఆ మాటకి కలువ పువ్వులా వికసించినా మళ్ళీ వెంటనే అలాగే ముడుచుకుపోయింది పద్మావతి

"నా దగ్గర డబ్బేది బాబూ! పేద వాళ్ళకి చదువెలా వస్తుంది" అని అడిగింది భారంగా.

"ఆ సరస్వతీ ప్రసన్నం వుంటే మీవాడే గొప్పవాడై పోవచ్చు."

ఆ మాట విన్న కామేశ్వరి "అవుతాడు. అవుతాడు ఎందుకవడు! మీలాంటివాళ్ళంతా అందలానికి ఎక్కిస్తుంటే అవకేంచేస్తాడు" అని తీక్షణంగా చూసింది మేస్టారి వంక

"నా బిడ్డ అంటే మీకెందుకంత కంటగింపు? ఈవూళ్ళో చాలామందే పిల్లలువాడి ఈడువాళ్ళున్నారు. వాళ్ళందర్నీ వదిలి నా బిడ్డనే ఆడిపోసుకుంటారు దేనికి?" భరించలేక అడిగింది పద్మావతి ఆ మాటకి కాస్త తగ్గింది కామేశ్వరి

ఇంతలో పంతులుగారు కలగజేసుకుని రామకృష్ణచేత పుస్తకాలు తెరిపించడంతో కాస్త సర్దుకుంది వాతావరణం.

"ఆ ఇంగ్లీషు పుస్తకం వాడికి కూడా పట్టండే" అంది కామేశ్వరి. అలాగేనన్నట్టు తలవూపాడు. ఆయనే వెళ్లి పుస్తకాలు గూడా తెచ్చాడు. తెచ్చిన వారం అయినా పుస్తకం తెరిచిన పాపాన పోలేదు.

"ఏమయ్యా మేష్టరూ! ఆ యింగ్లీషు పుస్తకం చెప్పవేం?"

"మీ అబ్బాయికి ఇంకా ఏ. బి. సి. డీ.లు నాలుగు బళ్ళూ రాలేదు."

"వెధవ బళ్ళు. రెండు వస్తే చాల్లే! పుస్తకం చెప్పు."

పూర్ణానందం మాటకి "అలాగే నాదేం పోయింది" అని వూరుకున్నాడు పంతులు.

శ్రీకాంత్ ఆ పుస్తకం నెలరోజుల్లోనే పూర్తి చేశాడు. ఏంత పాఠం యిచ్చినా చక్కగా అప్పచెప్పేస్తుంటే పంతులే ముచ్చటపడేవాడు. ఎందులో చూసినా ఫాబే ఫస్టు. పైగా తల్లి పేదదని అంతర్గతంగా పంతులికి కూడా సానుభూతి వుంది తన కులస్తురాలే అని తెలిసినప్పటినించే అతని మనస్సు మరింత జాలి సానుభూతితో నిండిపోయింది.

"ఎంతయినా చూడు. ఆ పంతులికి ఆ వెధవంటే అభిమానమేనయ్యా! వాడికి చెప్పినట్లు మనవాడికి చెబితే వొందుకు రావు?" అంది భర్తతో కామేశ్వరి.

"పోనీద్దూ! స్వతహాగా వాడు తెలివైన వాడు. మనవాడికి ఓపిక తక్కువ. ఓ ఏడాది గడిస్తే మనవాడూ బాగానే చదువుతాడు."

"ఏడ్చినట్టుంది తెలివి! ఏడాది చదువు సరిగ్గా లేకపోతే తప్పే కూచుంటాడు. వాడేమో మరో క్లాసుకు పోతాడు. మన వాడు ముందుండాలి, వాడు వెనక వుండాలి అర్థమయిందా?" ఖంగుమనే భార్యకంఠానికి హడలిన ప్రెసిడెంట్ అర్థం అయిందని తల వూపాడు.


"ఇదుగో పంతులూ! ఈ ఏడు ఆ శ్రీకాంత్‌గాడిని ఫెయిల్ చెయ్యి లేకపోతే నీకివూళ్ళో తిండి పుట్టదు." పూర్ణానందం మాటలకి సంతోషించలేదు సరిగదా పసివాడి మీద ఏదో పట్టుదల సాధిస్తున్న పూర్ణానందాన్ని చూసి మనసులోనే ఏవగించుకున్నాడు. "ఎందుకని? ఆ అబ్బాయి బాగా చదువుతాడు. చదివే వాళ్ళని కావాలని ఫెయిల్ చేయడం అంత దౌర్భాగ్యం మరి ఒకటి లేదు."

"అవన్నీ అనవసరం నీకు. చెప్పింది చెయ్యి" నిప్పులు కురిపిస్తూ అని వెళ్ళిపోయాడు పూర్ణానందం.

(ఇంకా వుంది)

సెలవు

పులిచెర్ల సాంబశివరావు



"మనిషికి మంచితనాన్ని మించిన గొప్ప అర్హత లేదండీ!" అన్నారు వీరస్వామిగారు.

"కరెక్టుగా చెప్పారండీ!" అన్నాను నేను ఆయనతో పూర్తిగా ఏకీభవిస్తూ!

ఇక ఆయనకు సంభాషణ ఎలా పొడిగించాలో తెలియక "టయిమయిందిగా వెళదామా!" అన్నారు. నేను స్టాఫ్‌రూంలో చుట్టూ చూశాను. ఇంగ్లీషు డిపార్ట్‌మెంటులో సుబ్రహ్మణ్యంగారు కాంపోజిషను పుస్తకాలు దిద్దుకుంటున్నారు. చివరిగంట కావడానికి ఇంకా పదిహేను నిమిషాలు టయిముంది. కానీ అయిదవ పీరియడు పూర్తికాగానే చాలామంది లెక్చరర్లు ఇళ్లకు వెళ్ళిపోయారు. రోజూ యింతే! క్లాసులున్న వాళ్ళూ, ఒకళిద్దరు భయస్తులూ తప్ప అంతా ఆరవగంటలో వెళి పోతారు

"ఏమిటి ఆలోచిస్తున్నారు? మన పని పోయిన తరవాత కూడా ఇక్కడెందుకూ? మన ఈ ఒక్క కాలేజీలో తప్ప ఎక్కడా స్టాఫ్ చివరిగంటలో కాలేజీలో ఉండాలనే నిబంధన లేదు. అంతగా ప్రిన్సిపాల్ పిలిచి లాస్ట్ అవర్ ఎందుకు వెళ్లిపోయారంటే సమాధానం ఉండనే ఉంది!" అన్నారు వీరస్వామిగారు.

'ఏమిటి?' అన్నట్లు చూచాను.

"ఏముందీ! స్టాఫ్‌రూం ఒక మురికి కూపంలాగా తయారయింది సార్! ఇక్కడ ఉన్నంత సేపూ వాడిమీద వీడూ, వీడిమీద వాడూ పితూర్లు చెప్పకోవడం వీళ్ళపని. అందుకే వీళ్లమధ్య ఉండే బదులుగా ఇంటికెళి విశ్రాంతిగా మరునటి రోజు క్లాసులకు ప్రిపేర్ అవటం మంచిది గదా అని ప్రిన్సిపాల్‌గారికి చెబుతా!"

"భలే సమాధానం సిద్ధం చేశారే!" అన్నా నవ్వుతూ. నాకు తెలుసు. వీరస్వామిగారు ముందుగా ఇంటికి పోయేది ఎందుకో! స్నాన పానాలు ముగించుకొని ఏ సినిమా హాలు దగ్గరో ప్రత్యక్షం కావడమే ఆయన మహదాశయం.

ఇద్దరం స్టాఫ్ రూం నుంచి బయట పడ్డాం. మా కాలేజీ ఊరి చివర ఉంది. మెయిన్‌రోడ్డు అక్కడకు రెండు ఫర్లాంగులుంటుంది. కాలేజిని ఆనుకొని ఉన్న ప్లే గ్రౌండులో ఆటలు జోరుగా సాగుతున్నాయి. ఎవడో కుర్రాడు సైకిలు మీద పోతూ "ఒరే ఈరసామి! వస్తున్నాను ఆగరా!" అని ముందున్న తన స్నేహితుణ్ణి పిలుస్తున్నట్లు నటిస్తూ పెద్దగా కేక వేశాడు.

మా యిద్దరికీ అర్థమైంది; వాడు అలా కేక వేసింది ఎందుకో! అయితే ఇద్దరమూ దాన్ని సీరియస్‌గా తీసుకోలేదు. ఈ విద్యా విధానంలో అధ్యాపకులకు ఇలాంటి విషయాలు సర్వసామాన్యం మరి. అయినా వీరస్వామిగారు ఉండబట్టలేక "దొంగ ముండా కొడుకులికి బుద్ధి రాదండీ!" అన్నారు. నేను ఊరుకుంటే బావుండదని:

"వెధవలు చూడటానికి ఎర్రగా బుర్రగా ఉంటారు కానీ తలల్లో మాత్రం బంకమట్టి ఉంటుందండీ!" అన్నాను. నా వ్యాఖ్యానంతో

ఆయనకు శారీరికంగా కలిగిన మానసిక బాధ కొంత ఉపశమించిం దనుకుంటా! వెంటనే అసలు విషయం మార్చారు

"ఏ! ఈ వేధన గురించి ఆలోచించేం వచ్చింది లెండి! ఎప్పుడూ ఉండేదేగా! ఏదైనా మంచి విషయం మాట్లాడుకుందాం. మీరేం సినిమాలు చూశారు?" అన్నారు వీరస్వామి గారు. ఆయనకు సినిమా పిచ్చి ఎక్కువ. రోజూ ఓ గంటసేపైనా సినిమా విషయాలు మాట్లాడందే ఉండలేరు. తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీషు, కన్నడ, కర్నాటక... అనే భేదభావం లేకుండా అన్ని సినిమాలూ చూస్తారు. మరునటిరోజు పెద్దగా షో ప్రారంభంలో ఆ సినిమా సంగతులను వివరించి గూడా చెబుతారు. నిజానికి ఆయన్ని చూస్తే ఎవరికైనా ఈర్ష్య కలుగుతుంది. చీకూ చింతా లేకుండా జీవితం గడపగలుగుతున్నారు. సంతృప్తితో తృప్తిగా కాలం వెళ్ళబోస్తున్నారు. ఇక జీవితంలో ఆయనకు ఏ కోరికలూ, ఆశలూ, ఆశయాలూ లేవు అప్పుడప్పుడూ అంటూ వుండేవారు "నా జీవితంలో ఒకే ఒక్క కోరికండీ! అదేమిటంటే నా చివరి క్షణాల్లో సాలిటెంట్ గ్రీన్ ఇంగ్లీషు చిత్రంలో లాగా 70 యం. యం. స్టీరియో ఫోనిక్ సౌండుతో మంచి సినిమా చూస్తూ ప్రాణం వదలాలని!" అని

ఇద్దరం మెయిన్ రోడ్డుమీదకు వచ్చి సిటీబస్సు ఎక్కాం.

2

"మనిషికి మంచితనాన్ని మించిన గొప్ప అర్హత లేదండీ!" అన్నారు వీరస్వామిగారు మరునటిరోజు గూడా! మొదటి గంట ఇద్దరికీ చెరో ప్యాకెట్ వేసుకొని ఇద్దరం మేము కుర్చీల్లో తిరిగ్గా కూర్చొని ఉన్నాం

"ఏమిటి ఈ మాటను పదేపదే అంటున్నారు నిన్నగూడా ఇదే వాక్యం అన్నట్లు గుర్తు!"

"అవును. ఇక నా జీవితాశయం ఇదే! నేను ఏదైనా ఇతరులకు చెప్పే నీతి వాక్యమంటూ ఉంటె ఇదే! ఎన్నో సినిమాలు చూసిన తరువాత నేను ఈ నిర్ణయానికి వచ్చాను!"

ఆయన నీతి వాక్యాల్లో గూడా సినిమా ప్రసంగం తెచ్చేసరికి నాకు నవ్వు వచ్చింది

"మీరు సినిమాతో ముడి పెట్టకుండా ఏ సంగతి చెప్పరు గదా!" అన్నాను

సెలవ

—అవునండీ! సినిమా అంటే ఏమిటి? జీవితానికి ప్రతిబింబమే గదా! అసలు ఒక విధంగా చూస్తే మన జీవితాలన్నీ సినిమాలు గక ఏమిటి?"

నేను మౌనంగా వింటున్నాను.

"సినిమాలు మూడు గంటలయితే మన జీవితాలు ముప్పయి సంవత్సరాలో లేక అంతకు రెండింతలో! అంతేగదా! సినిమాలో కష్టసుఖాలూ, ప్రేమలూ పెళ్ళిళ్ళూ, రాగద్వేషాలూ చావు పుట్టుకలూ ఉంటాయి. మానవ జీవితాలూ ఇంతేగదా! ఇక సినిమాకూ మన జీవితానికీ తేడా ఏమిటి? కొందరి జీవితాలు కలర్‌లో 70 ఎం. ఎం. లో సుందరంగా సాగిపోతాయి మరి కొందరి జీవితాలు బ్లాక్ అండ్ వైట్‌లో నడుస్తాయి!"

ఆయన అనర్గళంగా మానవ జీవితానికీ, సినీ రీళ్ల సంబంధాలను ఉపన్యసిస్తుంటే నేను విస్తుపోయి వింటున్నాను

"ఇంకో విషయం చూడండి మూడు గంటలుంటుందనే నమ్మకంతోనే సినిమా ఆరంభింపబడుతుంది. కానీ మధ్యలో ఏం అవాంతరం వస్తుందో హాలు ప్రొప్రయిటర్‌కి కూడా తెలియదు గదా! ఫిలిం తెగిపోవచ్చు కరెంటు పోవచ్చు. ప్రొజెక్టరే చెడిపోవచ్చు మన జీవితమూ ఇంతే! సాఫీగా సాగిపోతుందనే ఆశతోనే జీవనయాత్రను ప్రారంభిస్తాం మధ్యలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు అలా హఠాత్తుగా ఊహాతీతమైన సంఘటనలు జరిపించేదానినే విధి అంటారు — విధిచేతుల్లో మనం కీలుబొమ్మలం కాబట్టి బ్రతికిన నాలుగు రోజులూ అందరిచేతా మంచివాడనిపించుకోవాలి. ఇతరులకు మన చేతనైనంత సాయం చేయాలి. వందరోజులు ఆడిన చెత్త సినిమా కంటే పదిరోజులు ఆడిన ఉత్తమ చిత్రమే ఎక్కువ కాలం ప్రజలకు గుర్తుంటుంది!"

గంట కొట్టడంతో ఇద్దరం డస్టరూ, అటెండెన్సు రిజిస్టరూ తీసుకొని క్లాసురూములవైపు నడిచాం

3

మళ్ళా మరుసటిరోజు కూడా మంచితనాన్ని గూర్చే వీరస్వామిగారు మాట్లాడారు రోజూ కేవలం సినిమా విషయాలే మాట్లాడేవారు కానీ ఈ మధ్య ఎందుకో దాంతోపాటు మంచితనాన్ని కూడా కలిపి మాట్లాడుతున్నారు. మా సంభాషణ సాగుతున్నంతసేపూ ఇంగ్లీషు లెక్చరరు సుబ్రహ్మణ్యంగారు కాంపోజిషను పుస్తకాలు దిద్దుకుంటూ అప్పుడప్పుడు మావైపు చూసి చిరునవ్వులు విసురుతూ ఉండేవారు. ఇవ్వాళ ఆయన సీటు ఖాళీగా ఉంది.

"ఏమిటీ మన సుబ్రహ్మణ్యంగారు కనబడటం లేదు ఈవేళ!" అన్నారు వీరస్వామిగారు.

"సెలవు పెట్టారండీ!" అన్నాను.

"ఓహో డిసెంబరు దగ్గర పడుతోంది గదూ! సెలవలు మురిగిపోకుండా ఉపయోగించుకుంటున్నట్టున్నారు."

ఉద్యోగస్థుల్లో సెలవలు అధికంగా పెట్టేవాళ్ళకంటే పెట్టనివాళ్ళే అధికంగా ఉంటారు సెలవు పెట్టేవాళ్ళు కొద్దిమందే అయినా అధికారులు మాత్రం ఎక్కువమంది సెలవలు పెడుతున్నట్టుగా ప్రచారం చేస్తారు. ఆ భయం లేకపోతే మరీ విచ్చలవిడిగా సెలవలు పెట్టే ప్రమాదం లేకపోలేదు.

వీరస్వామిగారన్నారు.

"చూడండి! నేను ఉద్యోగంలో చేరి పదేళ్ళు అయింది మొత్తం పది సెలవలు కూడా పెట్టలేదు ఎప్పుడూ ఒక నిమిషం లేటుగా కూడా కాలేజీకి రాలేదు అయితే ఏం లాభం? మనల్ని మెచ్చుకొని మేకతోలు కప్పరుగదా! పై పెచ్చు ఎప్పుడైనా పొరపాటున ఆలస్యంగా వచ్చినా, క్లాసుకి పోకపోయినా మెమోలు తప్పవు గదా! పాపం ఇన్నాళ్ళూ నిజాయితీతో పనిచేశాడులే అని జాలితలుస్తారా? లేదుగదా!"

నే నవ్వుకున్నాను.

"అవుననుకోండీ! కానీ మీరు చెప్పినట్టు మంచితనం, నిజాయితీ అనేవి మనిషికి ముఖ్యం గదా! మనం ఈ కోవలోకి చెందినవాళ్ళమైనప్పుడు అబద్ధంచెప్పి ఎలా సెలవ తీసుకోగలం?"

"మంచి ప్రశ్న వేశారు. చెబుతా వినండి. ధర్మసూక్ష్మం తెలుసుకోవటం కష్టం. అసలు ఏది సత్యం? ఏది అసత్యం? ప్రాణుల కష్టపెట్టే సత్యం అసత్యం కంటే ఘోరపాపం. జీవులకు మేలు చేకూర్చే అసత్యం సత్యం కంటే గొప్పది."


ఎప్పుడూ సినిమా విషయాలు మాట్లాడే వీరస్వామిగారు భారత సారాన్ని అంతా కాచి వడబోసి సూక్ష్మంగా ఇలా చెప్పడం చూసి నవ్వుకున్నాను.


"నేను రేపు సెలవ పెడతాను!"

హఠాత్తుగా వీరస్వామిగారిలా అనడంతో ఆశ్చర్యపోయాను. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకోగూడా ఇప్పుడు అర్థమైంది.

"సెలవా? ఎందుకూ?" అన్నాను.

"ఎందుకా! ఇన్నాళ్ళూ సెలవ పేది లేకుండా పని చేసినందుకు! ఒక్క రోజు సెలవ పెడితే తప్పా? హాయిగా సెలవ పెట్టి ఇంటిదగ్గర పెళ్ళాం బిడ్డలతో కాల




ఇది స్వస్తిక్ వారి చిహ్నం
Blue
SWASTIK
Detergent Washing Bar
costs much less washes much more
అంతే ఉత్తమ నాణ్యతకు గుర్తు, ఉత్తమ ఉతుకుకు గుర్తు, ఉత్తమ తెలుపుకు గుర్తు
క్రొత్త! నీలిరంగు స్వస్తిక్
డిటర్జెంట్ ఉతికే బార్
ధర తక్కువలో తక్కువ...
ఉతుకుతుంది ఎంతో చక్కగ
వెల: కేవలం రూ. 1.22
(స్థానిక పన్నులు అదనం)
Shilpi DM 5/79 Tel

క్షేమం చేస్తే మనమ్మి దింతో ఉల్లాసంగా ఉంటుంది!''

''దానికెలాగూ ఆదివారం ఉండనే ఉంది గదా. పైగా మనకు దసరా సెలవలూ, సంక్రాంతి సెలవలూ, వేండాకాలం సెలవలూ ఉన్నాయి!''

''అక్కడే వుంది తమాషా. ఆ సెలవలు వేరు. కాలేజీ నడుస్తున్న రోజుల్లో సెలవలు పెడితేనే మజాగా వుంటుంది!''

నేనేం అనలేదు, అనడానికీ ఏమీ లేదు గనక. ఆయన చెప్పిందీ నిజమే! అందులో వీరాస్వామిగారివంటి వ్యక్తి సెలవు పెడితే ఎవరికీ ఆక్షేపణే ఉండదు. ఆయన అజాత శత్రువు గదా!

''సెలవకి కారణం ఏమి రాస్తారూ?''

''ఏముందీ, మామూలే! జ్వరం! ఇంట్లో పనులున్నాయని సెలవు పెడితే ఒప్పుకోరు గదా. అందుకే జ్వరం వల్ల బాధపడుతున్నాను, ఒక్కరోజు సెలవివ్వవలసిందని లీవ్ లెటర్‌మీద రాస్తాను!''

వెంటనే వీరస్వామిగారు లీవ్ లెటర్ వ్రాసి నా చేతి కిచ్చారు.

''రేపు తొమ్మిదిన్నరకల్లా వచ్చి ఈ లీవ్ లెటర్‌ను ప్రిన్సిపాల్‌గారి కివ్వండేం! మరచిపోయేరు ?'' అన్నారు నా భుజం తడుతూ. నేను సరేనన్నాను.

4

మరునటిరోజు తొమ్మిది గంటలకే లాడ్జి సెంటరులో సిటీబస్సుకోసం నుంచున్నాను. మా వూళ్ళో సిటీబస్సులు పుష్పక విమానాలే అందులోనూ ఈ సమయంలో మరీని! కిట కిట లాడతూ వస్తాయి. బస్సులో మంచోని పోవడమంటే ఎలాగో ఉంటుంది. జనం తక్కువగా ఉన్న బస్సు వస్తుందేమో అని ఆగాను. ఎన్నో బస్సులు వచ్చాయి; పోయాయి. అన్నీ అలాగే ఉన్నాయి. టైము చూస్తే తొమ్మిదిన్నర అయింది. ''తొమ్మిదిన్నర కల్లా వచ్చి ఈ లీవ్ లెటర్‌ను ప్రిన్సిపాల్ గారికి ఇవ్వండేం!'' అని వీరస్వామిగారు చెప్పిన మాట గుర్తుకు వచ్చింది ఇక లాభంలేదని అప్పుడే వచ్చి ఆగిన సిటీబస్సు ఎక్కాను. అందులో కెపాసిటీ కంటే మూడు రెట్లు జనాన్ని ఎక్కించారు. చేయి యెత్తిన చోటల్లా ఆగుతూ పోతున్నారు. నాకు చికాకూ, కోపమూ, అసహ్యమూ వేశాయి. నాని

సెలవ

ఏం చేయగలను ? మనసులో నన్నూ నా దౌర్భాగ్యాన్నీ తిట్టుకుంటూ అరగంట సేపు ప్రయాణం చేసి చివరకు కాలేజీ చేరాను. వీరస్వామిగారి కిచ్చిన మాట తప్పానే అనే బాధతో ప్రిన్సిపాల్ రూం దగ్గరకు పరుగెత్తాను అక్కడ గోడ గడియారం పదిని సూచిస్తోంది. తర్వాత బెల్లు మ్రోగింది

''ప్రిన్సిపాల్‌గారు ఇంకా రాలేదండీ!'' అన్నాడు ప్యూన్. రిజిస్టర్లో సంతకంచేసి వచ్చి ''అమ్మయ్య'' అనుకుంటూ అక్కడే నిలబడ్డాను. చిత్రం. నేనేదో హడావిడిగా

కొంప మునిగినట్లుగా పరిగెత్తుకొని వస్తే ఇక్కడ అసలాయనే లేడు. పోనీలే! ఈ విధంగానైనా నా మాట నిలబడింది...! ఇలా అనుకుంటూ వుండగానే అరగంట గడిచింది. స్కూటర్ శబ్దం వినబడింది. అది నా ప్రిన్సిపాల్‌గారిది.

ప్రిన్సిపాల్‌గారు లోనికి వచ్చి కూర్చున్నారు. నేను నమస్కారం చేశాను. ఆయన మొఖం సీరియస్‌గా వుంది. బట్టలు నలిగి వున్నాయి. ప్రిన్సిపాల్‌గారు జేబురుమాలుతో మొఖం తుడుచుకొని ''ఏమిటి?'' అన్నట్లు నావైపు చూశారు.

''మన వీరస్వామిగారికి జ్వరం వచ్చిందండీ! ఇవాళ సెలవు పెట్టారు. లీవ్ లెటర్ తెచ్చాను.'' అన్నాను గబగబా

ఆయన తదేకంగా నావైపే చూస్తున్నారు. ''వీరస్వామిగారికి జ్వరం'' అనే మాట వినేటప్పటికి ఆయన ముఖ కవళికలు మారిపోయాయి. ఇప్పుడాయన వదనంలో ఒక గంభీర భావం ద్యోతకమవుతోంది. కాని అది ఏ అర్థాన్ని చెబుతోందో నేను ఊహించలేకపోయాను. ఆయన తలవంచుకొని ఆ లెటర్‌వైపు దీక్షగా చూశారు.

''అందులో ఏముంది? దాన్ని ఇంత సేపు చూడాలా?'' నాకేమీ అర్థం కావటం లేదు

పది నిమిషాల తరవాత ప్రిన్సిపాల్‌గారు కన్నులెత్తి నా వైపు చూశారు. రెండు కన్నీటి బొట్లు ఆయన నేత్రాల వెంట జాలువారి వీరస్వామిగారి లీవ్ లెటర్ పై టపటప పడ్డాయి.

నా పరిస్థితి ఎలా ఉండాలో అలా ఉంది అసలే ఆయన మౌనానికి అర్థం తెలియక తికమక పడుతున్నవాణ్ని ఇప్పుడీ కన్నీళ్ళు చూచి బెంబేలు పడ్డాను.

ప్రిన్సిపాలు గారు కన్నీళు తుడుచుకున్నారు. దుఃఖాన్ని దిగ మింగుకొని గద్గద స్వరంతో చెప్పసాగారు.

''నేను తొమ్మిదింబావుకే బయలుదేరి కాలేజీకి వస్తున్నాను. మీకు తెలుసుగా మా యింటి దారిలోనే ఆనంద మహలు ఉన్నదని! అందులో ఇవాళ క్రొత్త సినిమా విడుదలైంది. రోడ్డంతా జనం వున్నారు. నేను స్కూటర్ దిగి ఎలాగో జనాన్ని తప్పించుకొని వస్తుండగా పెద్ద కలకలం చెలరేగింది. ఎవరో లెక్చరర్ చనిపోయాడని వినబడ్డది నేను వెళ్ళి చూద్దును గదా మన వీరస్వామిగారే! పూర్ ఫెలో! సినిమా క్యూలో నుంచుని వుండగ ఒక్కసారిగా తొక్కిసలాట ప్రారంభమైనదట! ఆ వత్తిడిలో మన వీరస్వామిగారు ప్రాణాలు పోగొట్టుకున్నారు. పాపం! నేనే ఆయన శరీరాన్ని రిక్షాలో పెట్టుకొని ఇంటిదగ్గర అప్పగించి వచ్చాను. ఎంత పుత్తముడాయన! ఎప్పుడూ ఒక్క సెలవ గూడా పెట్టి ఎరుగని మహానుభావుడు...''

ప్రిన్సిపాలుగారు ఇంకా ఏమేమో చెప్పతు పోతూ వున్నారు గాని నాకు వినబడలేదు!

(గత సంచిక తరువాయి)



[ఇంకా వుంది]

జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

రామలింగం సర్దుకుని, కృత్రిమమైన చిరునవ్వుతో –

"అయ్యా వినోదమూర్తిగారూ! మీరు పొరబడ్తున్నారు – నాకే కమీషనూ లేదు ఈ సినిమాహాలు కొన్నప్పుడు పాతికవేలు నా వాటా డబ్బులో తక్కువవుంటే అడగగానే ఏ సెక్యూరిటీ లేకుండా ఈ సేఠ్‌జీ నాకు అప్పిచ్చేడు ఆ కృతజ్ఞతకే నేనీవిధంగా ఆయనకు సహాయం చేస్తున్నాను – అంతే. నమ్మండి"

"పరే—మదన్‌లాల్‌జీ! ఇంతకీ సంగతేమిటి?"

"మరేంలేదు – ఆ డబ్బు మీరిస్తే బాగుంటుందని"

"ఆయన అప్పులన్నీ నేను తీరుస్తానని మీరెందుకు అనుకుంటున్నారో నాకు తెలియడం లేదు చూడండీ మీలాగా నేనూ వ్యాపారిని నేను అతని మేనల్లుడిని గనుక అతనికి వడ్డీ లేకుండా కాస్త డబ్బును సర్దుబాటుచేయడం అతనితో కలసి వ్యాపారం మొదలెట్టడం వాస్తవమే గానీ అతని అప్పులన్నీ నేను తీర్చలేను ఇక మీ ఇష్టం"

"మరి తనఖాపెట్టిన స్థలంలో మీరు ఫాక్టరీ పెట్టేరు, ఫారమ్ పెట్టేరు నేను దావావేస్తే అవికూడా అమ్మవలసివుంటుంది"

చిరుకోపంతో వినోదమూర్తి లేచి నించున్నాడు

"చూడండి సేఠ్‌జీ – అవి రెండూ గవర్నమెంటు సహాయంమీద నెలకొల్పబడ్డాయి అందుకే ఆ స్థలం అమ్మకానికి గవర్నమెంటు ఒప్పుకోదు అంతగా అవసరమైతే ఆ ఇల్లు అమ్ముకోవచ్చు – కొంత డబ్బైనా తిరిగి వస్తుంది వడ్డీ, కోర్టే నిర్ణయిస్తుంది," అని వెళ్లిపోబోయేడు

వెంటనే రామలింగం లేచి వినోదమూర్తి చేతులు పట్టుకుని –

"కోపగించుకోకండి వినోద్‌గారూ – సేఠ్‌జీ మాటన్నీ పూర్తిగా వినండి అప్పుడ కూడా మీకు సమ్మతంకాకపోతే వెళ్లిపోవచ్చు"

"అవును బాబూజీ – నామాట మీరు పూర్తిగా వినలేదు దావాలు, తంటాలు నాకిష్టంలేదు ఈరోజుల్లో వడ్డీ వ్యాపారం ప్రయివేటుగా చేయడం ఇబ్బందిగానేవుంది అందుకే మీరు ఆ అసలు నలభైవేలని, వడ్డీలో ఒక వెయ్యి తగ్గించుకుని నాకిస్తే ఆ కాగితాన్ని మీ చేతిలోపెట్టి పోతాను తరువాత మీరు, మీ మేనమామ చూచుకోవచ్చు"

ఏదో ఆలోచిస్తూ వినోద్ కూర్చున్నాడు తను కాదంటే భూషణం ఇబ్బందిలో పడ్తాడు మళ్లీ కథ మొదటికొస్తుంది తను ఇంతవరకు చేసిన సహాయమంతా బూడిదపాలవుతుంది సరే! వాళ్లను పూర్తిగా ఆదుకోవాలని వినోద్ నిర్ణయించుకున్నాడు

"సరే – సేఠ్‌జీ దస్తావేజులు తెచ్చేరా?"

"తెచ్చేను సార్," – అని సేఠ్‌జీ ప్రక్కనున్న చిన్న పెట్టెలోంచి తనఖా దస్తావేజులను తీసి వినోద్‌కి అందించేడు కాగితాలన్నిటిని వినోద్ జాగ్రత్తగా చూసేడు

"ఈ చెల్లులు చూస్తే ఈసరికే రాజభూషణంగారు వడ్డీకిందే పదివేలకుపైగా ఇచ్చినట్లున్నారు మీ వడ్డీ రేటు హెచ్చుగానే వుంది ఇంకా మరో పదివేలు వడ్డీ కావాలంటున్నారు సేఠ్‌జీ అది అన్యాయం ఇంతకీ నేను ఈ దస్తావేజలను ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటే, మా మామయ్య నాకు డబ్బు చెల్లించేసరికి ఎంతకాలం పడ్తుందో తెలియదు పైగా నేను మీలా వడ్డీ పుచ్చుకోలేను. అందుకే నా ఆఖరు మాటగా చెప్తున్నాను మీరిచ్చిన అసలు నలభైవేల రూపాయలు, పైన వడ్డీ క్రింద అయిదువేలు ఇస్తాను మీ కిష్టమైతే ఒప్పుకోండి లేకపోతే నాదారిని నన్ను పోనీయండి నేను మరోమాట వినదల్చుకోలేదు," అని వినోద్ ఖచ్చితంగా చెప్పేసేడు

సేఠ్‌జీ, రామలింగం మళ్ళీ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు అయిదునిముషాలలో వస్తామని చెప్పి ఇద్దరూ ప్రక్కనున్న గదిలోకి వెళ్లేరు వినోదమూర్తి మెల్లగా నవ్వుకున్నాడు

"సేఠ్‌జీ – ఒప్పేసుకోండి అతడో తిక్కమనిషి అతడు హైద్రాబాదు నుండి రాబట్టే మీకీ డబ్బు ముడ్తోంది లేకుంటే సగంకూడా తిరిగి రాకపోను"

"పోనీ దావా వేస్తే – ఇప్పుడా ఫౌండ్రీ వుందిగా?"

"ఇది సివిల్ దావా - కోర్టువాళ్లు తీర్పు ఇచ్చేసరికి మీరో, నేనో లేక రాజభూషణమో చచ్చిపోతాం – అంతకాలంపడ్తుంది ఈలోగా రాబందులలా ఈ ప్లీడర్లు మిమ్మల్ని కొరుక్కు తింటారు బుద్ధితక్కువైతేనే కోర్టులకెక్కాలి."

"వడ్డీ చాలా తక్కువైతుందే!"

"మీబొంద – తిన్నది చాలుగాని అసలుకి మోసంలేకుండా వినోద్‌బాబు ఇస్తానన్న అయిదువేల వడ్డీతో సరిపుచ్చుకోండి అత్యాశకుపోతే మొదటికే నష్టంరాగలదు జాగ్రత్త"

"మరి రామలింగంజీ – మీకు కమీషను ఇవ్వాలిగా"

"మన మాటప్రకారం రాబట్టిన వడ్డీలో మూడోవంతేగా అసలు ఈ తక్కువ వడ్డీవల్ల నష్టపోయింది ముఖ్యంగా నేనే – కాని ఏంజేస్తాం ఆ పదిహేడువందలతోనే సరిపెట్టుకుంటాను – సరేనా?"

"మంచి ఘటికుడవే!"

"లేకపోతే ఊరకే మీకిన్ని కిటుకులు చెప్తానా ఏ తెలివితేటలు లేకపోతే ఈ సినిమాహాలు సగభాగం నాదెలా అయిందనుకున్నారు ఇంకో విషయం! ఆ రాజభూషణం భీమవరం నుండి తిరిగొచ్చేడంటే ఈ వినోదమూర్తిని ఆ డబ్బు ఇవ్వనివ్వడు తనే తాపీగా తీర్చుకుంటానంటాడు అప్పుడు కథ మళ్ళీ మొదటికొస్తుంది – జాగ్రత్త!"

"సరే భాయ్ మీ మాటే కానీండి - మరీ భయపెట్టేయకండి"

జరిగిన కథ - 9. బ్రతికిచెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్లు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో ఫౌండ్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తూంటాడు వినోదమూర్తి 'విశాలా వెజిటబుల్ ఫారం', 'సుకుమార్ ఇండస్ట్రీస్'ల ప్రారంభోత్సవ సన్నాహాలతోపాటు, వినోదమూర్తి, లావణ్యల మధ్య ప్రేమ వికసిస్తూంటుంది వారి ప్రేమ ఏ విధంగా పరిణమిస్తుందోనని భూషణం దంపతులు ఆందోళన చెందుతారు ఇరువురి కుటుంబ విషయాలూ పరస్పరం తెలుసుకున్న అనంతరం వినోద్ లావణ్యను పెండ్లి చేసుకుంటానని మాట యిస్తాడు ఈలోగా ఇంటినుండి వచ్చిన ఉత్తరాలను అందుకుంటాడు లోగడ ఇచ్చిన అప్పును తనద్వారా వసూలుచేయ ప్రయత్నించిన మదన్‌లాల్‌ను అతను మందలిస్తాడు

ఇద్దరూ ప్రక్క గదిలోంచి తిరిగి వినోద్ వున్న గదిలోకి వచ్చేరు

"సరే బాబూజీ! మీమాటే కానీండి. ఎప్పుడు ఈ తనఖా మీ పేర ట్రాన్సఫర్ చేయించు కుంటారు?'

"మీరు మీ ఆఫీసు స్టాంపు, మీ స్టాంపు తెచ్చేరా?"

"ఆ — తెచ్చారుసార్"

వినోదమూర్తి ఉత్తరాలు వ్రాసిం తరువాత బ్యాంకుకు వెళ్ళి తన స్వంత ఖర్చుల నిమిత్తం ఓ వెయ్యిరూపాయలు తెచ్చుకునేందుకు చెక్కు బుక్కును పంట్లాము జేబులో పెట్టుకున్నాడు అది ఇప్పుడు పనికివచ్చింది చెక్కుబుక్‌ని బైటకు తీసేడు

"సరే నేను ఆ మొత్తానికి చెక్కు రాసిస్తాను — మీకు సమ్మతమేనా?"

"చెక్కు ఇస్తారా — కాషు ఇవ్వరా?"

వినోదమూర్తి నవ్వేడు —

"అంత డబ్బు నాదగ్గర వుంచుకుందుకు నేనేం బ్యాంకుననుకుంటున్నారా? ఇంతకీ నా చెక్కు విలువ కాష్‌కన్నా ఎక్కువే మీ ఎకౌంటులో నా ఈ చెక్కును జమకట్టి చూడండి వారంరోజుల్లో ఈ చెక్కు చెల్లకపోతే సరాసరి నాదగ్గరకు రండి"

"మదన్‌లాల్‌జీ! వినోద్‌బాబుగారి సంగతి నీకు తెలియదు, నాకు తెలుసు మరే సందేహాలు పెట్టుకోకుండా చెక్కును పుచ్చుకోండి," అని ధైర్యంగా సలహా ఇచ్చేడు రామలింగం.

వినోదమూర్తి మదన్‌లాల్ పూర్తి పేరు అడిగి తెల్సుకుని అతని పేరున నలభై అయిదువేలకు చెక్కు వ్రాసి, దానిని క్రాస్‌చేసి ఇచ్చేడు తనఖా దస్తావేజులలో ఆ చెక్కు నంబరువేసి ఆవిధంగా మొత్తాన్ని అసలు వడ్డీతోసహా పూర్తిగా చెల్లించడమైందని మరేమి బాకీ లేదని, తనఖా రద్దుచేస్తూ మదన్‌లాల్‌చేత వ్రాయించి, అతడి సంతకాన్ని చేయించి, అతడి స్టాంపును వేయించేడు రామలింగం, వినోదమూర్తి కూడ అందులో సంతకాలు పెట్టేరు రాతకోతలన్నీ ముగిసేక ఆ దస్తావేజులన్నిటినీ వినోదమూర్తి చేతిలో పెట్టేడు సేఠ్ మదన్‌లాల్

అందరూ ఓ పెద్ద భారం దిగినట్లు నిట్టూర్పు విడచేరు రామలింగం కూల్‌డ్రింక్సు తెప్పించి ఇచ్చేడు

"రామలింగంగారూ! గతంలో మీ మామేనమామ రాజభూషణంగార్కి, అతని తమ్ముడికి కొంత హాని కల్గించినా, ఇప్పుడుమాత్రం మీరు అతనికి మేలే కల్గించేరు"

రామలింగం చిరునవ్వునవ్వేసి ఊరుకున్నాడు

"రామలింగంగారూ — మీరు నాకో ఉపకారం చెయ్యాలి"

నిల్చున్నపాటున వేలకువేలు చెక్కులమీద సంతకాలుచేసి చెక్కులు విసిరేయగల్గినవారంటే రామలింగంకు అమితమైన గౌరవం.

"చెప్పండిసార్ — మీలాంటివాళ్లకు ఉపకారం చెయ్యగల్గడమే నాకెంతో ఆనందం"

"మరేంలేదు — నేను ఈ అప్పును చెల్లించి ఈ దస్తావేజులను నేను తీసుకున్నానని తెలుస్తే మా మామయ్య నాకు డబ్బివ్వడానికి అశ్రద్ధ చేయొచ్చు అందుచేత అతను డబ్బును పొందుపరచి ఈ మదన్‌లాల్‌గారి దగ్గరకు అప్పుతీర్చే నిమిత్తం వెళ్లినప్పుడే ఈ తనఖా దస్తావేజులు నాదగ్గర వున్నాయని చెప్పండి వడ్డీ పుచ్చుకోనుగాని అసలు పుచ్చుకుని అతని కాగితాలు అతనికిచ్చేస్తాను అప్పుడు మీ మేలును మరచిపోనులెండి అంతవరకు నేనిలా డబ్బు చెల్లించి దస్తావేజులను తీసుకున్నట్లు ఇతరులకు తెలియకూడదు — ఏమంటారు? మదన్‌లాల్‌జీ మీరూ చెప్పకండి."

"నేనెవ్వరికీ చెప్పను వినోద్‌జీ — మీరు నిశ్చింతగా వుండండి," మదన్‌లాల్ నవ్వుతూ మాటిచ్చేడు

"ఎంత మాట సార్! - నేనెవ్వరికీ చెప్పను— సరేనా?"

"చాలా థాంక్సు మరి వెళ్తా"

వినోద్ తిరిగి వేచివున్న టాక్సీలో నందనిలయంకు వచ్చేసేడు

ఈలోగా —

క్రింద వంటచేస్తున్న లావణ్య వినోద్‌కి మరో కప్పు కాఫీ కావాలేమో కనుక్కుందామని మేడమీదకు వెళ్లింది వినోద్ గదిలో లేదు 'ఎక్కడకు వెళ్ళుంటాడు,' అని అనుకుంటుండగా టేబిలుమీద గోడకు చేరబెట్టివున్న అరుణాదేవి ఫోటో కళ్లపడింది లావణ్య ఆశ్చర్యంతో ఆ ఫోటో తీసి చూసింది ఆ అమ్మాయి చాలా మోడర్న్‌గా వుంది పైగా చాలా చక్కనిది ఫోటో పైన 'ప్రేమతో నీ అరుణ' అని రాసివుంది లావణ్య గతుక్కుమంది కుతూహలం పట్టలేక టేబిలు మీదున్న ఆ సగం ఉత్తరం తీసి చదివింది ఆ ఉత్తరంలోని ఒక్కొక్కమాటా ఒక్కొక్క శూలంలా లావణ్య మనస్సుకు గుచ్చుకుంది

ముఖ్యంగా వినోద్ ఆ ఉత్తరంలో వ్రాసిన — 'అరుణా! నీకు దూరంగా వుండడం నాకు మరి సంతోషమనుకున్నావా?' అన్నది, 'డార్లింగు అరుణా నిన్నుమాత్రం మరచిపోలేదు' అన్న మాటలు లావణ్యను చాలా బాధించేయి

ఎంత ఆపుకుందుకు ప్రయత్నించినా ఆమె కన్నీరు ఆగలేదు మెల్లగా అరుణాదేవిమీద, వినోద్‌మీద కోపం హెచ్చింది ఆ కోపంలో లావణ్య వివేకం కోల్పోయింది ఆ వన్నెలాడి ఏమి రాసిందో, ఆమె ఎవరో తెల్సుకుందామని



జీవిత మాధుర్యం

ఆ ప్రక్కనున్న అరుణాదేవి ఉత్తరం తీసి చదివింది ఆ ఉత్తరం చదువుతుంటే ఆమె హృదయాన్ని ఎవరో పిండుతున్నట్లనిపించింది

ఉద్రేకాన్ని, కోపాన్ని పట్టలేక అరుణాదేవి ఉత్తరాన్ని, వినోద్ అరుణకు వ్రాస్తున్న ఉత్తరాన్ని చింపి ముక్కలు ముక్కలుగ చేస్తుండగా వినోద్ గదిలోకి ప్రవేశించేడు

వినోద్‌ని చూడగానే లావణ్య దుఃఖం, ఆగ్రహం ఉగ్రరూపాన్ని దాల్చేయి లావణ్య ఆ ఉత్తరం ముక్కలను అతడిపైన విసరికొట్టింది

''లావణ్యా! ఏమైంది--ఏమిటా ఆవేశం!''

'ఏమీలేదు — మీ గుట్టు బయటపడింది మీకిది ప్రేమయాత్రా? మీకో ప్రియాతి ప్రియమైన డార్లింగ్ అరుణాదేవి హైద్రాబాదులో ఉండగా నాతో ఈ ప్రేమ నాటకం యెందుకు ఆడేరు? మీ గురించి, మీ ముద్దుల గురించి తపించే రోజీ, కౌసెలి, సంధ్య, రీనా ఇత్యాది యువతులు చాలామంది మీ ఊళ్లో ఉండగా, నా గురించి ఈ తాపత్రయాన్ని ఎందుకు పడ్డారు? అంటే నాలాంటి యువతుల్ని వేటాడడం మీకో అలవాటు కదూ? ఛీ — ఛీ!''

''నువ్వు పొరబడుతున్నావు లావణ్యా - ఆవేశం తగ్గించుకుని నా మాట విను — నిన్ను నేను ప్రేమిస్తున్నాను వాళ్ళను ప్రేమించలేదు'

''ప్రేమ — ప్రేమ! ఈ పదాలను వాడి నా చుట్టు చాలా తెలివిగా ఉచ్చు వేసేరు ఈ పదానికి అర్థం మీకు తెలియదు బాగా డబ్బు జేబులో పెట్టుకుని, ఒంటరిగా మోటారు సైకిలుపై తిరుగుతూ మీరు చేస్తున్న ప్రేమ యాత్ర నాకిప్పుడర్థమైంది నాకు మీమీద మొదటే అనుమానం లేకపోలేదు ఆ రాత్రి మీరు ఈ ఇంటిలో కాలు పెట్టగానే మీరు నన్ను చూసేరు అప్పటినుండి మీరు నన్ను కాంక్షించేరు మీకు నేను కావల్సవచ్చేను మీకు డబ్బు లెక్కలేదు ఓ అందమైన పిల్లకోసం యెంత డబ్బైనా ఖర్చు చేస్తారు కదూ?''

వినోద్ మొదట లావణ్య ధోరణికి నిశ్చేష్టుడయ్యేడు తరువాత క్రమేపీ అతడికి కోపం ముంచుకొస్తూంది

''లావణ్యా ఆగు! — నోటికి ఏ మాట వస్తే అది అనేస్తున్నావు ఇదంతా నీ భ్రమ అనవసరంగా అపోహపడకు — నా మాట విను''

''ఏమిటండీ వినేది? ఈ అరుణ అబద్ధమా— అరుణ రాసిన ఆ ఉత్తరం అబద్ధమా — లేక మీరు మీ ప్రియురాలుకు వ్రాస్తున్న జవాబు అబద్ధమా— చెప్పండి? మీ సంగతి ఆ అరుణకు నాకన్నా మిన్నగా తెల్సినట్లుంది అందుకే మీ హృదయంలో టెంపరరీగా నాకు స్థానం ఇస్తే తకరారు లేదుగాని పర్మనెంటుగా స్థానమిస్తే గొడవ చేస్తుందని ఖచ్చితంగా వ్రాసింది మీకిలా హృదయాలలో స్థానమివ్వడం అలవాటైనట్లుంది''

''లావణ్యా! అరుణ నా మేనమామకూతురు— అందుకే అలా హక్కుగా పెంకిగా వ్రాసింది ఆ రాతలో విపరీత అర్థాలు తీయకు''

''మీరే ఒప్పుకుంటున్నారు కదా, మీ అరుణకు మీపైన హక్కుందని - మరి నేనెందుకండీ? మీకిదో సరదా కాబోలు ఆమె మోడర్న్ యువతి గనుక, మీ బుద్ధి బాగా తెల్సుగనక టెంపరరీగా మీ కెంతమంది ప్రియురాళ్ళున్నా ఫరవాలేదని వ్రాసింది మీ సరదా తీరేక త్వరగా ఇంటికి తిరిగి వచ్చేయమని వ్రాసింది — అంతేకదూ?''

''ఛీ — ఛీ! నువ్వేమి మాట్లాడుతున్నావో నీకే తెలియడంలేదు కోపంలో వివేకం పూర్తిగా కోల్పోయేవు ఆవేశం తగ్గించుకుని ఇలా కూర్చో సంగతంతా నేను చెప్తా''—

అని లావణ్య భుజాలు పట్టుకుని కుర్చీలో కూర్చోపెట్టబోయేడు లావణ్య చీదరించుకుని దూరంగాపోయి నిల్చుంది

''నన్ను తాకకండి — మీ చేతులు నన్ను తాకుతే నేను మరింత అపవిత్రురాలైపోతాను ఆ చేతులతో ఎంతమందిని చేరదీసేరో! అందుకే మీ కంతమంది యువతులు మీ ఊరినుండి ముద్దులు పంపేరు నేనా రాత్రి చనిపోయుంటే ఎంత బాగుండును ఈ మానసిక క్షోభ సోకుండక పోను నేను అప్పుడు బ్రతికి ఇప్పుడు మళ్ళీ చచ్చేను'', అని లావణ్య దుఃఖించడం మొదలెట్టింది

''లావణ్యా — నీ మాటలతో నా మనస్సును ఎంతగా గాయపరుస్తున్నావో నీకు తెలియడంలేదు నా శ్రమనంతా బూడిదపాలు చేయకు అరుణ నా మేనమామ కూతురు ఆమె నన్ను ప్రేమిస్తూంది — పెండ్లాడుదామనుకుంటూంది నేను నిన్ను ప్రేమిస్తున్నాను — నిన్నే పెండ్లాడుదామనుకుంటున్నాను నా మాట నమ్మ''

''మీ మాటల్ని నేను నమ్మను అందరిలాంటి మోసగాళ్ళే మీరు నా బ్రతుకు ఎలాగా బండలైంది అరుణ జీవితాన్ని కూడ దగ్ధం చేయకండి మీరు ఆమెను పెండ్లాడి బుద్ధిగా ఉండండి అమ్మాయిల జీవితాలతో ఆడకండి మీరు ఈ ఇంటినుండి ఎంత త్వరగా వెళ్ళిపోతే నాకు అంత శాంతి వెళ్తున్నప్పుడు మీ అడ్రసు సుకుమార్ కిచ్చి వెళ్ళండి మీరింతవరకు ఖర్చుచేసిన డబ్బును ఈ జన్మలో మీకెలాగైనా ఇచ్చేయడానికి ప్రయత్నిస్తాము ఈనాటినుండి ఈ లావణ్యకు మీకు ఎట్టి సంబంధం లేదని తెల్సుకోండి మీ ఎత్తుగడలను వేరొకచోట వేసుకోండి — పొండి త్వరగా,'' అని చాల నిష్ఠూరంగా మాట్లాడి, గిర్రున తిరిగి తన గదిలోకి పరుగెత్తి తలుపులు గడియపెట్టుకుని వెక్కి వెక్కి ఏడవడం మొదలెట్టింది మంచంమీద వాలిపోయి

వినోద్ దిగ్భ్రాంతి చెందేడు, ఈ హఠాత్ పరిణామానికి పైగా వినోద్‌కి చాలా కోపం వచ్చింది లావణ్య తొందరపాటుతనానికి, తన గురించి అంత నీచంగా మాట్లాడినందుకు,


ఆహా! జీవితం పరవశభరితం
ఆంప్రోతో మజా చేయండి
పుష్టికై మీరు కలవరపడనవసరం లేదు.
ఆంప్రో గ్లూకోజ్ బిస్కట్లు మీకు కావలసినంత
ఉత్సాహాన్నిస్తాయి. పాలు, గోధుమ, పంచదార,
గ్లూకోజ్ లతో తయారుచేసిన ఆంప్రోలో
శక్తి, పుష్టి వున్నాయి.
ఆంప్రో®
గ్లూకోజ్ బిస్కట్లు
ప్రతి ప్యాక్ లో పరిపూర్ణమైన స్నాక్
ampro®
GLUCOSE
BISCUITS

AA/AFP/1179 T

జీవిత మాధుర్యం

ముఖ్యంగా తనని ఆ ఇంటినుండి పొమ్మన్నందుకు ఉద్రేకంతో వణకిపోయేడు తన జీవితంలో తనని నిలబెట్టి అంతంత మాటలు మాట్లాడే ఓ వ్యక్తి తటస్థపడినందుకు, అందుకు పరిస్థితులు పొరబాటున దోహదం చేసినందుకు చాలా కృంగిపోయేడు. లావణ్య ఆవేశానికి వినోద్ తల దిమ్మెక్కిపోంది.

వినోద్ పది నిముషాలు చేతలుడిగి అలా కుర్చీలో కూలబడిపోయేడు 'తన జీవితంలో యిది ఎంత చెడ్డ రోజు!' అని పరితపించేడు ఆఖరికి అతడి అహంకారం హెచ్చింది పౌరుషం ప్రకోపించింది సరే — లావణ్య తప్పును తెల్సుకుని తనని క్షమాపణ వేడుకునేవరకు ఆ ఇంట్లో మరి కాలు పెట్టకూడదని, లావణ్యను చూడకూడదని నిర్ణయించుకున్నాడు తన తల్లి, తన బంధువులు తనని ఎలాగు త్వరగా రమ్మనమని హెచ్చరిస్తున్నారు ఈ పరిస్థితులలో తను ఈ ఇంటినుండి వెంటనే వెళ్ళడమే మంచిదనుకున్నాడు

వినోద్ త్వరగా తన బట్టల్నీ, తన చిల్లర సామాన్లను ఆ సూటుకేసులోను, చేతి బాగులోను సర్దుకున్నాడు తను తెచ్చిన దస్తావేజులను ఓ కవర్లో పెట్టి సూటుకేసు అడుగున పెట్టేడు అందులో మరికొన్ని ముఖ్యమైన కాగితాలున్నాయి పది నిముషాలలో తన పని పూర్తిచేసుకుని రెండు చేతులతో ఆ పెట్టెను ఆ బాగును పట్టుకుని తన గది బయటకు వచ్చి లావణ్య గది వద్దకు చేరేడు తలుపులు వేసి ఉన్నాయి వినోద్ చేసేదేమీలేక నిట్టూర్చి మేడ దిగి క్రిందకు వెళ్ళేడు

పొంద్రీలో ఉన్న సుకుమార్‌ని పిలిచాడు వినోదమూర్తి చేతిలోని ఆ పెట్టెను, ఆ బాగును చూసి సుకుమార్ ఆశ్చర్యపోయేడు

"వినోద్‌గారు — ఏమిటీ ప్రయాణం హఠాత్తుగా? ఎక్కడికి?"

"చూడు సుకుమార్ — అర్జంటుగ నేను హైదరాబాదు వెళ్ళవలసివచ్చింది నేను మళ్ళీ ఎన్నాళ్ళకు వస్తానో నాకే తెలియదు అక్కడ నేను చూసుకోవలసిన పనులు చాలా అలాగే ఉండిపోయేయి. అందుకే నేనిప్పుడు వెళ్ళకతప్పదు నువ్వు తప్పకుండా ఇక్కడ వ్యవహారాలు అప్పుడప్పుడు నాకు తెలియజేస్తుండు డబ్బుకు ఏమీ ఇబ్బంది కలుగదనుకుంటాను, కాని ఏమైన అవసరంపడితే అప్పు చెయ్యకుండా నాకు వ్రాయి నేను సర్దుబాటు చేస్తా నా ఉద్దేశంలో ఈ వెజిటబుల్ ఫారమ్, ఈ పౌంద్రీ అభివృద్ధిచెంది బాగానే రాబడి ఉంటుంది. విష్‌యూ సక్సెస్ అండ్ బెస్ట్ ఆఫ్ లక్ మీ నాన్నగారికి, మీ అమ్మగారికి నా నమస్కారాలు తెలియజెయ్యి"

"అదేంటిసార్ — మీరు ఏకంగా వెళ్ళిపోతున్నట్లు అన్నీ అంపకాలు పెట్టేస్తున్నారు లావణ్య అక్కకు చెప్పేరా — అక్క ఏదీ?" అని సుకుమార్ ఇంటివైపు చూచేడు తను ఆశించినట్లుగా ద్వారంవద్ద లావణ్య లేదు. సుకుమార్

మనస్సులో ఆందోళన కల్గజొచ్చింది సందేహంగా వినోదమూర్తిని చూచేడు వినోద్ కాస్త గాభరా పడ్డాడు వెళ్ళే సమయానికి మరో సీను జరగడం అతడి కిష్టంలేదు

"సుకుమార్! — మీ అక్కకు నేను వెళ్తున్నానని తెల్పు నేను ఏకంగా వెళ్ళిపోవడం లేదు హైదరాబాదులో నా వ్యవహారాల్ని చూసుకుని మళ్ళీ వస్తాలే నువ్వు, మీ నాన్నగారు ఇక్కడి పనుల్ని జాగ్రత్తగా చూస్తుండండి ఇదిగో నా హైదరాబాదు ఇంటి అడ్రసు ఉత్తరాలు వ్రాస్తుండు — వస్తా"

సుకుమార్‌కి ఏమనాలో తోచలేదు అలా చూస్తూ నిల్చుండిపోయేడు ఏదో గొడవ జరిగుంటుందని మనస్సులో సందేహంగా ఉంది

"సుకుమార్ — మరో మాట నా మోటారు సైకిలుని యిక్కడే విడిచిపెట్టాను నువ్వు వాడుకుంటూ ఉండు అది పాతదైపోయింది. నేను హైదరాబాదు వెళ్ళేక ఓ కొత్త స్కూటర్ కొందామనుకుంటున్నాను — గుడ్‌బై"

ఈలోగా పౌండ్రీ పనివాడొకడు ఓ టాక్సీని పిల్చుకుని వచ్చేడు అందులో వినోదమూర్తి భారమైన హృదయంతో, స్టేషనుకు వెళ్ళిపోయేడు

వినోద్ వెళ్ళిపోగానే సుకుమార్ ఇంట్లోకి పరుగెత్తేడు

"అక్కా, అక్కా," అని పిలచేడు వంట గదినుంచి జవాబు రాలేదు మేడమీదకు వెళ్ళేడు లావణ్య గది తలుపు వేసి ఉంది

"అక్కా! తలుపు తియ్యి త్వరగా - వినోద్ గారు ఊరుకు వెళ్ళిపోయేరు"

ఒక నిముషం తరువాత లావణ్య కళ్ళు తుడుచుకొని వచ్చి తలుపు తెరిచింది కన్నీటితో పైట తడిసుంది కళ్ళు ఏడ్చి, ఏడ్చి ఎర్రనై, ఉబ్బి ఉన్నాయి సుకుమార్ ఆమె ముఖం చూచి ఆశ్చర్యపోయేడు

"ఏమయిందక్కా — భోజనమైనా చెయ్యకుండా వినోద్‌గారు ఇంత హఠాత్తుగా హైదరాబాదుకు ప్రయాణమయ్యేరెందుకు? నాతో వినోద్‌గారు, అక్కడ వ్యవహారాల్ని చూడాలని, అక్కడనుండి కబురొచ్చిందని అన్నారు నువ్వేమో అతనికి వీడ్కోలు చెప్పడానికేనా గుమ్మం వద్దకు రాలేదు — పైగా గదిలో ఏడుస్తూ కూర్చున్నావు ఏమయింది అక్కా? వినోద్‌గారూ నువ్వూ ఏమైన పోట్లాడుకున్నారా? నాతో చెప్పు అక్కా" అని యెంతో ఆదరంతో అడిగేడు సుకుమార్

"తమ్ముడూ — అతను మోసగాడురా! హైదరాబాదులో అతని మేనమామ కూతురు అతన్నే పెండ్లికి సిద్ధంగా ఉంటే, ఆమెకు మాటిచ్చి ఆమెను ప్రేమిస్తూ నాతో ఈ నాటకం ఆడేరు. నన్ను పెండ్లాడుతానని అమ్మకు, నాన్నకు నాకుకూడ చెప్పేరు. మనల్నందర్నీ మభ్యపెట్టేరు పైగా అతనికి బాగా పరిచయమైన స్త్రీలు హైదరాబాదులో ఎంతోమంది ఉన్నారని అతనికి వచ్చిన ఉత్తరాలవల్ల నాకు తెల్సింది అతను డబ్బుంది కదా అని ఈ విధంగా నాలాంటివాళ్ళను మోసగిస్తున్నారు," మళ్ళీ లావణ్య కంటివెంట నీరు కారజొచ్చింది

సుకుమార్ అవాక్కయిపోయేడు తన అక్క చేస్తున్న ఈ నింద్రారోపణకు అతని మనస్సు అంగీకరించడంలేదు

"నేను నమ్మలేను అక్కా వినోద్‌గారు దేముడులాంటివారు అతను మోసగాడంటే నేను ఒప్పుకోను అతను వెళ్ళిపోతున్నప్పుడు కూడా మన బాగోగుల గురించే తన ఆందోళనను వ్యక్తపరిచేరు తరచు ఉత్తరాలు వ్రాస్తుండమని నాకు అతని హైదరాబాదు అడ్రసు ఇచ్చేరు ఏమైన డబ్బుకు ఇబ్బంది వస్తే అప్పు చెయ్యక తనకు వ్రాస్తే తప్పక పంపిస్తామన్నారు మనమంటే అంతటి ఆదరణ ఉన్న మనిషి మోసగాడంటే ఎలా నమ్మగలను"

"అతను మోసగాడే!" అని లావణ్య గదిలోకి పోయి మళ్ళీ ఏడవడం మొదలెట్టింది

13

అప్పుడే టాక్సీ దిగి ఇంట్లోకి వస్తున్న వినోదమూర్తిని మేడమీదనుంచి చూసిన వాసంతి లోపలికి పరుగెత్తి—"అమ్మా! అన్నయ్య వచ్చేడే," అని తల్లి దగ్గరకు చేరింది ఈలోగా మేడ మెట్లెక్కి వినోద్ తల్లి గదిలోకి వెళ్ళేడు తల్లి పక్కన కూర్చున్నాడు

"ఏం నాయనా! ఇన్నాళ్లకు మళ్ళీ మీ అమ్మ జ్ఞాపకానికివచ్చిందా?" అని నిష్ఠూరంగా అడిగింది


[34వ పేజీ చూడండి]

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 1979 ఫిలిం బ్యాలట్ ఫలితాలు

ఉత్తమ చిత్రం :

మనవూరి పాండవులు







ఉత్తమ నటుడు : కృష్ణంరాజు

ఉత్తమ దర్శకుడు : దాసరి నారాయణరావు

ఉత్తమ సంగీతం : కె. వి. మహదేవన్

ఉత్తమ నటి : జయసుధ









ఉత్తమ సహాయ నటుడు చంద్రమోహన్



ఉత్తమ సహాయనటి మాధవి



ఉత్తమ హాస్యనటుడు అల్లు రామలింగయ్య



ఉత్తమ హాస్యనటి రమాప్రభ

బ్యాలట్ విజేతలకు ఆంధ్ర సచిత్ర వార పత్రిక శుభాభినందనలు

"నేను నిర్మాతను కాను" -శ్రీప్రియ

బాలచందర్‌గారి ''అంతులేని కథ'' చిత్రం ద్వారా తెలుగు చలన చిత్ర రంగంలోకి ప్రవేశించిన కుమారి శ్రీప్రియ ఈరంకి శర్మగారి ''చిలకమ్మ చెప్పింది'' చిత్రంతో తెలుగు కథానాయికల్లో ఒకర్తెగా గుర్తించబడి, గౌరవింపబడింది నిజం చెప్పాలంటే, శ్రీప్రియ ఇంత పెద్ద స్టార్ అవుతుందని ''అంతులేని కథ'' విడుదలైనప్పుడు ఎవ్వరూ వూహించలేదు శ్రీ బాలచందర్ హస్తవాసి చాలా మంచిది వారిచే పరిచయం చేయబడ్డ ప్రతి తార నేడొక బిజీ స్టార్ ప్రస్తుతం తమిళంలో శ్రీప్రియ ఎదురులేని కథానాయిక తెలుగులో బిజీ స్టార్ కాకపోయినా, చేస్తున్న సినిమాలన్నీ పెద్ద బ్యానరువే హిందీ 'నాగిన్' చిత్రాన్ని తమిళంలో ''నీయా'' అనే పేరుతో చిత్రంగా నిర్మించింది శ్రీప్రియ ఆ చిత్రం సంతృప్తికరంగానే నడుస్తోంది ఈ చిత్ర నిర్మాణం వెనుక శ్రీప్రియ హస్తం వున్నదనీ, చిత్ర నిర్మాత ఆమేననీ తమిళ దేశంలో పుకారు ఈ విషయాన్నే శ్రీప్రియ నడిగాను అందుకు ఆమె చాలా తేలిగ్గా సమాధానం చెప్పింది ''ఆ చిత్రానికి నేను నిర్మాతను కాను ఆ చిత్రంలో నటించడంవరకే నా బాధ్యత నిర్మాణ వ్యవహారాలు మా తల్లి గిరిజా ఫకీరుస్వామి, కె యస్ నరసింహన్ చూసుకుంటున్నారు''

తల్లి నిర్మాత అయితే, కూతురికి సంబంధం లేదంటే ఎవరు నమ్ముతారు? నమ్మరు మాట్లాడుతూనే మీ నెక్స్ట్ పిక్చర్ ఎప్పుడు అనడిగాను (ఎలాగైనా నిజం తెల్సుకోవాలని) ''స్టోరీ ఫైనలైజ్ కాలేదు అంతవరకూ నాకు తెలుసు ఎప్పుడు ప్రారంభిస్తారని మాత్రం నాకు తెలియదు'' అని చాలా తెలివిగా చెప్పింది శ్రీప్రియ ''తారలు ఎంత తెలివిగలవాళ్ళు'' అని అప్పుడనిపించింది నాకు

పాప్ మ్యూజిక్ అంటే ఇష్టం


శ్రీప్రియ సెట్లో వున్నప్పుడు కూనిరాగాలు తీస్తూవుండడం ఒకటి రెండుసార్లు గమనించిన నేను సంగీత ప్రియురాలేమో! అడిగిచూద్దాం అని అడిగేశాను 'యస్ ఐ లైక్ మ్యూజిక్ బట్ ఐ లైక్ పాప్ మ్యూజిక్ వెరిమచ్'' అంది శ్రీప్రియ ''ఈ యుగం ఆడవాళ్లకి ఆ మ్యూజిక్ నచ్చక త్యాగరాజకృతులెలా నచ్చుతాయి? తారల కొకవేళ నచ్చినా, చెప్పకోవడం అవమానంగా భావించవచ్చు కొందరు ఏమంటారు'' అనడిగాను ''యూ ఆర్ రైట్ కానీ నేను అన్ని రకాల సంగీతాన్ని లైక్ చేస్తాను కాకుంటే 'పాప్' అంటే కాస్త ఎక్కువ మోజుపడ్తాను అంతే'' అంది శ్రీప్రియ ఇక్కడకూడా తన క్లెవర్‌నెస్‌ను చూపించింది అమ్మాయి అన్పించింది నాకు

నో సెంటిమెంట్స్

ప్రతి మనిషికి ఏవో కొన్ని సెంటిమెంట్స్ వుంటాయి మరి శ్రీప్రియ సెంటిమెంట్స్ ఏమిటో తెల్సుకుందామని అడిగాను ''ఐ డోంట్ హావ్ ఎనీ సెంటిమెంట్స్'' అంటూనే ''ఉదయం భగవంతుడికి దండం పెడ్తాను'' అంది శ్రీప్రియ ఇక్కడ మాత్రం పప్పులో కాలేసింది శ్రీప్రియ అనుకున్నాను నేను భగవంతుడికి దండంపెట్టడం కూడా ఒక సెంటిమెంటేగా

ప్రస్తుతం శ్రీప్రియ శక్తి సినీ ఎంటర్ ప్రైజెస్ ''కెప్టెన్ కృష్ణ'', దేవర్ ఫిల్మ్స్ ''అమ్మ ఎవరికైనా అమ్మ'', సురేంద్ర ఆర్ట్స్ ''ఎడబ్బ సామ్మ'' చిత్రాల్లో నటిస్తోంది దేవర్ ఫిల్మ్స్ చిత్రంలో రజనీతో, మిగతా రెండు చిత్రాల్లో కృష్ణగారితో నటిస్తోంది ఈ సంవత్సరంలో శ్రీ ఎన్ టి ఆర్ తో కూడా శ్రీప్రియ నటించే అవకాశం లేకపోలేదు *





'అమ్మ ఎవరికైనా అమ్మ'లో శ్రీప్రియ, రజనీకాంత్

"నేను గొప్ప నటుడ్ని కాను కానీ గొప్ప ఆలోచనా పరుడ్ని" -రజనీ కాంత్

''ఐయామ్ నాట్ ఎ గుడ్ యాక్టర్ బట్, ఐయామ్ ఎ గుడ్ థింకర్'' అన్నారు రజనీకాంత్ రజనీ కొటేషన్‌లో బోలెడంత అర్థం వుంది అతనన్నట్టు ఎక్కటి ఆలోచనాపరుడు కాకపోతే, తన నటనలో ఒక ప్రత్యేకమైన స్టయిల్‌ను, స్పీడ్‌ను చూపిస్తూ, చూపించడమే కాదు, చూపరులు చూచి ఆనందించేట్టు చేయడం సాధ్యమౌతుందంటారా! కాదనే నా ఉద్దేశ్యం

చేతుల్లో వుంది వ్రాతల్లో లేదు

''జీవితాన్ని హాపీగా గడపడం తప్పంటారా? కోరుకున్నదేదైనా సమకూర్చుకోవడం నేరమంటారా? నిక్కచ్చిగా మాట్లాడడం దోషమంటారా'' అనడుగుతారు రజనీకాంత్ తప్పనే అధికారం ఎవరికీలేదు కానీ వాటికి కొన్ని హద్దులుంటే బాగుంటుందేమో అన్నాను నేను ''యస్ ఒప్పుకుంటాను ప్రతివిషయంలోనూ నాకు కొన్ని లిమిట్స్ వున్నాయి ఆ హద్దుల్ని గుర్తుపెట్టుకుని మరీ నడుచుకుంటాను'' అన్నారు రజనీ మరి కొన్ని పత్రికల్లో మీగూర్చి ఏవేవో వ్రాయబడుతూండడం మీరు చూడ్డంలేదా అన్న ప్రశ్నకు నవ్వుతూ, బహుశా నామీద యిలా ఆరోపణలుచేసి నన్ను మార్చాలని వారి ఆలోచనేమో బట్ నేను మారడం, చెడిపోవడం, బాగుపడడం అంతా నా చేతుల్లోనేవుంది కానీ, అలాంటి వ్రాతల్లో లేదని వారికి తెలియదేమో'' అన్నారు రజనీకాంత్

వాతావరణం కారణం

''మద్రాసీయుడిగా వుండి, ఆంధ్రాలో ఇల్లు కట్టుకుని అక్కడే వుండిపోవాలని నిశ్చయించుకోవడంలో మీ ఉద్దేశ్యం'' అనడిగాను రజనీని



'దొంగ - దొర'లో నూతన ఆంగ్ల నటి ఎలిజబెత్, కమలహాసన్

"గుడ్ క్వెశ్చన్ నేను పుట్టిపెరిగింది బెంగుళూరులో ప్రస్తుతం జీవిస్తున్నది మద్రాసులో బెంగుళూరులోకానీ, మద్రాసులోకానీ వుంటే, ఫాన్స్ ధాటికి తట్టుకోలేమోనని నా భయం నాకోసం వచ్చిన వాళ్ళతో మాట్లాడి పంపించడం నా ప్రిన్సిపుల్ ఆ ప్రిన్సిపుల్ ప్రకారం అయితే చాలామందికి నేను జవాబు చెప్పాలి అందుకే కాస్త ఫాన్స్ నుండి దూరంగా వుందామనే హైదరాబాద్‌లో ఇల్లు కట్టడానికి నిర్ణయించాను అంతేకాకుండా అక్కడి వాతావరణం నాకు చాలా బాగా నచ్చింది బంజారాహిల్స్‌పై వీచే చల్లటి గాలి ఎంతో హాయిగా వుంటుంది" అన్నారు రజనీకాంత్

చిత్రనిర్మాణం ఎప్పుడు ?

"మీరు త్వరలో చిత్రనిర్మాణం తలపెడుతున్నట్లు వార్తలొస్తున్నాయి అవి ఎంతవరకు నిజం ?" ఇదీ నా ప్రశ్న

"ముందుగా తమిళంలో ఒక చిత్రాన్ని నిర్మించడానికి నిర్ణయించాను తెలుగులో కూడా చిత్రాలను నిర్మించే ఉద్దేశ్యం వుంది ఎప్పుడు అని మాత్రం అడక్కండి" అన్నారు రజనీ

సరిత మీ ఫేవరెట్ ఆర్టిస్టా ?

విజయ బాపినీడుగారి "విజయ" చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న "సరిత" మీ ఫేవరెట్ ఆర్టిస్ట్ అని మీరు చెప్పినట్టుగా ఒక పత్రికలో చదివాను అవునా ?

"సరిత" నా ఫేవరెట్ ఆర్టిస్ట్ అని చెప్పింది మాత్రం నిజమే కానీ నాకు నచ్చిన చాలామంది తారల్లో ఆమె కూడా ఒకరే

ఎ మూవింగ్ మూవీ ఆర్టిస్ట్

నేడు రజనీకాంత్ కున్న పాపులారిటీని గూర్చి కొత్తగా చెప్పకోవాల్సిన అవసరంలేదు. అతని పేరు తెలియనివారు లేరంటే అతిశయోక్తి కాదు రజనీకాంత్‌కు తలబిరుసు అని అంటుంటారు కొందరు కానీ రజనీలో నాకది కన్పించలేదు లైట్‌బాయిన్‌తో కూడా ఎంతో చనువుగా భుజం మీద చెయ్యేసి మాట్లాడడం నా కళ్ళారా చూశాక, రజనీ ఈజ్ ఎ మూవింగ్ మూవీ ఆర్టిస్ట్ అన్పించింది నాకు ★

సినిమా

బాపు దర్శకత్వం; బాలు సంగీతం; కొత్త నాయిక పరిచయం

బడిపంతులు, బంగారుమనిషి వంటి వైవిధ్యం వున్న చిత్రాలను శ్రీ ఎన్టీఆర్‌తో నిర్మించిన శ్రీ పేర్రాజు ... త్రివేణి ఆర్ట్ పిక్చర్స్ పతాకంపై ఓ కొత్తతరహా సాంఘిక చిత్రాన్ని రంగులలో ప్రారంభిస్తున్నారు.

తమిళదేశంలో అఖండవిజయాన్ని సాధించిన ''కియక్కే పోగుం రెయిల్'' చిత్రాన్ని, శ్రీ బాపు నిర్దేశకత్వంలో, పేర్రాజుగారు నిర్మిస్తున్నారు.

మధుర గాయకుడు శ్రీ బాలు సంగీత దర్శకత్వంలో సుశీల . . సుబ్రమణ్యం నాలుగు పాటలు పాడారు. మరో మూడు పాటలు పాడనున్నారు

శ్రీ బాపు ... శ్రీ బాలు దర్శక సంగీత దర్శకులుగా కలిసిన ఈ చిత్రానికి ఎమ్వీయల్ మాటలను, రామచంద్రయ్య కూర్పును నిర్వహిస్తున్నారు.

ప్రధానపాత్ర లన్నిటిని, కొత్త కళాకారులు పోషిస్తున్నారు చిత్ర నాయికగా ''జ్యోతి'' అనే అందాల బరిణెను దర్శకుడు శ్రీ బాపు, ఛాయాగ్రహణ దర్శకుడు ఇషాన్‌ఆర్య ఎంపికచేశారు

బాలు ప్రతిభ !

ఒకరోజున ఆరు పాటలను ఈ విలేఖరి విన్నాడు నాగేశ్వరరావు, రామారావు, కృష్ణ, శోభన్, కృష్ణంరాజు, శివాజీగణేశన్ గార్లకు గాను, ధ్వనిముద్రణ కాబడిన ఆ పాటలను పాడింది శ్రీ బాలసుబ్రమణ్యం

ఆరోజేకాదు ... ప్రతిరోజూ అయిదారు పాటలను శ్రీ బాలు సమర్థవంతంగా మేనేజ్ చేస్తున్నారని తెలిసింది

విచిత్రం ఏమిటంటే ... ఎవరికి ఎలా పాడితే సరిపోతుందో, అలా పాడగల శక్తిని దేవుడు బాలుకు ప్రసాదించడం, ఎన్ని జన్మల అదృష్టమో !

చక్రపాణి అదృష్టం

ఇది సినిమా పేరు కాదు. నూతన నటుడు చక్రపాణికి వచ్చిన అదృష్టం ఎట్టిదన —

విఖ్యాత చిత్ర నిర్మాత శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి రంగులలో తలపెట్టిన లవ్ స్టోరీ ''జడకుచ్చులు''కు చక్రపాణి నాయకుడు గావడం అదృష్టమేగా, మరి.

కౌముదీ పిక్చర్స్ మార్చిలో ప్రారంభించనున్న ''జడకుచ్చులు'' వర్ణ చిత్రానికి, రెడ్డిగారి కొలువులో వున్న జయంపు కృష్ణ కథను సమకూర్చారు.

శృంగారరసానికి ప్రాధాన్యతవున్న ఈ చిత్రానికి మల్లెమాల మధురాక్షరాలతో పాటలను, నవరసజనితమనిపించే పాటలను వ్రాశారు

సంగీతానికి సత్యం వున్నప్పుడు ... మాధుర్యానికి కొరత వుండగలదా ?

ఈ చిత్రానికి సుభాషిణిని నాయికగా పెట్టే ఉద్దేశ్యం, రెడ్డిగారికి వుంది



ప్రసాద్‌బాబు నమ్మిన నాలుగు సూత్రాలు!

"నేను నాల్గింటిని నమ్ముకున్నానండీ జీవితంలో పైకిరావాలంటే ఆ నాలుగు అవసరం అని అనుభవం చెప్పింది నాకు" అన్నారు యువతరం నటుడు ప్రసాద్‌బాబు "మీలో అంత నమ్మకాన్ని కల్గించిన ఆ నాల్గు ఏమిటి" అనడిగాను కుతూహలంగా

'సిన్సియారిటీ, కాన్ఫిడెన్స్, గుడ్‌విల్ అండ్ లక్ ఈ నాల్గింటిని తు వ తప్పకుండా ఎవరైతే పాటిస్తారో వాళ్ళు నిస్సందేహంగా గొప్పవాళ్ళు అవుతారు 1973 లో నా జీవితాన్ని, 1977 లో నా జీవితాన్ని పోల్చిచూసుకుంటే ఎంత తేడా వుందో బోధపడింది నాకు. సినీ పరిశ్రమకు వచ్చిన కొత్తలో ఖలేజాగా తిరిగాను బలేగా మజాలు చేసాను "గీత" చిత్రంలో హీరోగా నటించిన తర్వాత, నా గీతే మారిపోతుందని నీగిపోయాను కానీ నా ఊహాపయనంలో ఓడిపోయాను ఓటమి నాలో నిద్రాణమైవున్న పట్టుదలను మేల్కొల్పింది. నేను ఎందుకు ఓడిపోయాను ఎక్కడ తప్పటడుగు వేసాను అని దీర్ఘంగా ఆలోచింపచేసింది నాలుగు సంవత్సరాలకు గానీ నా ఆలోచనకు ఒక ఆసరా దొరకలేదు వృత్తిమీద భక్తితో, ఆత్మవిశ్వాసంతో, మంచితనంతో ముందడుగువేస్తే, అదృష్టాన్ని మనం వెతుక్కొని వెళ్ళక్కరలేదు అనే నిశ్చితాభిప్రాయాని కొచ్చాను అదే అభిప్రాయంతో వున్న సమయంలోనే శ్రీ బాబ్జీగారు శ్రీ కె యస్ ఆర్ దాస్ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంలో నా కవకాశమిచ్చారు అక్కడే శ్రీ కృష్ణగారితో పరిచయం కావడం, నా ప్రవర్తన వారికి నచ్చడం వెంటనే వారి "శభాష్ గోపి" చిత్రంలో నాకు మంచి వేషం యివ్వడం, అక్కడ మురళీమోహన్‌గారితో స్నేహం ఏర్పడడం వారి

'అపరిచితులు' లో శోభ





మాటమీదనే బాపుగారి "మనవూరి పాండవులు" చిత్రంలో నటించడానికి ప్రయత్నించడం, అలా, అలా ఫరవాలేదు అనే స్థితికి ఈనాడు రాగలిగాను దీని వెనుక వున్న సత్య మేమిటని మరోసారి ఆలోచించాను చేసే పని సక్రమంగా చేసుకుపోతూ, ఈ పని మనం చెయ్యగలం అనే నమ్మకంతో ముందుకు సాగుతూ, మంచితనాన్ని సంపాదించుకుంటూవెళితే, అవకాశం వస్తుంది అని నిదర్శనపూర్వకంగా తెల్సుకున్నాను" అన్నారు ప్రసాద్‌బాబు

ప్రసాద్‌బాబు పాలసీ చాలా కరెక్ట్ నమ్మిన సత్యాన్ని ఆచరణలో పెట్టగలిగాడు కనుకనే ఈనాడు ప్రసాద్‌బాబు పలు చిత్రాల్లో ముఖ్య పాత్రధారి '73 లో ప్రసాద్‌బాబుకి, '79 ప్రసాద్‌బాబుకి చాలా తేడా వుంది. వచ్చిన కొత్తలో వ్యసనాలకు లొంగిపోయిన ప్రసాద్‌బాబును చూస్తే ఈనాడు ఆ వ్యసనాలు పారిపోతాయి అంటే ప్రసాద్ ఇప్పుడు అంత పర్‌ఫెక్ట్, స్ట్రిక్ట్ అన్నమాట

మీసంకోసం వేషం వదులుకోవాల్సిందే!

ప్రసాద్‌బాబు "మీసం" చాలా నైసుగా, స్మార్ట్‌గా వుండడం చూచిన నేను ఒక సందేహాన్ని అతని ముందుంచాను "ఇంత అందంగా కాపాడుతున్నారు మీ మీసాన్ని మీసం తీసేసే పాత్రలో నటించాల్సివస్తే ఏం చేస్తారు" అనడిగాను "ఒకే ఒక దారి వుంది ఆ పాత్రను వదలుకోవడమే అలా చేస్తే ఎలా అని మీరడగొచ్చు సాధారణంగా మీసంతో నటించే పాత్రలే ఎక్కువగా వస్తుంటాయి ఏదో ఒక పాత్రకోసం మిగతా చిత్రాలను వదలుకోలేముగదా యా మై రైట్" అనడిగారు ప్రసాద్‌బాబు "అవును మీ వాదనకూడా సమంజసమైనదే" అన్నాను

ఫలానా, ఫలానా నటుల నుంచి మంచి నటనను తెరమీద మనం ఎదురుచూడొచ్చు అని చెప్పుకునే కొద్దిమంది పేర్లలో ప్రసాద్‌బాబు పేరును నిరభ్యంతరంగా చేర్చుకోవచ్చు అని నా అభిప్రాయం రేపు రాబోయే అతని చిత్రాలు చూస్తే మీరూ అదే మాటంటారనేదే నానమ్మకం ★

ఇది విన్నారా?

★ రోజా మూవీస్ బ్యానరుపై శ్రీ యం అర్జునరాజు, శ్రీ కె శివకామరాజు శ్రీ ఎన్ టి రామారావు హీరోగా, శ్రీ కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో నిర్మిస్తున్న వర్ణ చిత్రం షూటింగ్ మార్చిలో ప్రారంభమైంది కుమారి శ్రీదేవి శ్రీ ఎన్ టి ఆర్ సరసన తొలిసారిగా కథా నాయికగా నటించడం ఈ చిత్రంలో ఒక విశేషం శ్రీ కుమార్‌జీ నిర్వహణలో తయారయ్యే ఈ చిత్రానికి జంధ్యాల, వేటూరి, కె యస్ ప్రకాష్, కె వెంకటేశ్వరరావు, భాస్కరరాజు సాంకేతికవర్గం

★ మాడన్ విజయనిర్మల దర్శకత్వంలో యస్ వి యస్ ఫిలింస్ "శంఖుతీర్థం" నవలను సినిమాగా నిర్మించడానికి నిర్ణయించినట్లు తెల్సింది శ్రీ కృష్ణ హీరోగా నటించే ఈ చిత్రంలో విజయనిర్మలగారు నటించడంలేదు

★ నటరత్న ఎన్ టి రామారావుగారు పురాణ పాత్రలను పోషించేప్పుడు చాలా క్లిష్టమైన నియమం, నిష్ఠ పాటిస్తారు అందుకేనేమో ఆ పాత్రల్లో వారు జీవిస్తారు, రాణిస్తారు శ్రీ ఎన్ టి ఆర్ లాగే పురాణ చిత్రాల్లో నటించేప్పుడు చాలా నిష్ఠగా వుంటాడట తమిళ హీరో శివకుమార్

★ "విజయ" చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కుమారి సరిత తనకు ఎక్కువ చిత్రాల్లో అవకాశాలు ఇప్పించమని రజనీకాంత్‌ను అడగడానికని వాళ్ళ ఇంటికి తరచుగా వెళుతున్నట్లు వార్త ఇందులో తప్పేంలేదు రజనీకి వాయిస్ వుంది అతను చెబితే జరుగుతుంది అందుకే సరిత అడుగుతుందేమో! మరి సరిత ఎంతవరకు సక్సెస్ అయిందో పోను పోను తెలుస్తుంది

★ నాట్యతార జయకుమారి తన భర్త పేరిట ఒక స్వంత చిత్రాన్ని మైసూర్ అడవుల్లో ప్రారంభించిందట పెళ్ళి చేసుకున్నాక కొన్నాళ్ళ తెరకు దూరమైన జయకుమారి మళ్ళీ తమిళ చిత్రాల్లో నటించడం మొదలెట్టింది కానీ ఆమె వూహించినంత రెస్పాన్స్ లేకపోయేసరికి, ఏమను కుందో ఏమో స్వంత చిత్రాన్నే ప్రారంభించేసింది మరి తెలుగులో ఎప్పుడు తీస్తుందో!

★ సినీ పరిశ్రమలో గవాస్కర్ ఎవరో తెలుసా? ప్రేమనజీర్ వీరు ఇంతవరకు 468 చిత్రాల్లో నటించారు ఈ సంవత్సరంలోపు 500 చిత్రాలు పూర్తిచేస్తారు విశేషమేమిటంటే అన్ని చిత్రాల్లోనూ కథానాయకుడిగా నటించడమే ఇది ప్రపంచంలో పెద్ద రికార్డు

– శ్రీనివాస్ ★

జి. ఏ. జి. పేజీ



'బంగారు చెల్లెలు'లో ఒక దృశ్యం

కొత్త చిత్రాలు

''విశాల నేత్రాలు'' కె. విశ్వనాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతుంది. గోపీకృష్ణా మూవీస్ నిర్మాణం. కృష్ణంరాజు హీరో. యు. సూర్యనారాయణరాజు నిర్మాత.

''సీతారాములు'' అనే సాంఘిక వర్ణ చిత్రాన్ని జయకృష్ణా మూవీస్ పతాకంలో జయకృష్ణ నిర్మిస్తారు.

దర్శక నిర్మాత తాతినేని ప్రకాశరావు త్వరలో ప్రారంభించే అనిల్ ప్రొడక్షన్స్ ''కుడి ఎడమైతే'' వర్ణ చిత్రానికి దాసరి స్క్రిప్టు రాశారు. సుభాషిణి నాయిక. రమేష్‌నాయుడు సంగీత దర్శకుడు. పి. దేవరాజ్ ఛాయాగ్రాహకుడు. ఏప్రిల్‌లో షూటింగ్ ప్రారంభం.

కృష్ణంరాజు హీరోగా పి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎన్. వి. సుబ్బరాజు, ఎ. వి. రాజు, సత్యనారాయణరాజు ఏప్రిల్ నుంచి ప్రారంభించే రాధాకృష్ణా ఆర్ట్ కంబైన్స్ వర్ణ చిత్రానికి మోదుకూరి జాన్సన్ సంభాషణలకర్త. సత్యం సంగీత దర్శకుడు.

అరికెపూడి కౌసల్యాదేవి నవల ''శంఖు-తీర్థం''ను కృష్ణ హీరోగా విజయనిర్మల స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఎం. చంద్రకుమార్, ఎం. విజయకుమార్, ఎం. వెంకటరమణకుమార్, ఎం. జీవన్‌కుమార్ నిర్మిస్తారు. అప్పలాచార్య సంభాషణలు, సత్యం సంగీతం, ఎస్. ఎస్. లాల్ ఛాయ తెరవెనుక హంగులు. ఈ ఎస్. వి. ఎస్. ఫిలిమ్స్ చిత్రానికి మార్చిలో పాటల రికార్డింగ్, ఏప్రిల్‌లో షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభమౌతాయి.

''ప్రేమ పక్షులు'' అనే స్కోప్ కలర్ చిత్రాన్ని ఎన్. వి. ఆర్. పిక్చర్స్‌వారు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో నిర్మిస్తారు. మే 15 నుంచి జూన్ 15 వరకు పారిస్, రోమ్, లండన్ నగరాలలో చిత్రీకరింపబడుతుంది. లత, శరత్ బాబు, రమాప్రభ ఇంతవరకు ఎన్నుకోబడ్డారు. కథ: మదిరెడ్డి షణ్ముగం. సంభాషణలు, సహదర్శకత్వం: పి. వి. రమణ. జి. కె. వెంకటేశ్ సంగీతం, ఇషాన్ ఆర్య ఛాయ నిర్వహించే ఈ చిత్రానికి ఎన్. వి. రామస్వామి నిర్మాత, దొరై దర్శకుడు.

కృష్ణ, శ్రీదేవి నాయకా నాయికలుగా ఎస్. పి. రాజారాం దర్శకత్వంలో ఎస్. పి. వెంకన్నబాబు నిర్మించే వర్ణ చిత్రంలో సత్యనారాయణ, మాతన్‌ప్రసాద్, చిరంజీవి, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, రావు గోపాలరావు, రాజ్‌బాబు, కాంతారావు, జానకి, అంజలీదేవి, కవిత ఇతర ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. జంధ్యాల రచయిత. ఆత్రేయ, వేటూరి, సి. నారాయణరెడ్డి గీతాలకు మహదేవన్ సంగీతమిస్తారు. ఏప్రిల్‌లో పాటల రికార్డింగ్, మే 1న షూటింగ్ ప్రారంభమౌతాయి. ఛాయ: పుష్పాల గోపీకృష్ణ. కూర్పు: వి. జగదీశ్.

దాసరి చిత్రం చూడమన్న మేజిస్ట్రేటు

రాజ్‌కోట్‌లో నివసించే ఎవరో దంపతులకు భేదాభిప్రాయాలొచ్చి, విడాకులకు దరఖాస్తు పెట్టుకున్నారు. మేజిస్ట్రేటు ఒక రోజు విచారణ జరిపాక ఆ కేసును మరో రోజుకు వాయిదా వేస్తూ, ఈలోగా ఆ దంపతుల నొకసారి ''స్వర్గ్–నరక్'' చిత్రం చూడమని సలహా ఇచ్చారట. ఇలాగే ఒకప్పుడు బాసు ఛటర్జీ చిత్రం ''స్వామి'' చూశాక జామ్‌నగర్‌లో విడిపోయిన దంపతులు పశ్చాత్తాపపడి, చివరికి ఏకమయ్యారు. దాసరి దర్శకత్వం వహిస్తూ, ప్రధాన పాత్ర ధరించే ''పెద్దిల్లు – చిన్నిల్లు'' కూడా నీతిదాయకమైన చిత్రమే.

లోగడ ''రామ్ ఔర్ శ్యామ్'' చిత్రాన్ని బి. నాగిరెడ్డిగారు ప్రారంభించింది ఏప్రిల్ 7న. అదే తారీఖున దాసరి దర్శకత్వంలో హిందీ ''గుండమ్మ కథ'' చిత్రాన్ని ప్రారంభిస్తున్నారు. అశోక్‌కుమార్, సంజీవ్‌కుమార్, శశికపూర్, మౌసుమి ఛటర్జీ, విద్యాసిన్హా, నాదిరా, శశికళ పాత్రధారులు. ఆరు నెలల్లో తయారౌతుంది.

* జి. వి. జి. పేజీ *

మావారి మంచితనంలో

ఆలుమగల మధ్య అగాధం

శేఖర్ తప్పతాగి ఇంటికి వచ్చాడు. భార్య గీత తలుపులు తెరవగానే "గీతా! విన్నావా బయట ఆ పెద్దమనుషులు చెప్పుకునే భాగవతం? మన ప్రతాపాన్ని గురించి కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. రోజూ ఇక్కడ రాసలీల సాగుతుందట — రాసలీల. విన్నావా?" అన్నాడు.

"విన్నానండీ విన్నాను. రాసలీల గురించీ విన్నాను. తమరు దేవదాసులాగా తాగి తందనా పాడుతూ వస్తున్నారని చెప్పుకోవడమూ విన్నాను."

"డోన్ట్ టాక్. బ్రతుకు పాడుచేసుకోను. నువ్వు కలల్లో తేలిపోతున్నావ్ ... నేను నీకేం ఇచ్చాను? సుఖం, సంతోషం, తృప్తి — నో. నీ జీవితం పాడుచేశాను. సర్వనాశనం చేశాను. అందుకే మిస్టర్ రాజారావ్ నీకు ఎక్కువైపోయాడు. ఎందుకంటే — వాడు నిన్ను రంభనీ, తిలోత్తమనీ చేస్తానన్నాడు. వెళ్ళు — వాడికో పైతక్కలాడు."



'కార్తీక దీపం'లో శోభన్, శారద

— "ఏమండీ! కళంటే ఒళ్ళు మర్చిపోతానేమో కాని, అవినీతికి అమ్ముడుపోయే నీచురాల్నిమాత్రం కాను."

"నీతికీ — అవినీతికీ మధ్య పల్చటి తెర ఉంది, మై డార్లింగ్! నలుగురి ముందు కళ పేరిట స్వేచ్ఛను పొంది, మనసులో నీతిని పవిత్రంగా వుంచినా — అది సమాజం దృష్టిలో తప్పే అవుతుంది. మంచిమనసుతో వుంటే చాలదు. పదిమందికీ తెలియాలి. నిప్పులా వెలగాలి."

"అయితే, నాలో నీతి పవిత్రత లేదంటారా? నాకు తెలుసు. నాకు పేరు ప్రతిష్టలు వస్తున్నాయని మీకు ఈర్ష్య. ఒప్పలేనితనం. అంతకంటే నాకు విడాకులిచ్చి పంపెయ్యకూడదూ?"

"విడాకులు ... డైవర్స్ ... ఈ ఇంట్లో డైవర్స్ ... భేష్! మంచి ఆలోచన ... హుం ... ఈ మంగళసూత్రం చూశావా? అగ్నిసాక్షిగా నీతో కలిసి బ్రతకడానికీ, నీతోనే జీవించడానికీ కట్టాను. నీ అమాయకత్వాన్ని, అభిరుచుల్ని, మంచినీ, చెడునీ — జీవితాంతం భరిస్తాననీ — నేను చేసిన ప్రతిజ్ఞకు గుర్తు ఈ మంగళసూత్రం. మై పూర్ లిటిల్ థింగ్! ప్రపంచం తల్లక్రిందులయినా — నాకు ఇల్లాలినీ, ఆ పసివాడికి తల్లినీ దక్కించుకుంటాను. అవసరమైతే — మన్నూ మిన్నూ ఏకం చేస్తాను ... అందర్నీ సర్వనాశనం చేస్తాను...బట్...డైవర్స్—నో! నో డైవర్స్!" శేఖర్ (ఎన్. టి. ఆర్) ఆవేశంతో లోపలికి వెళ్ళగా, గీత (వాణిశ్రీ) కుమిలిపోతూ కుప్పలా కూలిపోయింది.

బి. యె సుబ్బారావు దర్శకత్వంలో ఎ. పుండరీకాక్షయ్య నిర్మించిన శ్రీ భాస్కర చిత్ర వారి "మావారి మంచితనం" వర్ణ చిత్రం ఈ నెలలోనే విడుదల.

ఒక చల్లని రాత్రిలో వేడి నిట్టూర్పులు

విస్కీ పుచ్చుకున్న నిత్యానందం (రామకృష్ణ) పడకమీదపడి ఏడుస్తూ, నవ్వుతూ — నవ్వుతూ ఏడుస్తున్నాడు. అక్కడికి వచ్చి, అతని పరిస్థితి చూసిన మూర్తి (చంద్రమోహన్) "నిత్యా, ఏమిటిది! ఏడుస్తున్నావా?" అన్నాడు.

"ఇది ఏడుపు కాదురా. నువ్వు ప్రేమించిన ఆడది ఏడ్పించే నవ్వు."

"నిత్యా, అర్హతలేని ఆడదాన్ని ప్రేమించి..."

"ప్రేమించడానికి అక్కర్లేదురా అర్హత — పెళ్ళి చేసుకోడానికే కావాలి."

"పోనీ—ఆ అర్హత వుందనే చేసుకున్నావా?"

"లేదు. లేదని తెలిసే చేసుకున్నాను. పెళ్ళి చేసుకుని ఆ అర్హత కల్గిద్దామనుకున్నాను. పరిస్థితులు మారితే అంతా మారుతుందనుకున్నాను పవిత్రమైన ప్రేమ అన్నిటినీ జయిస్తుందనుకున్నాను. కాని, ఓడిపోయిందిరా — ప్రేమే ఓడిపోయింది."

"ప్రేమ ఎన్నడూ ఓడిపోదు, నిత్యా! ప్రేమంటే, పెళ్ళంటే విలువలేని ఆ సుజాత..."

"సుజాత, సుశీల, సుగుణ, సుమతి—ఎవరైనా ఒకటే పెళ్ళి. దానికి పెళ్ళి, ప్రేమంటేనేకాదు; శీలమంటేనే విలువ వుండదు. పెళ్ళి కాకముందు పరాయి మొగాడికి తన శీలాన్ని అర్పించిన ఏ ఆడదైనా అంతే. గౌరవం వున్నది అయితే, దాన్ని భద్రంగా, పవిత్రంగా దాచుకుని భర్తకే అర్పిస్తుంది. అలా అర్పించేదే ఆడది. అలాంటి ఆడదే ప్రేమకైనా, పెళ్ళికైనా కట్టుబడి వుంటుంది."

ఆ సూటిపోటి మాటలకు ఉక్కిరిబిక్కిరి అయిపోయిన మూర్తి వెంటనే తమాయించుకొని, "ఒకవేళ కాబోయే భర్తకి శీలాన్ని అర్పిస్తే...?" అని ప్రశ్నార్థకంగా చూశాడు.

"కాబోయే భర్త!" అని నవ్విన నిత్యానందం "ఒరే మూర్తీ! కాబోయే భర్తయినాసరే - భర్తయ్యేదాకా పరాయి మొగవాడే. అతనికి శీలాన్ని అర్పించడంకూడా అవినీతే; ఆ క్షణంలో వ్యభిచారమే. ఒక్కసారి ఆ కట్టుబాటును దాటిన ఆడది ఇక దేనికీ కట్టుబడి వుండదు. అసంభవంరా అసంభవం మూర్తీ! నీకివన్నీ అర్థంకావురా. నువ్వదృష్టవంతుడివిరా. ప్రేమించావు. పెళ్ళి చేసుకున్నావు. నీ భార్య పవిత్రంగా దాచుకున్న శీలాన్ని నీకర్పించింది. సుఖపడుతున్నావు. నీకర్థం కాదురా!" అంటూ విస్కీ గ్లాసు ఖాళీచేసి పక్కకు తిరిగి చూసేసరికి మూర్తి లేడు.

కొమ్మూరి సాంబశివరావు కథ ఆధారంగా ఆత్రేయ మాటలు, పాటలు రాసిన శ్రీ వెంకటలక్ష్మి ప్రొడక్షన్స్ "ఒక చల్లని రాత్రి" వర్ణ చిత్రాన్ని కె. వాసు దర్శకత్వంలో డి. రామమోహనరావు నిర్మిస్తున్నారు. మహదేవన్ సంగీత దర్శకుడు. కె. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు. నిర్వహణ: జి. రాజేంద్రప్రసాద్.

"రంగూన్ రౌడి" తొలి షెడ్యూల్

ఫిబ్రవరి 18 నుంచి 28 వరకు దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో వడ్డే శోభనాద్రి నిర్మించే స్కోప్ కలర్ చిత్రం తొలి షెడ్యూల్ పూర్తయింది. కృష్ణంరాజు, జయప్రద, జమున, మోహన్‌బాబు, దీప, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, రావికొండలరావు పాల్గొంటున్నారు. నిర్వహణ: వడ్డే రమేష్.

దాసరి కొత్త చిత్రాలు

శోభన్‌బాబు సరసన తమిళ నటి సుజాత, వక్కలంక పద్మ అనే కొత్త నటిని పరిచయం చేసే యువ చిత్రవారి ద్వితీయ చిత్రాన్ని కె నరసింహం నాయుడు సమర్పణలో కె మురారి నిర్మిస్తున్నారు వక్కలంక పద్మ ఢిల్లీ సెయింట్ జోసఫ్ కాలేజిలో బి ఏ (ఆనర్స్) పూర్తిచేశారు జర్నలిజమ్‌లో మూడు మాసాలపాటు జెర్మనీలో శిక్షణ పొందారు రెండేళ్ళ క్రితం మద్రాసులో ఈవ్స్ వీక్లీ నిర్వహించిన అందాల పోటీలో మిస్ మద్రాస్‌గా ఎన్నికయ్యారు రామలక్ష్మి ఆరుద్ర రాసిన కథ ఆధారంగా తయారయ్యే ఈ ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో చలం, రమాప్రభ హాస్య జంట ప్రభాకరరెడ్డి, రమణమూర్తి, కాకినాడ శ్యామల ఇతర పాత్రధారులు చాలాకాలం తర్వాత శ్రీశ్రీ రాసిన యుగళ గీతం ''ఇలాగ వచ్చి, అలాగె తెచ్చి'' అన్నది మార్చి 1 ఉదయం ప్రసాద్ స్టూడియోలో రికార్డు చేయబడింది దేవులపల్లి, ఆత్రేయ, వేటూరి రాసిన మరికొన్ని గీతాలకు సత్యం బాణీలు కూర్చారు ఛాయను యు రాజగోపాల్ కళను తోట, కూర్పును జి జి కృష్ణారావు నిర్వహిస్తారు మార్చి 22న రాజమండ్రి, పాపికొండల పరిసరాలలో షూటింగ్ ప్రారంభమౌతుంది ఏప్రిల్, జూన్‌లలో విశాఖలో జరిగే రెండు షెడ్యూల్స్‌తో చిత్ర నిర్మాణం పూర్తవుతుంది

మార్చి 6 నుంచి 20 వరకు రెండు వారాల వ్యవధిలో పూర్తయ్యే తెలుగు చిత్రవారి ''నీడ''



యువచిత్రవారి రెండవ చిత్రంలో వక్కలంక పద్మ

చిత్రానికి దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం నిర్వహిస్తున్నారు ''ఈ చిత్రంలో సంభాషణలు చాలా తక్కువగా ఉంటాయి,'' అన్నారు దాసరి హీరో కృష్ణ పుత్రుడు రమేష్‌తోపాటు ఎల్ వి చైతన్య (విజయవాడ), సుజాత (పొన్నూరు), నారాయణమూర్తి, బాబీ నటిస్తున్నారు ఛాయ, శిల్పం, సహకార దర్శకత్వం, కూర్పు విభాగాలను కె ఎస్ మణి, భాస్కరరాజు, కోడి రామకృష్ణ, బాలు నిర్వహిస్తున్నారు రామినేని నిర్మాత

డైరెక్టర్ కొమ్మినేని చిత్రాలు

కొమ్మినేని దర్శకత్వంలో శ్రీమతి వి కామిరెడ్డి పూర్తిగా ఔట్‌డోర్‌లో నిర్మించే ''వాణి–శ్రీ'' అనే చిత్రంలో రంగనాథ్, నరసింహరాజు, సత్యనారాయణ, సుభాషిణి, పల్లవి, భావనతోపాటు వాణిశ్రీ కూడా వుండొచ్చు జంధ్యాల రచయిత, చక్రవర్తి సంగీత దర్శకుడు

''తాయారమ్మ – బంగారయ్య'' చిత్రాన్ని హిందీలో కొమ్మినేని దర్శకత్వంలో నిర్మాత సురేంద్ర కుచాకో ఆగస్టు నుంచి ప్రారంభిస్తారు

కొమ్మినేని దర్శకత్వంలో యు ఎస్ ఆర్ మోహనరావు నిర్మించే శ్రీ సీతారామా ఆర్ట్స్ వారి చిత్రానికి ''బొమ్మా బొరుసే జీవితం'' అని పేరు పెట్టారు చంద్రమోహన్, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రాజ్‌బాబు, రమణమూర్తి, చిట్టిబాబు, మాధవి, భావన, జయమాలిని వగైరా తారాగణం

ఇతర తారల స్థానంలో శబ్నా ఆజ్మి

కొందరు తారలకు బదులుగా కొన్ని చిత్రాలలో బుక్‌అయిన తార శబ్నాఆజ్మి ''అంకుర్''లో వహీదారెహమాన్‌కు బదులు, ''స్వామి, కర్తవ్య'' చిత్రాలలో లక్ష్మికి మారుగా, ''అమరదీప్''లో తాళ్ళూరి రామేశ్వరికి బదులు నియమింపబడింది ఆ పాత్రలు పోగొట్టుకున్నవారందరూ దక్షిణాది తారలవడం మరో విశేషం

వినోద్ నవ్వుతూనే– ''అమ్మా! నువ్వెప్పుడూ నా జ్ఞాపకంలోనే వున్నాను — కాని అక్కడ వ్యవహారాలు తెమలక ఆలస్యమయింది ''

''అద్దంలో చూసుకో ఎంత చిక్కిపోయావో నీకే తెలుస్తుంది సరైన భోజనం, పోషణలేక ఎలా వాడిపోయేవో తెల్సునా ?'' అని బాధపడుతూ కొడుకును ప్రశ్నించింది

''చూడమ్మా — నువ్వు తల్లివి గనుక నేనెక్కడకు వెళ్ళొచ్చినా నీ దృష్టికి సన్నపడినట్లు వాడినట్లు తోస్తుంది నేనద్దంలో రోజూ చూసుకుంటున్నాగా, నాకేమీ తేడా కనిపించలేదు నా సంగతి వదిలేయ్ గాని, నువ్వుమాత్రం చిక్కిపోయేవు అమ్మా నా మాట నమ్మకపోతే వాసంతి నడుగు ''

''అన్నయ్యా! అమ్మను వదిలి నువ్వలా బలాదూరుగా నెలలతరబడి బయట తిరుగుతుంటే అమ్మ ఆరోగ్యం ఎలా బాగుంటుందనుకున్నావు ? గత వారం డాక్టరుగారు మనింటికి వచ్చి అమ్మను చూసి మందిచ్చేరు ''

వినోద్ చాలా గాభరాపడిపోయేడు ఎంతో ఆదుర్దాగా అడిగేడు –

''అమ్మా! ఏమయిందని డాక్టరు వచ్చేడు ? నీ ఒంట్లో ఎలాగుందమ్మా ?''

కొడుకు అభిమానంకు తల్లి మనస్సులో సంతోషించి, ''ఏమీలేదు నాయనా — వారంరోజుల క్రిందట కాస్త జ్వరం వచ్చింది దానికే వాసంతి, నందనుడు ఎంతో గోలచేసి డాక్టరును పిలిపించేరు రెండురోజుల తరువాత అదే పోయింది ఇప్పుడు బాగానే వుంది నువ్వు నాదగ్గరుంటే నాకు మరే బాధా వుండదు ''

''సరే—ఇక్కడే వుంటాను ఓవేళ ఎక్కడికేనా కంపెనీ పనిమీద వెళ్ళినా వారంరోజులలోగానే వచ్చేస్తాను — సరేనా ?''

''బాబూ! ఇప్పుడెక్కడనుండి రావడం ?''

''విజయవాడలో దిగి మన కంపెనీ వ్యవహారం చూసుకుని ఇలా వస్తున్నాను ''

''వెళ్ళి స్నానంచేసిరా నాయనా — టిఫిను చేద్దువుగాని ''

ఈలోగా ఇంట్లో అందరికీ తెల్సిపోయింది, వినోదమూర్తి వచ్చేడని వినోద్ స్నానంచేసి బట్టలు మార్చుకుని టిఫినుచేసి క్రింద హాలులోకి వచ్చి సోఫాలో కూర్చునేసరికి ఇంట్లోని వంటమనిషి శకుంతలమ్మ, ఆవిడ అసిస్టెంటు సీతమ్మ, బజారు పని చేయడానికున్న రంగడు, ఇంటిని శుభ్రంగా వుంచడం, చిల్లర పనులు చేయడానికి వున్న పోలయ్య, రాజ్యం — డ్రైవరు శామ్యూల్ ఒక్కొక్కరూ వచ్చి అయ్యగార్కి నమస్కారాలు పెట్టి కుశలప్రశ్నలువేసి వెళ్లిపోయేరు

ఆ ఇంట్లోని పనివారందరికీ వినోదమూర్తంటే గౌరవం, అంతకన్నా మిన్నగా అభిమానం వున్నాయి వినోద్ ఉదారుడు, సహృదయుడు వాళ్లందరి ప్రేమను తన ప్రవర్తనవల్ల చూరగొన్నాడు వినోద్ రాకతో ఆ భవనానికి ఓ కళ, అందం ఏర్పడ్డాయి పనివారంతా మరింత ఉత్సాహంతో పని చేయడం మొదలెట్టేరు

జీవిత మాధుర్యం

[25వ పేజీ తరువాయి]

వాసంతి తన అన్నయ్య రాకను తెలియజేయడానికి మేనమామ నందనరావుకి టెలిఫోను చేసింది పని మనిషి టెలిఫోన్ ఎత్తగానే వదిన అరుణ గురించి అడిగింది

''అమ్మగారు నిద్రోతున్నారు — ఇంకా లేవలేదండి ''

''పోనీ బాబుగార్ని పిలు ''

నందనరావు అప్పుడే స్నానంచేసి హాలులోకి వచ్చి టెలిఫోను అందుకున్నాడు

''ఏమమ్మా వాసంతీ! ఏమిటి విశేషం ?''

''మా అన్నయ్య వచ్చేడు మామయ్యా! ప్రొద్దున్న ట్రెయినులో ''

ఉగాది పచ్చడి

తలంట్లకు లెండని తెల్లారగట్ల అంటున్న
ధర్మపత్నిని విసుక్కుంటున్నాడు బద్ధకస్తుడు
కూతుళ్లకూ, అల్లుళ్లకూ బట్టలు పట్టించలేక
కోపంగా పళ్ళు కొరుకుతున్నాడు సోమయాజి
పండగ నెపంతో ఇంటి
నిండా చేరిన జనానికి
వండిపోసే వోపికలేక
గొణుక్కుంటోంది సోమిదమ్మ!
ఉగాది ఊసే తెలీదు —
ఎగాదిగా మామిడి తోరణాలు చూసి
పండగపూట పప్పూ పరమాన్నం
దండిగా యెయ్యండమ్మా!
అంటున్నాడు బిచ్చగాడు!
చాక్లెట్లూ బిస్కట్ల ధరలు
సగానికి సగం పెరిగి
ఊసులాడుకొంటున్న చిన్నపిల్లలకు
ఉగాది తెచ్చిపెట్టింది చేదుపచ్చడి!
మధ్య తరగతి పౌరుడు రుచి చూశాడు
ఆర్థిక మంత్రి అనే పురోహితుడింటింటా
బడ్జెటు రూపంలో పంచిన చేదుపచ్చడి

— డా॥ ఆర్. అనంతపద్మనాభరావు

''అలాగా — అయితే నేనో గంటలో వస్తాను మీ వదినింకా లేవలేదుగాని నేనీ వార్త చెప్పగానే గెంతి లేచివస్తుంది ''

నందనరావు మేడమీదకు కూతురుగదిలోకివెళ్ళి—

''అమ్మా అరుణా! లేవమ్మా తొమ్మిది కావస్తోంది ఇంకా నిద్రేమిటి లే — మీ బావ వినోద్ వచ్చేడు,'' అని చెప్పేడు

ఆ మాటకు కన్నులు విప్పింది — ''ఎప్పుడు నాన్నా ?''

''ప్రొద్దున్న ట్రెయినుకు వచ్చేడుట నువ్వు లేచి స్నానం, టిఫిను చేసేక ఇద్దరం వాళ్లింటికి వెళ్లి పలుకరిద్దాం — త్వరగా రా !''

''అలాగే నాన్నా — త్వరగా వచ్చేస్తాను ''

''సరే '' నందనరావు మేడ దిగి క్రిందున్న తన ఆఫీసు గదిలో కూర్చుని ఆఫీసు పని చూసుకోడం మొదలెట్టేడు

''అదిగో అరుణ వదినా, మామయ్యా వచ్చేరు,'' అని వాసంతి అనగానే హాలులో కూర్చున్న వినోద్, కమలాదేవి ద్వారంవైపు చూచేరు అరుణ చిరునవ్వుతో త్వరగా వచ్చి వినోద్ ప్రక్కన సోఫాలో కూర్చుని వినోద్ భుజంమీద చెయ్యివేసి అడిగింది

''ఏం బావా! మేమంతా ఇక్కడున్న సంగతే ఇన్నాళ్ళు మరచిపోయావే — ఏమిటి సంగతి ? అక్కడెవరైనా పెండ్లికూతుర్ని చూసుకున్నావేమిటి ?''

వినోద్ నవ్వేసి ఊరుకున్నాడు

''ఏమే అరుణా — బావరాగానే ముఖం అలా వికసించింది!'' అని పరిహాసమాడింది మేనత్త

''చెల్లీ — నీకు తెలియదుగాని, ఈమధ్యన భోజనము సరిగా చెయ్యడంలేదు ఎప్పుడూ ఏదో ఆలోచిస్తుంటుంది,'' నందనరావు వంతపాడేడు

''ఊరుకో మామయ్యా నీ మాటలు మరీను! ఇప్పుడు కాస్త ఒళ్ళు చేసిందా — సుష్టుగా తింటే ఒళ్ళు బాగా పెరిగిపోతుందని భయపడి, నాజూకుగా వుండడానికి చేస్తున్న డయటింగది ఆలోచనంటావా — అవును మరి ఆలోచనే ఆ అశోక్ బావ గురించి ''

అరుణ ఆశ్చర్యపోయింది – ''ఏమిటి! ఆ బడుద్దాయి అశోక్ గురించా ? అతడికి కోర్టు కేసుల గురించి, నాకు నీ గురించి ధ్యానం — తెల్సిందా ?''

''అమ్మా! మా కోడలు గడుసుదే!''

''అవునుగాని బావా! నువ్వేమిటరా చిక్కిపోయేవు — అక్కడ వాళ్ళు నీకు సరిగ తిండి పెట్టలేదా ? పాపం!''

''అలా అడుగమ్మా అరుణా — నేనంటే, తల్లి కళ్ళకు అలాగే అనిపిస్తుంది అనేసేదు,'' అని కమలాదేవి అరుణను సమర్థించింది

''అసలు సంగతి చెప్పనా – నేను నీలా డయటింగు చేస్తున్నాను ''

''నువ్వేమీ ఆడపిల్లవు కావుగా, నీకెందుకా శ్రమ ?''

అందరూ నవ్వుకున్నారు

''బావా! నువ్వు లేవుగాని ఆ మధ్యన మంచి పార్టీలయ్యేయి పద మేడమీద నీ గదిలోకి పోదాం— నీకు బోలెడన్ని సంగతులు చెప్పాలి '

వినోద్ తల్లి వైపు, మేనమామ వైపు ఓసారి చూసేడు

''వెళ్ళవయ్యా అల్లుడూ — మన కంపెనీ విషయాలు మధ్యాహ్నం మాట్లాడుకుందాం ''

'కోడలుపిల్లా! ఈ పూట నువ్వు, మీ నాన్న ఇక్కడే మాతో భోజనం చెయ్యాలి తెల్సిందా - ఇక వెళ్ళు ''

కమలాదేవి అనుమతి కాగానే వినోద్, అరుణ మేడమీదకు బయలుదేరేరు వాళ్ళను చూసి వాసంతి — ''ఏమిటో ఆ రహస్యం నేను వినకూడదు కాబోలు,'' అని బుంగమూతి పెట్టింది

''నీకు తరువాత చెప్తాలే,'' అని చిరునవ్వుతో అనేసి అరుణ వినోద్ చెయ్యి పట్టుకుని మేడమీదకు పోయింది

[ఇంకా వుంది]

శ్రీ వందేమాతరం హెచ్చరిక :

ఇజ్రాయిల్ దేశం ఏర్పడి పరిపాలన ప్రారంభమయ్యేటప్పుడు ప్రధాని మంత్రిమండలిని సమావేశపరచి "మనం హిబ్రూను పరిపాలన భాషగా పెట్టాలని సంకల్పించాము. ఎన్నాళ్లలో ఈ సంకల్పం సిద్ధిస్తుంది? అని అడిగాడట. హిబ్రూ ఎందుకు, ఇంగ్లీషు పెట్టుకుందాం—అని, హిబ్రూ మృతభాష, దాని పునరుద్ధరణ కష్టం—అని, జీవితం గడిచిపోతుంది—అని ఇలా తలకొక అభిప్రాయం ప్రకటించారట మంత్రులు. రేపటి నుంచి హిబ్రూ పాలన భాష. తయారుగా ఉండండి—అని ప్రధాని ఆదేశించి వెళ్లిపోయాడట. మరుక్షణం నుంచే హిబ్రూ పరిపాలనభాష అయింది. కేవలం మత గ్రంథాలకే పరిమితమై, రెండువేల ఏళ్ళుగా వ్యవహార భ్రష్టమైన హిబ్రూ నేడు క్షణాలలో పరిపాలన భాషగా చెలామణి అయినప్పుడు, దాదాపు 6వ శతాబ్దం నుంచి, ఎరుకల్ ముత్తురాజు నుంచి పరిపాలన భాషగా వుంటూ, కాకతీయుల కాలంలో దక్షిణాన కంచి నుంచి ఉత్తరాన దేవగిరి వరకు, విజయనగర సార్వభౌముల కాలంలో తూర్పున కటకం నుంచి పశ్చిమాన గోవా వరకు దక్షిణాన కన్యాకుమారివరకు ఏకచ్ఛత్రాధిపత్యం వహించి, ఇండోనేషియా వంటి విదేశాలలోను మన్ననలందుకొన్న తెలుగు అధికార భాషగా కావడానికి ఏం పేచీ వచ్చిందో నా మటుకు నాకు అర్థం కావడంలేదు. ఈ పేచీ అంతా ఆంగ్ల మానసపుత్రుల మనస్సులో వుందని కొందరు అనుమానించడం నిజమేననిపిస్తుంది. మన కళ్ల ఎదుటే నిజాం కాలంలో ఉరుదూ అర్థ శతాబ్దంలో బాబేహుకూమత్ (ప్రీవీ కౌన్సిల్) వరకు పరిపాలన భాష అయినప్పుడు నాటి తెలుగు భాష దాదాపు వెయ్యేళ్ళుగా పరిపాలనలో మేటి తెలుగుభాష నేడు అధికార భాష కావడానికి అభ్యంతరమేముంటుంది? ఫిబ్రవరి 28వ తేదీన కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వందేమాతరం రామచంద్రరావు మేఘగంభీర ఘోషతో చేసిన హెచ్చరికతో సభను ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి సభను ప్రారంభిస్తూ, పల్లెపట్టులలో ప్రచారంలో వున్న పదాలు స్వీకరించాలని కృతకభాష వ్యాపించరాదని, ప్రజలభాష అందరి హృదయాలను ఐక్యం చేసే మాతృవ కార్తి అవుతుందని అన్నారు. ఆస్థానకవి శ్రీ దాశరథి ప్రసంగిస్తూ, ప్రజలు వాడే పదాలను వాడుకలోకి తేవడమే అధికార భాషా కమిషన్ లక్ష్యమని, పట్టుదలవుంటే పట్టుమని పదినాళ్లలో తెలుగు అధికార భాష కాగలదన్నారు. శ్రీ కూర్మాచార్యులు ప్రసంగిస్తూ, భాష—సాహిత్య భాష, పరిపాలనభాష, వ్యవహార భాష అని, మూడు రకాలని, కోర్టులో తెలుగు వ్యవహారానికి మూడు జిల్లాలను ఎన్నుకోడం విప్లవాత్మక నిర్ణయమని అన్నారు. శ్రీ భుజంగరాయశర్మ ప్రసంగిస్తూ, బెంగాల్ పంజాబ్ ముఖ్యమంత్రులు పట్టుదలతో తమ రాష్ట్ర భాషను అధికార భాష చేశారని కొన్ని ఉదాహరణలిచ్చారు. అధికారులలో వున్న స్తబ్ధత, నిద్రాణ స్థితి తొలగాలని, ఇంతకూ అధికారుల సంఖ్య ఎంత

హైదరాబాదు నోట్‌బుక్

అని ప్రశ్నించారు. 1979 మార్చిలోగా జిల్లా స్థాయిలో తెలుగు అధికారభాషగా అమలు జరిగి తీరుతుందన్నారు. కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం అధ్యక్షులు శ్రీ అవ్వా సత్యనారాయణరావు ప్రారంభంలో స్వాగతం చెబుతూ, నిజాం కాలంలో ఇతర భాషా సాంకర్యం లేకుండా ఉరుదూలో అన్ని పనులూ జరిగినప్పుడు తెలుగును ఎందుకు అధికార భాష చేయలేమన్నారు. ఇంగ్లీషుకు అలవాటు పడ్డ అధికారులకు పట్టుదల లేకపోవడమే ఆలస్యానికి కారణమన్నారు. వారిలో తెలుగు అధికార భాష కావాలనే ఆకాంక్ష కూడా లేదన్నారు. ఆంధ్ర భాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు వందనసమర్పణతో సభ ముగిసింది.

నాట్యబ్యాలే నృత్య నాటికలు :

అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా బాలల సంక్షేమానికి, నిధుల సేకరణకై రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి శ్రీమతి రోడామిస్త్రీ రవీంద్ర భారతిలో ఫిబ్రవరి మూడవ వారంలో ఏర్పాటు చేసిన ఢిల్లీ నాట్య బ్యాలే సెంటర్ వారి రెండు సుందర నృత్యనాటికలు — కృష్ణలీల, సూరదాస్ జంటనగరాల ప్రేక్షకులను బాగా ఆకర్షించాయి. ఈ ప్రదర్శనలు రాష్ట్రంలోని జిల్లా ప్రధాన పట్టణాలలోను జరుగుతాయి.

25వ జాతీయ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారుల గౌరవార్థం జంటనగరాలలో పెక్కుచోట్ల నృత్య సంగీతకార్యక్రమాలు జరిగాయి. త్యాగరాజ గానసభలో పొలగుమ్మి విశ్వనాథం లలితసంగీత కార్యక్రమం సమర్పించారు. సికిందరాబాద్ వెస్లీ జూనియర్ కళాశాలలో కుమారి సరితాపూర్ణిమ నృత్యం చేశారు.

నాగభూషణం నటన విద్యాలయం :

సుప్రసిద్ధ చలనచిత్ర, రంగస్థల నటుడు శ్రీ నాగభూషణం ఫిబ్రవరి 27న పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ, నగరంలో నటన విద్యాలయం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ విద్యాలయంలో శిక్షణకాలం మూడు సంవత్సరాలు. రంగస్థల, చలనచిత్ర నటన నేర్పుతారు. నటునికి అవసరమైన — గుర్రపుస్వారీ, కత్తియుద్ధం, కారు నడపడం, మొదలైనవన్నీ నేర్పుతారు. దేశ విదేశాలలోని నటన శిక్షణ సంస్థల పాఠ్య క్రమాలు పరిశీలించి, అన్నిటిని క్రోడీకరించి చక్కని పాఠ్యక్రమం సిద్ధపరచామని, నటుల వాచిక సాత్వికానిక పంచ కావ్యాలు చెబుతామన్నారు. శిక్షణతర్వాత నటులు నటనవృత్తిపై ఆధారపడి జీవించడానికి బృందాలు ఏర్పాటు చేసి నాటకాలు ప్రదర్శిస్తామని అన్నారు.

ఉపశ్రుతి :

గ్రామఫోను రికార్డుకు తనిఖీల అనువాదం ఇలైతట్టు బాగులేదండీ. ఇప్పుటట్టు జ్ఞాపకం వస్తుంది— అని ముఖం చిట్లించుకొన్నాడు నాపక్కనవున్న శ్రోత ఒక సభలో. ఇంగ్లీషు మాత్రం ఏం శ్రావ్యంగా వుందని? కన్సుకన్ మంత్రా కష్ట కఠోరంగా వుండలే. అధికారంతో అంతా శ్రావ్యమవుతుంది. శిరోధార్యమవుతుంది. ఏ భాషలోను ఇస్సి లేదు, మన మనస్సుల్లో వుంది— అని మరో శ్రోత. ప్రతిదానికీ కొంత ఔదార్యం సహనం కావాలి. సహనం మన సంస్కృతిసారం. నావకు అది ఒంటపట్టనంతవరకూ పరిస్థితి ఇంతే— అన్నారు ఒక వేదాంతి.

—తిరుమల రామచంద్ర



కోటిగాడు

సీరియల్

కె. రామలక్ష్మి

(గత సంచిక తరువాయి)

కోటిగాడి యింటి ముందు ఆగిందో లేదో— "టీచరమ్మా మీరెళ్ళిపోండి" గుమ్మానికడ్డంపడి అరిచినంత పని చేశాడు కోటిగాడి తండ్రి వెంకన్న.

"అదేం వెంకన్నా! కోటీని చూడ్డానికి వస్తేనూ ..!" బాబా గదమాయించాడు.

"వద్దు గుంటోడా! వాడసలే పిచ్చి పిచ్చిగా ఉన్నాడు. అమ్మగార్ని చూసి ఏం వాగుతాడో! వెళ్ళండి, మీరంతా వెళ్ళిపోండి— చేతులెత్తి మొక్కుతాను బాబా!" వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ ప్రాధేయపడ్డాడు వెంకన్న.

"ఏం వెంకన్నా! నన్ను చూసి కోటిగాడు బెదురుకుంటాడనా. ఇదంతా ఏమిటి? దీన్ని చూసి భయపడలేదా వాడు?" చుట్టూ చేయి చూపింది ఇందిర.

ఏవేవో పూజలు, పునస్కారాలు, చేయించినట్టుంది—ఎముకలు, వేపరెమ్మలు, ఎర్రబొట్లు తెల్లబొట్లు పెట్టిన గుమ్మం నానా భయంకరంగానూ వుంది.

"వాడు బెదురుకున్నాడమ్మగారూ! భూతవైద్యుడే అన్నాడు" అమాయకంగా అంటున్న వెంకన్నని చూసి కోపం తెచ్చుకోవాలో జాలి పడాలో తెలియలేదు ఇందిరకి. వాడి భుజంపై చెయ్యివేసి నొక్కుతూ "నా ముఖంలోకి చూసి చెప్పు వెంకన్నా! నువ్వు నన్నెందుకు లోపలికి వెళ్ళొద్దు అంటున్నావు?" వెంకన్న కళ్ళు క్రిందికి దించేసుకున్నాడు. బొటబొట కన్నీళ్ళు కారాయి— వాడి అలసిన కళ్ళవెంట. ఎంతకని ఉగ్గపట్టినా ఆగని దుఃఖం వాడిని నిలువునా ఒణికించింది. పైపంచె ముఖాని కప్పుకుంటూ భోరున ఏడవడం ప్రారంభించాడు.

"చూశావా! నిప్పులాంటి నిజం బైట పడక తప్పదు వెంకన్నా! నువ్వు దాచినా అది దాగదు. దాచడంవల్ల యింకా దోషివి అవుతావు. లే— నన్ను చూడనీ వాడిని. అవసరం అనుకుంటే వూరుకి తీసుకు వెడదాం" అంటూ వాడిని పక్కకి తోసి లోపలికి నడిచింది— చేరవేసి వున్న తడిక తలుపులు తోసి.

"మావా! ఆగమను మావా! ఆ కిల్లాడిని లోపలికి దూరనివ్వకు మావా!" అంటూ ఆదరాబాదరాగా పరుగెత్తుకొచ్చి నానా హంగామా చేసింది మాకాలు.

"ఏంటే మాకాలూ ఏమైంది నీకు? దెయ్యాన్ని చూసినదానిలాగా ఏటా చూస్తావ్?" కసిరాడు వెంకన్న.

అక్కడ చేరిన ఆడవాళ్ళు మగవాళ్ళూ కూడా అటూ ఇటూ మాట్లాడ్డం ప్రారంభించారు. వాతావరణం పూర్తిగా మారిపోయినట్టయింది.

"నా మాట విను మాకాలూ! వెంకన్నా— యిలారా" అంటూ అహమ్మద్ బాబా వాళ్ళని పక్కకి పిల్చుకెళ్ళాడు. పోలిగాడు నాగినదాన్ని బట్టి మాకాలిలా మాట్లాడుతోందనీ, దానికి కాస్త చెప్పమని చెప్పాడు. విన్న మాటకి తెల్లబోయాడు వెంకన్న. వాడి కళ్ళు చింతనిప్పుల్లాగా వున్నాయి.

"ఏసి లంజకానా! ఏం ఖాగాడేవాడు? అదట్టుకుని నువ్విలా వాగుతావా?" మాకాలి సిగట్టుకుని వంగదీసి వీపుమీద నాలుగు గుద్దులు ధభీధభీమని వేసేదాకా ఆగలేదు.

"ఓరి! ఓపక్క ఖర్మంక చావు బతుకుల్లో వుంటే యిదేంటిరా? దెబ్బలాట..." అంతా కలిపి మొగుడూ పెళ్ళాలని విడిపించారు.

దూసిన బాణంలాగా పాకలోకి వెళ్ళి పడింది మాకాలు అదేం అఘాయిత్యానికి తలబడుతుందోనని, దాని వెనకే పరుగెత్తాడు వెంకన్న.

వాళ్ళ కళ్ళబడ్డ దృశ్యాన్ని చూసి, మొగుడూ పెళ్ళాం అలాగే బొమ్మల్లాగా నిలబడిపోయారు.

"టీచరమ్మా! నన్ను నీతో తీసుకెళ్ళిపో" అంటూ కోటిగాడు టీచరమ్మ చేతులుపట్టి బతిమలాడుతున్నాడు.

"ఒరే కోటిగా" అంటూ తల్లి ముందుకి ఒక్క అడుగేసిందో లేదో "ఆగు! నన్ను తాకద్దు" పిచ్చివాడిలాగ అరిచాడు కోటిగాడు.

"నీకేం భయంలేదు కోటీ! నీకు నయం కాగానే వద్దువుగాని." వాడు అనుమానంగా అందరి వైపు చూశాడు.

"ఏం కోటీ! ఏమైనా తింటావా?" ఆప్యాయంగా అడిగింది— ఇందిర. భయం భయంగా చూశాడు తల్లి తండ్రుల ముఖాల్లోకి.

"కోటీశా" భయంగా పిలిచింది మాకాలు.

"టీచరమ్మా! నేను అబద్ధం చెప్ప కూడదు కదూ!"

జరిగిన కథ 6 అగ్రహారం కరణం కూతురు మహాలక్ష్మి, వెట్టివాడి కొడుకు కోటిగాడు చిన్నతనం నుంచే కలిసిమెలిసి తిరుగుతూంటారు. ఓనాడు మహాలక్ష్మి బలవంతం మీద ఆమెకు ఎంగిలి పెడుతున్న కోటిగాడిని చావబాదుతాడు కరణం. ఆయన బావమరిది క్రిష్ణుడు పంతులమ్మలను వేధిస్తూంటాడు. క్రొత్తగా ఆ వూరికి పంతులమ్మగా వచ్చిన ఇందిరను కృష్ణ బలవంతం చేయబోగా, కోటిగాడు పరోక్షంగా కాపాడుతాడు. తనకు తోడుగా ఉండటానికి బాబాను పంపిన కోటిగాడిని, బడిలో చేరి చదువుకోమంటుంది ఇందిర. ఊరి పెద్దల నిరంకుశత్వానికి బలి కాకుండా హరిజన వాడలోని పిల్లలకు చదువు చెప్పడానికే ఇందిర నిశ్చయించుకుంటుంది. పోలిగాడితో కలిసి కొందరు ఒకణ్ణి చెరువులో పడవేయటం చూసిన కోటిశు ఆ సంగతి తల్లితో చెప్పాడు. ఆ సంఘటన గురించి, ఇందిర ప్రవర్తన గురించి తనలో తాను మధన పడుతుంటాడు గోపాలకృష్ణ.

"అబద్ధం అద్దం వంటిది కోటీ! చెప్పినాక ఒక్క అబద్ధం వెంట అబద్ధం ఇక దారితీస్తుంది అందుకే మొదటే అబద్ధం ఆడకుండా వుండడం మంచిదికదా," చెప్పుతూ వాడి తలనిమురుతూ అంది ఇందిర

"నిన్ను నిజం చెప్పనివ్వడం లేదు" దొంగల్లాగ తల వంచుకు నిలబడ్డ తల్లినీ తండ్రినీ చూపుడు వేలితో చూపెట్టి, "లేదమ్మా! నేను నిజం చెప్పకపోతే చచ్చిపో నచెప్ప." ఏడవడం మొదలు పెట్టాడు కోటిగాడు.

"చీకట్లో చెరువు గట్టుకాడ దెయ్యాన్ని చూసి దడుసుకున్నాడమ్మగారూ! అదేదో ఒకటే పేలాపన" భయంగా అంది నూకాలు.

"మీరు బయట కూర్చోండి వెంకన్నా! రా నూకాలూ నువ్వుండు" అంటూ కోటి గాడి పక్కన కూర్చుంది ఇందిర.

"నువ్వేం చెప్పాలన్నా ధైర్యంగా చెప్పు కోటీ! నీకేం భయంలేదు. ఆ తరువాత నీ జ్వరం తగ్గిపోతుంది. నువ్వు త్వరగా కోలుకుంటే పరీక్షకి వెడుదువుగాని."

భయంగానే ప్రారంభించినా ఆ రోజు జరిగినది చాలా వివరంగా చెప్పాడు కోటిగాడు. అంతా మధ్య మధ్య ప్రశ్నలు వేయకుండా వింది ఇందిర.

"కోటీ! ఇది ఎవరడిగినా, దగ్గిర నేను లేకపోయినా, భయపడకుండా చెప్పగలవా?" అడిగింది.

"చెప్తానమ్మగారూ! నేను చూశాను మీమీద ఒట్టు" అన్నాడు. వాడి ముఖంలో తీవ్రత తగ్గినట్టుంది. వాడి మాటలు విని నమ్మిన ప్రాణి కనబడ్డంతో వాడికి ధైర్యం వచ్చింది నుదుట చిరుచెమటలు పోయడం ప్రారంభించాయి.

"నూకాలూ! చూశావా! నువ్వు విని పూరకోవలసింది కాని, నువ్వేం చూశ్లే దంటే— చూసింది వీలా మరిచిపోతాడు వాడు? ఇది నిజమే కావచ్చు. ఎవరు చెప్పగలరు?"

"అందుకేకదండీ నామనవి అంటే హడలి చస్తున్నాడు పిడి బాబు" అంది అమాయకంగా—

"అయితే మీకూ ఎగా అనుమానం వుందన్నమాట" అడిగింది ఇందిర.

"ఇలాంటివి జరగడం మామూలేనం డమ్మగారూ. కాని వాడి కంటబడ్డం — మా పెద్దరోజులు" నిట్టూరుస్తూ అంది నూకాలు


ఇందిర ఆలోచనలో పడింది. తొందర పడి ఇదంతా బయటపడేస్తే అసలు వాళ్ళు తప్పించుకోవచ్చునని అనుకుంది. "కోటీ! నీకేం ఫరవాలేదురా! ధైర్యంగా ఉండు. నాతో చెప్పావు కనక. యింకేం చెప్పక్కర్లేదు — సరేనా!"

"నిత్యం" అన్నాడు నీరసంగా. కాని వాడి ముఖంలోకి కళ తిరిగి వచ్చింది. వాడికిప్పుడు గుండెలమీదనుంచి బరువు దింపేసినట్టుగా వుంది.

"పడుకో కోటీ! నూకాలూ [illegible] పిచ్చి భూతవైద్యాలూ అవీ [illegible] లేదు. బాగవాలంటే [illegible] చాలు నూకాలూ! [illegible] బాగుండాలి. ముందు నీ కొడుకు [illegible] నమ్మడం నేర్చుకో" అంటూ [illegible] బయటికి వచ్చింది ఇందిర [illegible] పోదాం కోటిగాడు యింట [illegible] అంటూ చెకచెక నడవడం [illegible] ఇందిర. ఆ నడిచే [illegible] అవుతుంది ఆమె దేనికో [illegible] తొందని. దారి పొడుగునా [illegible]



ధర్మ పథం



అంతశ్శత్రువులనే పేరు పొందిన అరిషడ్వర్గం ఒకటి అందరికీ తెలిసినది ఉన్నది. ఆ శత్రువర్గంలోని ఆరున్నూ కామ—క్రోధ—లోభ— మోహ—మద—మాత్సర్యాలు వీటిని జయించినప్పుడే మానవుడు ఆధ్యాత్మిక సాధనకు అధికారి కాగలడు. అలాగే మానవుడు మంచివాడని అనిపించుకోడానికి అడ్డుపడగల శత్రువులు—దుర్గుణాలు ఆరు ఉన్నాయి. వాటివల్ల మనుష్యుడు నలుగురిలోనూ చెడ్డవాడని అనిపించుకుంటాడు. అంతేగాదు. వాటివల్ల నరకం కూడా సంభవిస్తుందని. ఆ శత్రువులను గూర్చి పెద్దలు ఈ విధంగా వివరించారు.

మరొక అరిషడ్వర్గం

శ్లో॥ అత్యంత కోపః కటుకాచ వాణీ
దరిద్రతా చ స్వజనేషు వైరమ్,
నీచ ప్రసంగః కులహీన సేవా
చిహ్నానిదేహే నరకస్థితానామ్.॥

అధికమైన కోపం, పరుషంగా ఉండే మాట, దరిద్రత, అయినవాళ్ళలో విరోధం, నీచులతో ప్రసంగించుట, కులహీనుణ్ణి సేవించడం నరకబాధని కలిగించేవి అంటే— అవి తనకు హానిని కలిగించే శత్రువులే అని తెలుసుకోవలసి ఉంటుంది.

"తన కోపమే తన శత్రువు" అన్నారు కోపం వచ్చినప్పుడు మంచిచెడ్డల ఆలోచన ఉండదు కోపం పోయిన తర్వాతగాని అవి తెలియవు అందువల్ల కోపం మొదటి శత్రువు పరుషమైన మాట కూడా అటువంటిదే! హృదయంలో మంచిదే వచ్చు ఉపకారం చెయ్యనూవచ్చు పరుషంగా మాటలాడి, తర్వాత ఎంత మంచి చేసినా అది గణించదు

లేమి మర్యాదకు గొడ్డలిపెట్టు. 'దేహి' అని యితరులను యాచించిన వాడు ఎంత మర్యాదస్థుడయినా లోకువ అయిపోతాడు. దారిద్ర్యం మనిషిని కుంగదీస్తుంది అయిన వాళ్ళతో విరోధం ఎట్టివారికైనా తగదు. దానివల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయి. లేనిపోని నిందలూ వస్తాయి

నీచులతో ప్రసంగం చేస్తే చెడ్డ మాటలే వినిపిస్తాయి. బుద్ధి చలించిపోతుంది. నలుగురిలోనూ చెడ్డపేరు రావడానికి అది కారణమవుతుంది. ఏ జాతిలోనైనా సరే నీచమైన వంశంలో పుట్టిన వానిని ఉత్తమ వంశీయుడు సేవిస్తే, యజమాని అహంకరించి నీచంగా చూస్తాడు అది అక్కడ పనిచేసే ఉత్తమ వంశీయునికి చాలా కష్టంగా ఉంటుంది అభిమానవంతునికి దానిని మించిన శత్రువు ఉండదు.

ఇందిర ఎంత చెప్పినా వినక్కా టరిగ చూడలేదు బాబాసే. తలుపులు తెరిచి దీపం వెలిగించింది ఆ దీపం వెల్తురులో ఆమె కళ్ళు వర్షించినట్టున్నాయి

"అమ్మా" పిలిచాడు అహమ్మద్ బాబా!

"ఏం లేదు బాబా! మా కోటిగాడు మీద గురి పెట్టుకున్నారు ఎంత భయంకరమైనదో యీ రోజు ప్రత్యక్షంగా చూశాను నా మనస్సు చలించిపోయింది"

"ఏమైంది చెప్పు? కోటిగాడు బాగున్నాడు కదా!" అరుగుమీద కూలబడుతూ అడిగాడు బాబా!

తనూ గోడకి చేరబడి కూర్చుంది ఇందిర. ఒక్కసారి ఆమె ముందు సాలు సత్యాన్ని హరిశ్చంద్రుడికి బదులు - కోటిగాడు కళ్ళముందు కదలాడాడు. నిజం చెప్పినవ్వందుకు మనసు పొడుచేసుకుని, నిజం నమ్మినందుకు సతసుతమైపోయి దరిద్రపు గౌరరుషంలోకి వెళ్ళిపోయిన ఆ సనిహాడిని తలుచుకుని గుండె తరుక్కుపోయింది ఇందిరకి. జీవితంలో ఏం తెలియనివాళ్ళు,

కోటిగాడు

ఉత్సాహంగా మిసమిసలాడే చలాకీగాడనివాడు కోటి కొద్ది రోజుల పరిధిలో ఎంతగా మారిపోయాడు! అనుకుంది

"బాబా! కోటిగాడు చూడకూడని ఓ భయంకరమైన సంఘటన చూశాడు అది వాడి తల్లిగాని, తండ్రికాని నమ్మలేదు పైగా వాడికి కాపుండి ఎవరేనా వాడి మాటలు వినేస్తే ప్రమాదమని కప్పిపెట్టారు అందుకే వాడింకా దడుసుకున్నాడు" బాధగా నిట్టూర్చింది ఇందిర.

"పరిష్కారమేదైనా తోస్తే ఆలోచించు బేటీ! పైకి నువ్వు మాట్లాడకు. ఇక్కడ పుట్టల్లో వుండవు పాములు - గోడకి వుంటాయి చెవులు" హెచ్చరించాడు బాబా!

నవ్వొచ్చింది యిందిర. కానీ నిజంగానే ఆ గోడకో చెవి మొలిచేవుంది! ఎవరూ గమనించలేదు.

"శాలా బంతేగు! నాచు లాగించేయాల రేపటేల" అనుకుని జారుకుంది దొంగ చెవి.

* * *

మనస్సు తేలికపడిందో ఏమో, ఒళ్ళు తెలియని నిద్ర పట్టేసింది సూరికి. ఆదరా బాదరాగా పనికి పరుగెత్తింది — కొడుకుని చూసుకోమని పక్కమ్మ సల్లానికి చెప్పింది మార్యదేవా కాస్త ఆలస్యంగా ఉదయిస్తాడేమోగాని, వెంకన్న కదిపుదరదు. వాడెప్పుడో లేచి పనికిపోయాడు

"ఊరు తెల్లారకుండా ఏంటీ పోలీ — కాస్త పాదెక్కాని" అంటున్నా వినకుండా పదిమంది వెట్టివాళ్ళని చెరువులో దింపాడు పోలిగాడు. అంబాజీపేట బొమ్మలాగు చినబాబు — నావ ఎలాగా పూర్తికి దిగుతాడని.

చెరువులో నాచు అలవెలంచెలుగ గెడలకి చుట్టుడూ గట్టుకి లాక్కొస్తున్నారు.

"ఏంటెరా పోలీ గబ్బు?" భరించలేని వాసనకి ఓ కూలివాడు అడిగాడు.

"ఏ పందో దూడో ఎప్పుడేనా పడి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.

కోటిగాడు

వచ్చిందేమోరా — చూడండి'' హెచ్చరించాడు గుడి సింగ కూర్చుని వెంగాడు

పెద్దగా పడుతోన్న కర్రుంగి పిప్పల మీద ఎండ వ్యాయన తగులుతోంది వాడు కదలను కదలను, కంపు మరీ భరించ రానిదిగా తయారైంది

''ఏ ఎండొచ్చుకొంటేంరా బాబా!'' వెన్నెడు సుబ్బారు బిగ్గరగా వచ్చారు

''కాస్త కళ్ళు కొంచెం తెరవండా అలాగే గంటసేపో, గరి పోగారో చెప్పా! పని కాని వ్వండి'' అక్కడి నుంచి బాగిపారింటోకి పడవాడు పొలిగాడు. కరణం బాబుచేత సాక్షన్ పిలుచుకుని కాళ్ళ తోయిద్దామని వాడి ప్రయత్నం

వడివడిగా పూర్తిగా పనాల్నాఖ్యం కూడా పంగిగొలేము ఇద్దరు కూలిలు పరుగెత్తి వచ్చారు ''అమ్మ బాబోయ్! సీమగంటి! అదేందా కంపు!'' ఒడికిపోతూ ఒకేసారి అన్నారు

''శవమా? చెరువులోనా?'' భర్తతో సహా వెళ్ళాలని అక్కడి వావిడిలోకి వస్తున్న సూరమ్మగారు ఆశ్చర్యపడిపోయి అడిగారు

''అవునండమ్మగారూ! నాను రాపాలే ఇంటా పోయాంటండి! గట్టున పడేశా మండి'' అన్నారు

పాలో పగా పొలిగాడు రేపి చూశారు కరణంగారు — ''చిత్తం! అమగం చేయ మంటారేంటి! వాకి వెళ్ళి ఇనస్పెక్టరు గార్ని వెంట పట్టుకు రమ్మంటారా!'' అడిగాడు పొలిగాడు వాడి కాళ్ళలో కూడా సన్నని వణుకు పుట్టుకొచ్చింది. ఏమో, పెద్ద దరువాయుల చంపడతే ఏ పుచ్చెలగి పోతాడో ఎవడు చెప్పగలడు? అదే వాడి భయం

''అసలెవడు కనిపించలేదా తెలిసిందా?'' అడిగారు విరక్త్యంగ కరణంగారు

''చిత్తం! మునసబుగారి పాలెరోడికి చూపెట్టిపోదొన్నాడంట ఆ పూరు కెళ్ళిపోనా డంటున్నారు మరి!'' పోలిగాడు

''ఊ సరే! ఏదో నేడవగాల పోయి రిపోర్టు చేసికుంటే నేను రమ్మన్నానని. త్వరగా యీ తతంగం ముగిస్తే — చెరువు బాగుచేసుకోవాలని, నా మాటగా చెప్పు'' అన్నారు

పోలిగాడు కాలక బుద్ధి చెప్తూ 'పోంగ్రా మిగతా పన్లు కానివ్వండి పోలీసొచ్చేదాకా అడేపుండండి'' కేకేస్తూ వరుగెత్తాడు

చేసేదిలేక కుళ్ళిన శవాన్ని నాచుతో చెత్త, మిగిలిన పనికి దిగారు కూలీలు. వెంకన్న గొడ్డులా పనిచేస్తున్నాడన్న మాటే గాని — ఏంపని చేస్తున్నాడో వాడికే తెలియడంలేదు కొడుకు చెప్పిన మాటలే పదేపదే జ్ఞాపకానికి వస్తున్నాయి. అంత నీటిలో మునుగుతున్నా, చెమటలు కారిపోతున్నాయి

రాజుగారు తలుచుకుంటే, దెబ్బలకి కొదువా అప్పట్లో, కరణం మాట — మాట కాదు ఆజ్ఞగా భావించి, రెక్కలు కట్టుకొచ్చి వాలాడు ఇనస్పెకరూ నలుగురైదుగురు పోలీసోళ్ళా వాళ్ళూ వాళ్ళా, పోడా 'గడాల జిల్లా మంచి చెడ్డల చర్చంతో కాలం గడిచిపోతోంది.

''ఏదో త్వరగా తేల్చండి చెరువు చర్చి చేయించాలి. లేకపోతే నీళ్ళికి కటకటలాడి పోతాం'' అంటూ రేవారు

అంటు చెరువు గట్టున చేరి చూడ్డం ప్రారంభించేసరికి పీడలు పొడుగైనాయి. ''యీడెవరో గుర్తుపడకారేమో నూలి గాడెంలో చెప్పించారా?''

''అంతా చూసేశారండి బాబయ్యా! తెలీదేడు'' ఒక శివాడన్నాడు.

'ఏం చేస్తాం — శవపంచాయతీ జరిపించేశాం కద లగెట్ట గల్గితే తగలెట్టండి లేకపోతే పూడ్చిపెట్టండి'' కాగితాలూ నేలుమ్ముదలూ అన్నీ అయ్యాక అన్నాడు ఇనస్పెక్టరు గారు,

పెద్దమనుషులంతా వెళ్ళారు. ''ఒరే పోలిగా! తగలెట్టెయ్యండు.'' కేక వేశారు కరణంగారు


''ఆడేలికో పచ్చు వుంగరం వుంది — తీసి అప్పగించండి ఆనారికి అవసర మవుది'' ఓ కానిస్టేబుల్ హెచ్చరించాడు. అన్నిటికీ 'చిత్తం', అంటూ పనికి దూరంగా ఒదిగి చేతులు కట్టుకుని నిలబడ్డాగు కూలీలు వాళ్ళలో ఒకడే అవచ్చినదని తెలను కానీ, యెవ్వోపాపం! అనుకునే ధైర్యం లేదు వాళ్ళకి

పెద్దలంతా చెవికి వినబడనంత దూరంగా సాగి పోయాక — అంతా ఒకేసారి నూట్లాడ్డం ప్రారంభించారు కూలీలు ''ఒరే వెంకా! ఏటిరా అలా చూస్తున్నావు? మనకిలాంటి పన్నీ వుంటే బతకొద్దలంరా?'' విక్క వచ్చి పోయినట్టు, నిలబడిపోయిన వెంకన్నని కదిలించాడు ఒకడు

''చూడరా పోలిగాడిని! మనలోవాడేగందా! ఉండి ఓపారి చూసి పోకూడదా?'', ఇంకో కన్నాడు

రోషం పొడుచుకొచ్చింది వెంకన్నకి. ఆడేటి? మనలోవాడా? పిచ్చి వన్నాసి! గాడు చిన్నదొర మోజేలనీరు తాగి బలిపి పోనాడురా! వన్నీ యిలా కుక్కేగల్ల''— రోషంతో ఆవేశంలో వూగిపోతూన్న వెంకడ్ని చూసి ఆశ్చర్యపడ్డారు వింతపడ్డారు కూడా. దేనికో కోపం? కొంపతీసి పిడికెపర్లేదీ తెలుసా?... అన్ని పన్లూ ముగించి ఒళ్ళు కడుక్కు బయులుదేరేసరికే వ్యరగా కుంకి పోయాడు సూర్యుడు.

వెంకడింటికెలా చేరాడో వాడికే తెలియదు.



“నూకాలూ! కోటేశు చెప్పింది నిజమేనే!” సాతిలోంచి వస్తూంది వెంకన్న గొంతుక

“నిజమా!” నోరు వెళ్ళబెట్టి నిలబడి పోయింది నూకాలు.

* * *

“శవం కద! అదీయిదీ అయితె ఫరవా లేదు కానీ మనిషి శవ. కాస్తైనా ఖరా తీయక తప్పదండి మీరే ఆలోచించండి” కరణంగారి సావిట్లో కూర్చొని కాఫీతాగుతూ అంటున్నాడు ఇన్స్పెక్టరు.

“మార్గం చెప్పండి మీరే మరి!” నవ్వుతూ అడిగాడు కరణం.

“ఓకే- నివద్నాతో చెయ్యాలి చోస లోకి- దీనిమీద ఇక తిరుగుండదు ఆడు ఒప్పుకు చచ్చేవాడన్నాట. అంతేమరి.”

“ఏరా పోలిగా!” కరణంగారు పోలిగాడి ముఖంలోకి చూశారు. వాడు బిక్కచచ్చిపోయి ఉన్నాడు. వెనకట్నుంచి పోలీసు వస్తున్నారు వాడికి.

“వీడొద్దులెండిసార్! మొన్న దొమ్మిలో హారం పోయొచ్చినోడు కద.” ఇన్స్పెక్టరు గారే సూచించారు. బ్రతుకు జీవుడా అనుకున్నాడు పోలిగాడు. వాడి పిరికితనానికి వాడిమీద వాడికే ఓపక్క అసహ్యం వేసింది

“నోరు మూసుకుని చచ్చినాడివి చూడరా! ఏమిటలా నిలుచుని గుడ్లేసుకు చూస్తున్నావ్?”

“చూస్తున్నానండి! ముసలిబ్బందవుతుందనికాని, వెంకన్నా...” నసిగాడు.

“కరణంగారి కళ్ళు మెరిశాయి — పోలిగాడి తెలివితేటలకి.”

“ఏం బుర్రరా నీది. మర్యాదలయిన పెట్టించాలి! మనుష్య తిన్నోడు మనమాట కాదనగలడా! ఇన్స్పెక్టర్ గారూ! అయిన ఖర్చం ఎలాగా అయింది — ముగింపుకు పోదురుగాని —— పోరా – పోయి వెంకన్నని వెంటపెట్టుకురా.”

పోలిగాడు తలగుడ్డ సరిచేసుకుని పరుగు తీశాడు. వాడి మనసులో ఎక్కడో “ఇది అన్యాయం” అని మూల్గు వినిపిస్తోంది. దాన్ని పంపాల — అంతే! తిన్నగా సర్కారీ సారాకొట్టు దగ్గిర కాస్త ముక్కకి ఆగి — అలాగే హరిజనవాడలోకి పరుగెత్తాడు.

* * *

నిశ్శబ్దం తాండవిస్తూంది హరిజన వాడలో. పిల్లాపాపతో ఆడజనం ఎప్పుడో నిద్ర పోయినారు. తాగి తందనాలాడి గుడిసెల

కోటిగాడు

ముందు నిద్రపోతున్నారు కూలి నాలి చేసుకొచ్చినోళ్ళు.

మనిషి అలికిడికి కోటిగాడి కుక్క ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ అరవడం ప్రారంభించింది.

"ఏం దోచుకుంటావే —చచ్చినదానా!" చేతిలోవున్న చాపాటి కర్రతో ఒక్కటిచ్చుకున్నాడు పోలిగాడు

"ఏరా వెంకా!" గుడిసెముందు నిలబడి కేకేశాడు.

"ఏంది మామా! అప్పుడే కబురా?" మాకాలు విసుగ్గా అంది.

"నైరిముఖమా — చూడనివే" అంట్లూ కుక్కిమంచంలోంచి లేచాడు వెంకన్న.

"విన్నెం పెట్టుకు రమ్మన్నారు కరణం బాబు — పదపద" తలుపు తీస్తుండగానే వెంకడిని హెచ్చరించాడు పోలిగాడు.

"ఎందుకురా పోలిగా! యిప్పటిదాకా పన్జేసి వచ్చాను గంద!"

"ఆ దొరకి చెప్పుకోరా బాబూ-రా..." చేయిపట్టి ముందుకు లాగాడు.

వాడి కళ్ళు దొంగచూపులు చూసున్నాయి. వాడి చేష్టలు కసాయివాడి చేష్టల్లాగా మోటుగా వున్నాయి.

"పదరా! పెద్ద దొంగని తోసినట్టు తోస్తున్నావుగాని! ఒసే మాకాలూ! తలుపు జేరేసుకోయే" అంటూ ఆ చీకట్లో కర్ర చెప్పులకోసం వెతికి- పోలిగాడి వెంట నడిచాడు వెంకన్న.

"ఇదేం జన్మరా నాయనా! నీఒళ్ళు నీది కాదు నీమనసు నీదికాదు. వెధవ బతుకు" విసుక్కుంటూ నిద్రకొరిగింది మాకాలు.

కరణంగారి గుమ్మంలో పోలీసు బండి యింకా పోకపోవడం కంటపడగానే కాస్త అనుమానం వచ్చింది వెంకన్నకి.

"ఏట్రా పోలిగ!" అడిగాడు 'నాకేటి తెలుసు అం గా డ ని తెలిపే...'. వాడి గుండెలు బితుకు బితుకు మంటున్నాయి.

"లోపల పెద్మలున్నారా! పద!" మెట్టెక్కి పక్కగా నిలబడి "బాబా! వెంకడొచ్చాడండి"

"రా రా వెంకా! వీడేనండి వెంకన్న" చూపెట్టారు ఇనస్పెక్టరు గారికి

"యిదిగో యిక్కడ వేలిముద్ర వెయ్య- ఒరే పోలిగా, వేయింపరా" ఇంకు అందించారు

దేనికో తెలియదు. కాని వెంకన్న ముద్ర మటుకు వేసేశాడు. తరవాతే అడిగాడు "దేనికండి బాబయ్యా!"

కరణంగారు ఓ నవ్వు పారేసి "ఒరే! నువ్వు నా మనిషివి కదరా! ఊరా గొడవ అంతా తవ్వితే తల మునుగుతుంది ఎందుకొచ్చిన గొడవ? వీరితోబాటు వెళ్ళు, నాల్రోజుల్లో యిటో అటో తేలేస్తారు. వచ్చేస్తే సరేసరి- లేదా ఓ అర్నెల్లు..."

"బాబా!" నమ్మలేనట్టు గట్టిగా అరిచి నేలకరిచి చేతులు జోడించాడు. "బాబుగరూ! నాకేం తెలవదని మీకు తెలుసు కదండయ్యా! యిదన్యాయమండయ్యా!"

"పోరా వెధవ! మహా సంపాదించి పెళ్ళాం పిల్లల్ని పోషించేవాడికే చెల్లదు! నూకాలూ కోటీ వస్తారంటరా! నువ్వు లేకపోతే — మేం లేము?"

బలవంతాన వాణ్ణి లేవదీసాడు ఓపోలీసు— "పదపద అర్ధరాత్రి దాటిపోతోంది".

"బాబూ! కరణం బాబూ! నమ్ముకున్నోణ్ణి రచ్చించండయ్య నాకే పాపం తెలీయదు." వెంకన్నగాడి ఆర్తనాదాలు ఆ చీకట్లో — అరణ్యరోదనలాగా వున్నాయి కరణంగారికి సలాం కొట్టి, బండెక్కారు ఇనస్పెక్టరుగారు.

"ఒరేయ్! నోరెత్తితే—ఇంకా అన్యాయం అయిపోతావు జాగ్రత్త! వేలిముద్ర దేనిమీద వేశావో తెలియదు కాబోలు! తాగిన మైకంలో తన్నుకుని, వాడిని నేనే చెరో తోశానని నువ్వు చెప్పినట్టు వ్రాసిన కాగితం మీద. జాగ్రత్త."

పోలీసు వాహనం ఆ చీకట్లో చీరని తోకలైటుతో యముని మహిషంలాగా వుంది వెంకన్న కిక్కురుమనకుండా కూర్చున్నాడు.

విరలైటు కనిపించినంతదాకా చూసి కొంచెం వెన్నెల్లోకి వచ్చాడు పోలిగాడు వాడు చేసిన దారుణానికి వాడికే చీకట్లో దూరా లవి అనిపించింది. "ఏం బ్రతుకులో — మనుషుల్ని పీక్కుతినే బ్రతుకైపోయింది" ఉస్సూరంటూ కల్లుపాకకేసి నడిచాడు. "ఒళ్ళు తెలియకుండా తాగాలి. చేసిన ఘోరాన్ని మరిచిపోవాలి" అదే వాడి ధ్యాస

కరణంగారు పడుకోవాల్సినరికి తొలికోడి కూసింది "దీని దుంపదెగ! ఒక్కొక్క వ్యక్తి కరిణీకం వదిలేసి రాజకీయాలకి పోతే లాభసాటేమో సనిపిస్తుందే సూరీ!" అంటూ "కాస్త కాలు రాయి" అన్నారు ఆ ఏహిపతివ్రత ఆ అసుర ఘడియల్లో భర్త పాదాలు సేవించుకుంటూ జోగడానికి కూడా భయపడుతూ కూర్చుంది. నిద్దరో "అమ్మా... కోటిగాడు" అని పలవరిస్తోంది మహలక్ష్మి.

"ఒక పీడ కాస్త వదిలింది. యీ పీడ వదిలితే బాగుండును. దీనికి మాలగోల తప్పించి యింకో ధ్యాస లేకుండాపోయింది." మనస్సులో నే కూతురుమీద విసుక్కుంటూ, భర్త కాళ్ళు కాస్త గట్టిగా ఒత్తడం మొదలుపెట్టింది. తెలివొచ్చి పెళ్ళాన్ని పిదకి లాక్కున్నారు కరణంగారు.

6

చెరువుగట్టు నిర్మానుష్యంగా వుండడం చేతగానీ— లేకపోతే సూర్యోదయం కంటే ముందే వెంకన్న జైలుకు పోయిన వార్త — అందరికీ తెలిసేది! నూకాలు పనిలోకి మామూలుగా వచ్చింది. ఈ వార్త పిడుగుపాటులాగా వినిపించింది దానికి. ఏడుస్తూ కాళ్ళావేళ్ళా పడి కరణం బాబుగారిని కనికరించమని ప్రాకులాడింది.

"ఏమిటే పిచ్చిముఖమా! పది రోజుల్లో రావచ్చు! పది నెలల్లో రావచ్చు— ఏం ఘట్టి మునిగిందే! కోతల రోజులు కాదు కదా!" ఓదార్చారు సూరమ్మగారు.

ఆ మాటలు వింటూ ఆశ్చర్యంగా ఆవిడ ముఖంలోకి చూస్తూ వుండిపోయింది నూకాలు. మొగుణ్ణి జైలుకంపి యీవిడగారిలా వుండకలదా?

"అమ్మగోరూ! మా మావ అలాంటిపని చెయ్యడండమ్మా. ఆ పొద్దు గొడ్డులా పని చేస్తూ మీ యింటికాడే కదమ్మా పడి వున్నాడు... నాకు బాగాగుర్తు! బాబుగారిని కాస్త కనికరించమని చెప్పండమ్మా!" ఏడుస్తోంది నూకాలు.

"ఏమిటే పొద్దున్నే నోకన్నాలు? పని చేయలేకపోతే పొమ్మను" పడక గదిలో నుంచి ఒక్క గదమాయింపు వినబడేసరికి నూకాలేకాదు, సూరమ్మగారు కూడా నోరు మూసేశారు.

"చూడు నూకాలూ! నువ్వేం బాధపడకు కోటిగాడు లేడా ఏనీ పాటుకి! వెంకడొచ్చేదాకా వాణ్ణి రమ్మను వాడికీ పని చేతనౌతుంది. ఎద్దులాగా ఎదుగుతున్నాడుకద!" గుసగుసలాడారు సూరమ్మగారు.

నూకాలుకి కడుపు దేవినట్టయింది. మాలక్ష్మి ఎదగడంలేదా అరిటి బోదెలాగ! అనుకుంది దానికింకా అతి చావక కరణంబాబుగారు బయటికి వచ్చేదాకా ఆగి- బాబుగారి కాళ్ళకి దూరంగా అడ్డుపడింది— "బాబూగారూ" అంటూ!

"ఏమిటే మరిచూ! వాడేం పెట్టిపోషిం చేస్తున్నాడు— వాడికున్న విశ్వాసం మీకు లేకపోయింది!",

"మీకోసం చావమన్నా సిద్ధం బాబుగారూ!" అంటూ వెళ్ళాడు కొన్నాళ్ళపాటు నోరుమూసుకు పడివుంటే, లాభం. లేదంటే పీకలకొస్తుంది జాగ్రత్త!"

వేపాల్లకోసం చెయ్యి జాపుతూ హెచ్చరించారు కరణంగారు సూరమ్మగారు ఒణుకుతున్న చేతో అందించారు.

ఆవిడ ఒణుకుతున్నది నూకాలుని చూసి కాదు. అప్పుడే అక్కడికి వచ్చి నిలబడ్డ కోటిగాణ్ణి చూసి — భర్తకి హెచ్చరికగా "ఏమండీ"— అన్నారు వినీ వినబడనంత నెమ్మదిగా!

అటు తిరిగి చూసిన కరణంగారు—కోటిగాడు బుసకొడుతున్న నాగుపాములాగా నిలబడ్డం చూసి, కాస్త తగ్గి, "ఏరా!" అన్నారు, నిర్లక్ష్యం ధ్వనిస్తూ.

"నా గబ్బు అబ్బని చంపలేదని నీకు తెలియదా? పోలిమావకి తెలియదా? మిమ్మల్ని చంపేస్తాను" చేతులు పిడికిళ్ళు

ఉగాది వేడుకలు

ఉగాది సంరంభం
వసంత ఋతువారంభం
చిగురించజేసె హృదయాల్లో
సరిక్రొత్త ఆశలు, సంతోషపురేకులు

క్రొత్తరూపులు దాల్చి, నిల్చె
తనూజ, పుష్పపరాగాలు
ధరణియే ధ్వనియించె
కోయిలల హృదయ రవాల

కొంగ్రొత్త పలుకల
గరగరలు, పెళపెళలు
నవ వధువుల పిగ్గులు
చెల్లాయిల అలుకలు

వేకువన అమ్మలిళ్ళు
వేప తోపుల వేట
నవ సంవత్సరానికే
సుస్వాగతంబంటూ

పంచాంగ శ్రవణమే
క్రొత్త ఆశల పంట
తీయ తీయని తలపు
మిగిలేను ప్రతియింట.

— న్యూటాన్

కోటిగాడు

బిగించి ముందుకి దూకుతున్న కోటిగాడిని అమాంతం కిందపడి కాళ్ళు పట్టుకుని ఆపేసింది మాకాలు. "కోటీశా! చేయెత్తకురా దొరమీద!" అంటూ భోరున ఏడవడం ప్రారంభించింది.

"నువ్వూరుకోయే! ఏం చేస్తాడేం?" కసిగా బుసకొట్టాడు కోటిగాడు.

"చంపేస్తార్రా కోటీ! పో! నువ్విక్కడికి రాకురా!" ప్రాధేయపడింది.

"ఒరే! యిప్పటికిప్పుడు ఇనస్పెక్టర్ని రప్పించి, నిన్నూ నీ బాబుతోపాటు తోయించేయగలను. కుర్రాడివని చూస్తున్నాను" "థూ" అని నేలపై ఉమ్మి, లోపలికి సాగిపోయారు కరణంగారు.

"ఛీ- వదవే కొంపకి. బాబునలా చేశాక ఇక్కడేం పని? పద—" తల్లిని లేవదీస్తూ అడిగాడు కోటిగాడు.

"మనం ఇక్కడికీ పోలేం బాబా! బతికుండాల కద! నువ్వు ఎందుకొచ్చావురా! పో యింటికి. పోయి పడుకో బాబా!"

"నాకంతా తెలుసులేవే! అంతా చెప్తా కొంటుండగా విన్నానులే. నేనే చెప్పేస్తా... నేనే అంతా చెప్పేసి బాబుని తీసుకొస్తా..." తల్లిమాట వినిపించుకోకుండా ఒక్క తోపుతోసి, విడిపించుకుని పరుగెత్తాడు కోటిగాడు — పెరటోంచి కోటిగాడి వెనక పరుగులు తీస్తూ "కోటిగా— ఆగరా!" అంటూ అరుస్తూ వాడిని సమీపించాలని పరుగెత్తింది — మహాలక్ష్మి. నిస్సహాయంగా నేల కూలబడిన ఆ దృశ్యం — ఆ తల్లికొడుకుల కంటపడితే అదేం చిక్కో అని, ముఖాన్ని చేతులతో మూసుకుని ఏడవడం ప్రారంభించింది మాకాలు.

పరుగెత్తుతున్న మహాలక్ష్మి చటుక్కున ఆగిపోయింది. మహాలక్ష్మికి ఎందుకో భయం వేసింది — తన చుట్టూ రక్తంగా తోచింది. "అమ్మా" అంటూ అరిచి కూలబడిపోయింది. "అమ్మగోరూ! అమ్మాయిగోరూ!" అంటూ పెద్దమ్మగారిని కేకవేసింది మాకాలు.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

పి. శ్రీ. ఎస్ ఆర్. — ఖమ్మం

గాఢంగా ప్రేమించిన ఒకమ్మాయికి మనస్సులో చోటివ్వాను. మరి నాకివ్వదెందుకు?

మీ వాళ్ళు ఎంత 'పగిడీ' అడుగుతారో తెలియాలి కదా? మీరిచ్చే చోటు లాంగ్‌లీజో, టెంపరరీ ఎకామిడేషనో తెలియాలి కదా?... ఆడపిల్లలు — ఆలోచించకుండా తమ హృదయాలు 'వేకెంట్' అని బోర్డు పెట్టరు. అనధికారంగా తిష్ఠవేసుక్కూర్చుంటారన్న భయంలో టూలెట్ బోర్డు పెట్టరు.

ఎస్ టి ఎస్. — వేములవాడ

ప్రతిమనిషికీ కొందరు అభిమానులుంటారు. మరి మీకు ఎవరంటే ఎక్కువ అభిమానం?

ఎలా చెప్పడం? నేను అభిమానించే వాళ్ళు చాలా మంచి [illegible]. ఒక్క సినిమా రంగంలోనే కాదు — [illegible] అయితే — "ఏ ఎన్ ఆర్, ఎన్ టి ఆర్ అభిమాన సంఘము" అనో టక్కున చెప్పేసేదాన్ని!... అవే నగ్గరనుంచి ఆనంద్‌శంకర్ వంటి అప్పమయ్యని అత్యద్భుతంగా పలికించిన బాలమురళిమంచి కోవగొళ్ళ స్వరరంజనాన్ని రంగరించకల చిట్టిబాబు, [illegible] మంచి మునలిరగంగో షష్టి పారవశ్యానికే నాట్య [illegible] చూపటు [illegible] — [illegible] చెప్పాలంటే — హెమింగ్వే, పీటర్‌చీనీ ఆరాధనలాంటి — ఎప్పటికప్పుడు — పేరుకోవాలన్న నా ప్రయత్నం ఎప్పటికప్పుడు వృథా అయిపోతూనే వుంది! అభిమానం మహా సముద్రం లాంటిది. ఒడ్డున చేరి అలలొస్తాయే — పాత్య కొత్త కెరటం తరలొస్తూనే వుంటుంది

యి. యు — ఎమ్మిగనూరు

ఒక మనిషి సంఘంలో నలుగురిచేతా గౌరవింపబడాలంటే?

నాన్‌కోరియస్ కావాలి. అంటే 'లిట్టకునేదో' అంటా పెద్దుసనేదో ఏ పనిచేస్తే ఎది!

ప్రేమ చాటుగా పున్నంత వరకు [illegible] వుంటుంది బయటపడితే...

వార్ధక్యం ఎంతెంత పడి కొత్త స్వల్పంగా వుంటుంది.

వివ్. కె. — ఎమ్మిగనూరు

మంచిగా బ్రతుకుట కష్టం. [illegible] ఎప్పుడు ఆ దారిని ఎందుకు వెళ్ళాలి?

మంచిదారి ఎప్పుడూ కష్టంగానే వుంటుంది తమ్ముడూ — ఆ దారిని వెళ్ళాలన్న సంకల్పం లేకపోతే — వెళ్ళలేము.

జి. వివ్. ఎస్ — పెనుమంట్ర

మనుషుల మీద ప్రేమ దగ్గరగా వుంటే వుంటుందా? దూరంగా వుంటే వుంటుందా?

దూరమైతే ప్రేమవిరహం. దగ్గరైతే ప్రేమ లాపం. ఎలాగున్నా ప్రేమకాల్చుకు [illegible]ంటుంది.

ఎస్ ఎస్. ఎమ్. — నెల్లూరు

మన ఆడవాళ్ళని కార్టూనులలో కథలలో, [illegible] చిత్రించటం [illegible] వాళ్ళలా చెయ్యాలంటే ఏమి చెయ్యాలి?

కార్టూనులలో [illegible] చిత్రించకుండా [illegible] పట్టించుకోకపోతే — [illegible].

కె ఎస్ ఆర్ [illegible]

నువ్వే గొప్ప తెలివైనదానివని అనుకోటున్నావు జవాబులిస్తూ. [illegible]

చిత్రం గురూ, వాటికి ఏదంతో ఏరికి వారగా అంతే.

వి ఎస్. — రాజమండ్రి

ప్రపంచంలో విశ్వాసంలేని జంతువు ఏది?

మనిషి (ఇదోరకం జంతువేగదా!)

స్త్రీకి [illegible] అయినట్టు తెలుస్తుంది. [illegible]

దాంపత్యం — [illegible]

చెప్పక చెప్తుంది [illegible]...

టి వి ఎస్ ; కె వి ఎస్. టి ఎస్ పి [illegible]

కవికోసమే [illegible] సినిమా అన్నారు [illegible] పుట్టారు? [illegible]

ఎందుకు [illegible] ముద్రా [illegible]!!

ఎం. ఎస్ ఆర్. — నవిపేట

నేను ఒక అమ్మాయిని ప్రేమించినా ఆమెకూడా నన్ను ప్రేమించింది [illegible] వేస్తున్నారు. [illegible] వచ్చేసరికి [illegible]...

అరెరె! ఎంత [illegible] జరిగిపోయింది బాబూ! [illegible] ప్రేయసిని [illegible]! [illegible] ప్రేమక [illegible] ప్రేమకావ్యం. [illegible] భాష్యల [illegible] — అత్మపరిశోధన [illegible] గనిపెట్టి [illegible] నిర్వాహణకి [illegible] పాట్లు!

ఎల్ జె ఆర్ — కాకినాడ

అన్ని ప్రశ్నలకు సమాధానం వినిపించ కలిగే మీరు గొంతుకొనిటిలో మీ సమాధానంలో అయి ష్టత కనబరుస్తారెందుకు?

అది మానవనైజం కదా!

ఎస్ ఎస్ ఎస్ ఎమ్ —విజయవాడ

స్నేహం అంటే అసలు అర్థంఏమిటి? మాట పట్టింపులకు ప్రాధాన్యం ఇచ్చే స్నేహం స్నేహమేనా?

మాటపట్టింపులు ఫరవాలేదు — అవి పౌరుషానికి చిహ్నాలు. అపోహలు తొలగిపోగానే స్నేహం ఇంకా చిక్కనౌతుంది. చెప్పుడు మాటలకే స్నేహంలో తావు లేకుండా చూసుకోవాలి. అవే స్నేహపూరిత వాతావరణాన్ని కలుషితం చేస్తాయి.

చుట్టుపక్కల ఆడువారితో స్నేహం చేసేదీ ఆడువారే ఈర్ష్యాద్వేషాలతో స్నేహాన్ని తెంపుకునేదీ ఆడువారే

స్నేహంలో వ్యక్తిత్వపు - విలువలుచంపుకో కూడదు. స్నేహంలో పోటీ వుండవచ్చును గాని పరిధి కోల్పోయి రాద్ధాంతం అయి ఎటుకాదదు. అప్పుడిలాంటి స్నేహం తక్షణం — ద్వేషం పరుష్టణంగా తయారవును.

టి వి ఆర్. ఎమ్ —గుడివాడ

బాధ్యత కలిగిన ఉద్యోగి అయివుండీ తన విలాసాల కోసం ఇంటిని ఇల్లాలిని ఆరోగ్యాన్ని పట్టించుకోని వాడిని ఏమనాలి?

మూర్ఖుడు!

వి. ఎస్ — హైదరాబాదు

ఎంత చెడ్డా కూడా చేతులేకట చేసేది?

అంతకే ఎవరయినా చేసే చేటు — క్షైమోడ్పే చేయుంకంటే— పరిశ్రమ్మైన అనారు.

వెంకట్ — ఉపవకొండ

కాలం కంతెగా ఎప్పుడు వుంటుంది?

ఒకమ్మాయిడా ఒక్కబిరువరిని యిచ్చినప్పుడు!

ఎస్ ఎస్ — హైదరాబాదు

పడిసిధులల్లో మగవాళ్ళ డ్రస్సులు కట్టుకుని తిరగటం ఆడవాళ్ళ సొగసుకుంటుయా సినిమాల్లో పాత్రలా?

కాదు. సౌకర్యం మాత్రమే

ఆర్ ఎల్ —విశాఖపట్నం

హృదయంలో అగ్నిగోళాలు బద్దలవుతున్నా, పైకి తేలిగ్గా, హాయిగా నవ్వగలిగేవాళ్ళు ఎంతమంది?

మాటకి లొంగియున్నంది యీ దేశంలో చేస్తూంటే లోపల వేదన. అందుకే నవ్వుతూ హాయిగా ఏడ్చే వాళ్ళు అందరూ సుఖశాంతులలో హాయిగా వున్నారనుకోరాదు.

కార్టూన్లు పంపేవారికి మనవి

కార్టూన్లతో పాటు స్వంత చిరునామాగల స్టాంపులు అంటించిన కవరు పెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3. అన్న చిరునామాకి పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్టవచ్చును. రిజిస్టర్లోగా, నేరుగా కాని, విచారించి వీటిపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపు వీలు ఉండదు. కార్టూన్లు 'మిస్' అయి పోయినా, దారితప్పిపోయినా సంపాదకుని బాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్లు పంపేవారు పైన ఆ సంచికపేరు ఉదహరించాలి. ఆ కార్టూన్లకికూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

సం.

వారఫలం

30-3-1979 శుక్రవారం మొదలు 5-4-1979 గురువారం వరకు

మేషం : నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృషభం : మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. చికాకులు యేర్పడతాయి. వారంమధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

మిధునం : వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం : అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు అందగలదు. వారం ఆఖరులో చికాకులకు గురి కాగలరు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

సింహం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య : సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : రావలసిన డబ్బు అందుతుంది. పోటీ వారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు యేర్పడతాయి.

వృశ్చికం : పోటీవారితో మాట పట్టింపులు తగవు. వ్యాపారంలో శ్రమ వినా అనుకూలత లభిస్తుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో ప్రయాణ కలుగుతుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

ధనుస్సు : సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది, మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి విద్యా సంతోషాలు లభిస్తాయి.

మకరం : మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం : రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. బంధుమిత్రులను కలుసుకొంటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు — వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

మీనం : మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీ మంచితనమే మీకు ఇబ్బంది కలిగించగలదు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

— మహేష్



వంటలు

బొంబాయి లకిడీ

తడి నూనెతో మాత్రం చెయ్యొద్దు. 2, 3 రోజుల్లోనే నూనె వాసనవచ్చి బాగుండవు. డాల్డాలోగాని, రిఫైన్డ్ ఆయిల్లోగాని చేసుకుంటే నెలరోజులైనా తాజాగా కరకరలాడుతూ ఉంటాయి.

ఇందుక్కావలసినవి మూడే వస్తువులు తాజా మైదాపిండి పావుకిలో, చక్కెర వంద గ్రాములూ, తగినంత డాల్డా. ఇక చేసేవిధం ముక్కవాసనా, పురుగులూ లేని తాజా మైదాని బాగా జల్లించుకోవాలి. చక్కెర పొడిచేసి కొంచెం నీళ్ళతో కరగనివ్వాలి. జల్లించిన మైదాలో నిమ్మకాయంత డాల్డా గాని, నెయ్యిగాని వేసి బాగా కలిపి, చక్కెర కరిగిన నీళ్ళు చల్లుతూ గట్టి ముద్దగా కలుపుకోవాలి. నానే కొద్దీ పలచబడే అవకాశం ఉంది గనక బాగా గట్టిగానే తడుపుకోవాలి.

ఈ ముద్దని మూతపెట్టిన గిన్నెలో ఒకటి రెండు గంటలు బాగా నాననిచ్చి, పీటమీదవేసి బాగా మర్దించాలి.

చిన్న బత్తాయి కాయలంత ఉండలుగా దీన్ని విభజించుకొని, పూరీల పీటమీద దీన్ని మిస చపాతీల కన్నా కొన్ని మందంగా వత్తుకోవాలి. అద్దడానికి మైదాపిండినే వాడవచ్చు. ఈ రొట్టెని పదునైన చాకుతో రెండంగుళాల పొడుగు, అర్ధంగుళం వెడల్పైన ముక్కలుగా కోసి, వేరే పేపరు మీద విడి విడిగా తీసి ఉంచుకోవాలి. మొత్తం పిండి వంతా ఇలా తయారుచేసుకున్న తర్వాత బాణలిలో డాల్డా వేసి కాగనిచ్చి, ఈ ముక్కలు 15, 20 చొప్పున అందులో వేసి సన్నసెగని దోరగా కాల్చి తీసుకోవాలి. మొహం మొత్తేటంత తీపిగా లేక, బిస్కెట్ల రుచితో, కరకరలాడుతూ ఎన్నాళ్ళైనా బాగుంటాయీ బొంబాయి లకిడీలు. తీపి ఇష్టంలేనివారులేదా ఏవరికూడకావాలనుకునే వారు చెక్కెర మానేసి కొద్దిగా ఉప్పువేసి, మిరియప్పొడో, వాముపొడో, జీలకర్రపొడో ఏదోవావేసి, పైన చెప్పినట్లే తయారు చేసుకోవచ్చు.

— కె. రాజ్యలక్ష్మిజనార్దనం

ముల్లంగి దుంపలతో పరోటా

కావలసిన వస్తువులు :— ముల్లంగి దుంపలు పావు కే. జి., గోధుమ పిండి అర కే. జి., వాము ఒక స్పూను, తగినంత పరిమాణంలో ఉప్పు, పచ్చిమిరపకాయలు.

తయారుచేయు విధానం :— ముందుగా ముల్లంగి దుంపల్ని శుభ్రంగా కడిగి తురుముకోవాలి. తురిమిన ముక్కల్లోంచి నీటిని తీసెయ్యాలి. పచ్చిమిరపకాయలను చిన్న ముక్కలుగా తరగాలి. వాము దంచి పొడి చేయాలి. గోధుమపిండి, పచ్చిమిరపకాయ ముక్కలు, వాము పొడి, ఉప్పు, తురిమిన ముల్లంగితోపాటు మొత్తంగా చపాతీముద్ద మాదిరిగా కలపవలెను. తర్వాత గోధుమ పిండిలో ఆ ముద్దను చపాతీల మాదిరిగా ఒత్తి, నెయ్యి లేదా డాల్డాతో కాల్చవలెను. ఇది పెరుగుతో తినడానికి ఎంతో బాగుంటుంది. బీహార్ ప్రాంతంలో యీ వంటకం ఎక్కువగా చేస్తుంటారు. అటువేపు దీన్ని 'మూలీ పరోటా' అంటారు.

— శ్రీమతి ప్రభా మల్లిబాబు

ముడికీలు

కావలసిన వస్తువులు :— పాలవిరుగుడు 2 కప్పులు, మైదాపిండి — 1 కప్పు లేదా ఒకటిన్నర కప్పు, నూనె- పావు కే. జి.

పాలవిరుగుడులో నీరంత పిండేసి ఒక గిన్నెలో వేసుకొని దానిలో కొద్దిగ ఉప్పువేసి మైదాపిండి పోసి పూరీలపిండి మాదిరి తడిపి పెట్టుకొనవలెను. కలిపి ఉంచుకొన్న ముద్దలోనుండి చిన్న చిన్న ముద్దలు తీసి పూరీల పీటమీద పూరీలాగా వత్తి మనకిష్టమయిన ఆకారములో కోసుకొని ఉంచుకొని నూనెలోవేసి ఎర్రగ వేగనిచ్చి తీసివేయవలెను. ఇలా చేయడం కష్టమనుకొన్న కలిపిన పిండిని చిన్న చిన్న ఉండలుచేసి చేత్తో పలచగవత్తి నూనెలోవేసి ఎర్రగ వేపి తీసివేయవలెను. ఎండాకాలంలో తరుచు పాలు విరుగుతవికదా ఇలా చేసి చూడండి. మనకు ఫలహారము తయారవుతుంది వేస్టు ఉండదు.

— మాదిరెడ్డి లక్ష్మీరమాపతి

కడప మిత్రసాహితీ సమితి

కడపలో మిత్రసాహితీసమితి స్థాపించి ఒక ఏడాది గడిచింది. ఈసందర్భంగా [illegible] వార్షికోత్సవసభ జరిగింది. డా. మల్లెమాల వేణుగోపాలరెడ్డి ప్రారంభించారు. డా. అక్కిరాజు రమాపతిరావు "కందుకూరి వీరేశలింగం పంతులు ఆధునికుడు కాదా?" అనే అంశం గురించి ప్రసంగించినారు. శ్రీ ఎన్. సి. రామసుబ్బారెడ్డి వందనసమర్పణతో మొదటిరోజు సభ జయప్రదంగా ముగిసినది. రెండవరోజు మహాకవి డా. పుట్టపర్తి నారాయణాచార్యుల అధ్యక్షతన "ధూర్జటి మహాకవి కవితా లక్ష్మ్యోలు" "వసుచరిత్రలోని సొగసులు" అనే అంశాల గురించి సభ జరిగింది. వరుసగా శ్రీయుతులు సింగరాజు సచ్చిదానందం, పాలచంద్రశేఖరరెడ్డిగార్లు చక్కగా ప్రసంగించినారు "తెలుగులో అభ్యుదయ కవిత్వం" అనే అంశం గురించి అధ్యక్షులుగా అభ్యుదయకవి శ్రీ వై. సి. వి. రెడ్డి ఇచ్చినారు. శ్రీయుతులు [illegible] [illegible] పాల్గొన్నారు.

అవీ...ఇవీ...అన్నీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారు 1979 మే 26—27 తేదీలలో రెండవ ఉత్తర అమెరికా తెలుగు మహాసభ జరపటానికి నిర్ణయించారు.

డెట్రాయిట్‌లో జరిగే ఈ మహాసభ నాలుగు కోట్ల తెలుగువారి చారిత్రాత్మక సంస్కృతిని ప్రతిబింబించే సంగీతం, నృత్యం, నాటకం, కవిత్వం మొదలైన వాటిలో అంతర్జాతీయ ప్రతిభగల కళాకారులకు వేదికగా ఉపయోగపడుతుంది. ఉత్తర అమెరికాలోని తెలుగువారికే కాక విద్య, ఆర్థిక, సాంస్కృతిక సాంఘిక పరిస్థితి పట్ల ఈ సమావేశం దోహదం చేస్తుందని నిర్వాహకులు తెలుపుతున్నారు.

ధర్మఫిరోజి

నాటకం. రచన : శ్రీ పత్రి జగన్నాథరావు, 62 పేజీలు, వెల రు. 5—00 లు. ప్రతులకు రచయిత పేరు ప్రతీకకారు, వలేరుపల్లి, గుంటూరుజిల్లాకు వ్రాయాలి.

తిండి దొంగ

మూడు ఏకపాత్రాభినయాలు. రచన శ్రీ గొట్టిముక్కల నాగేశ్వరరావు. శ్రీ [illegible] ప్రసాద్. 30 పేజీలు, వెల రూపాయి. ప్రతులకు : శ్రీ ఒబ్బిలి నరసయ్య, కేరాఫ్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ప్రింటర్స్, మిర్యాలగోడ్డు, రైల్వే కోడూరు (కడ. జిల్లా.)

డాక్టరు సలహాలు

కె. యస్. ఆర్. — ఖద్రాని

మా బాబు వయస్సు 3 నెలలు. పుట్టిన పది రోజుల నుండి నీళ్ళుగా విరోచనాలు అయ్యేవి. డబ్బా పాలు వాడుతున్నాము. మందులు వాడినాము. కాని పూర్తిగా తగ్గలేదు. వారంరోజుల ముందు డబ్బా పాలు మార్చినాము. ప్రతిసారి పాలు త్రాగినప్పుడు తెల్లటి, పసుపు రంగులో విరోచనము అవుతోంది. రోజుకి 5 సార్లు తక్కువకాకుండా అవుతున్నాయి.

ప్రకృతిసిద్ధంగా చంటిపిల్లలకు 6వ నెల వచ్చే వరకు రోజుకి 7, 8 సార్లు మలవిసర్జన జరగటం సర్వసామాన్యం. మీ బాబు విషయంలో మీరు వాడేది డబ్బాపాలు కాబట్టి పాలపౌడరు, నీళ్ళు ఈ రెండిటిని మిశ్రమం చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల బరువునిబట్టి, పాలపౌడర్ కొలత నిర్ణయించాలి. ఆ పాలడబ్బామీద వ్రాసిన ప్రకారం వయస్సుని బట్టి వాడితే విరోచనం తెల్లగా అవటం, తక్కువసార్లు అవటం జరుగుతుంది. పాలడబ్బాలో వున్న స్పూన్‌తో పాలపొడి తలగొట్టి ఒక అవున్సు నీళ్ళలో కలిపితే అది ఒక అవున్సు నీళ్ళ పలచని ఆవుపాలతో సమానం. ఆ అవున్సుపాలలో 1 గ్రాము ప్రోటీను, 20 కాలరీల శక్తిని ఇస్తాయి. పసిపిల్లలకి ఒక సంవత్సరమునిండేవరకూ 1 రోజుకి 1 కిలో గ్రాము బరువుకి రెండున్నర లేక మూడు గ్రాముల ప్రోటీనులు శరీరాభివృద్ధికి ఆరోగ్యానికి ముఖ్యావసరం.

అంటే ఉదాహరణకు పాపబరువు 5 కి. గ్రా. అయితే రోజుకి $5 \times 3=15$ గ్రాముల ప్రోటీన్లు అవసరం.

ఒక అవున్సుపాలు (నీళ్ళు కలుపని ఆవుపాలు, లేక పాలపొడి డబ్బాలోని చెంచాతో ఒక చెంచా ప్రమాణం (తలగొట్టి) ఒక అవున్సు నీళ్ళతో కలిపి తయారు చేసే కృత్రిమపాలు) ఒక గ్రాము ప్రోటీను మాత్రమే ఇవ్వటం వల్ల 15 గ్రాముల ప్రోటీన్సు కావాలంటే 15 అవున్సుల పాలు ఇవ్వవలసి వుంటుంది. రోజంతటికీ 15 అవున్సులు కావాలి. కాబట్టి ఒకరోజుకి 5 సార్లు పాలుపడితే ప్రతిసారికి 3 అవున్సులపాలు వాడాలి. పుట్టినప్పటినుండి 3 నెలల వరకూ అదనంగా రెండు అవున్సుల నీళ్ళు ఈ మిశ్రమానికి కలపటం మంచిది. 3 నెలల నుండి 6 నెలలవరకు ఒకఅవున్సు నీళ్ళుమాత్రం అదనంగా కలపటం అవసరం. 6 నెలల తర్వాత అదనంగా ఈ నీళ్ళు కలపనవసరం లేదు.

ఎం. పి. — మచిలీపట్నం

నా వయస్సు 19 సం.లు. నాకు రెండునెలల నుండి నడుమతొంటి, నడుమవాలు నొప్పిగా వుంటున్నది. మందులు, ఇంజక్షనులు వాడినాను గాని తగ్గలేదు.

ఏదైనా ఒకవైపు కాళ్ళు, పుంటిభాగం, తొడ భాగం, పాదం మొదలైన భాగాలు లాగటంగాని, నొప్పిగాని వుంటే, ఆ ప్రదేశాలకి సంబంధించిన నరాలమీద ఒత్తిడి, రాపిడి మొదలైనవిగాని, ఆ నరం ఆదిలోనే ఏర్పడగలిగే మార్పులు ఆ నరం వ్యాపించిన ఆయా భాగాలలోని మార్పుల ప్రభావం ముఖ్య కారణాలయి వుంటాయి. కాళ్ళలో వెళ్ళే నరాన్ని 'సయాటికనర్వ్' అంటారు. ఈ నరం పిరుదుల మధ్య భాగంలోని వెన్నెముక చివరిభాగం నుంచి గర్భాశయం ప్రక్కగా ('పెల్విస్ అనే) కటిపద్మగత ఎముకలగూడు యొక్క ప్రక్క గోడ మీదనుంచి పిరుదులలోనికి వచ్చి, తుంటిభాగంలోని కీలుమీదుగా తొడవెనుకభాగం నుంచి కాళ్ళ వేళ్ళవరకు వెళుతుంది. ఈ నరం స్త్రీలలో ఎక్కువగా గర్భాశయపు రోగాల వల్లగాని (వాపు లేక ఫైబ్రాయిడ్ అనే గడ్డ మొదలైనవాటి వల్ల) పెల్విస్‌లోని (మూత్రాశయం, గర్భసంచి మొ.వి ఉన్న తుంటిపద్మ గల ఎముకలగూడు) గర్భాశయం ఇతర జననేంద్రియాలకి సంబంధించిన లింఫ్ గ్రంథులు వాయటంవల్లగాని ఈ నొప్పి వస్తుంది. వయస్సు మీరిన వారికి ఎముకల రాపిడి నరాలకి తగలటంవల్ల నొప్పివస్తుంది. దీనికి సరియైన చికిత్స మీరు లేడీడాక్టర్‌ని కలుసుకొని పరీక్ష చేయించుకొని వారిఫలితాలోచనల ప్రకారం నడుచుకొనటమే.

కె. వి. కె. — పెద్దాడ

మా పాపకు 12 సంవత్సరములు. ఒకటిన్నర సంవత్సరాల క్రితం జ్వరం, తల నొప్పి, గుండె నొప్పి, కీళ్ళ నలుపులు, వాయటం వచ్చినది. 6 నెలలనుండి మందులు, ఇంజక్షనులు వాడుతున్నాము. అన్ని జబ్బులు తగ్గినవి గాని, గుండె నొప్పి తగ్గలేదు. ఈ జబ్బు ఆరంభంలో వారానికొకసారి గుండెనొప్పి వచ్చేది. ఇప్పుడు రోజూ వచ్చుచున్నది. స్కూలుకి వెళ్ళటానికి కష్టముగా వున్నది.


'రుమాటిజమ్' అనే జబ్బు కొందరికి చిన్నతనంలో ఏర్పడి, తగిన గమనింపు లేక వదిలివేయబడినప్పుడు ఈ రోగ ప్రభావం హృదయానికి దానిలోని కవాటములలోనికి (వాల్వ్‌స్) ప్రవేశిస్తాయి. దీనివలన తరచూ గుండెనొప్పి వస్తుంది. ఆయాసం రావటం కూడా ఈ రోగలక్షణాలలో ముఖ్యమైనది. ఈ పరిస్థితులలో మనదేశంలోనే అమలులో వున్న హృదయ చికిత్స (శస్త్ర) మంచి మార్గం.

వి. ఎస్. బి. — కొత్తూరు


నా వయస్సు 20 సంవత్సరములు. కొంచెము సేపు కూర్చునిలేస్తే కండ్లు తిరిగినట్లు వుంటుంది. ఒక నిముషం అంతా మసకగా కన్పించును. దీనికి కారణము, నివారణోపాయము తెలుప ప్రార్థన?

ఇలా రావటం మధ్యవయస్కులలో ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్నది. రక్తప్రసరణ అనేదశ హృదయ స్పందన, రక్తపీడన శక్తి (బ్లడ్‌ప్రెషర్) మొదలైన వాటిపై ఆధారపడి వుంటుంది. కూర్చొని, తిరిగి ఒక్కసారిగా వున్నట్టుండి లేచే సమయాలలో మెదడుకి మామూలుగా వెళ్ళే మోతాదులో రక్తప్రసరణ జరగక పోవటం వల్ల ఒక్క అరనిముషం పాటు మాత్రమే కళ్ళు చీకటిగా అవ్వటం, తలతిరిగినట్లుగాను, చెవులలో వింతశబ్దాలు వినిపించటం గాని జరుగుతుంది. దీనికి 'ఫెంగ్సలేట్' మాత్రలు పూటకి ఒకటి చొప్పున రోజుకి రెండు పూటలు ఒక నెలపాటు వాడటం, ఆహారం తీసుకోవటంలో తగిన శ్రద్ధ చూపటం, క్రమం తప్పకుండా తీసుకోవటం అవసరం.

—డా॥ కె. వెంకటేశ్వరరావు



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street
Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


Add more
to your life
Drink
Nova Cola*
Nova-Cola
DRINK
Nova-Cola
*Artificially flavoured


విజయలక్ష్మి
ఆర్ట్ పిక్చర్స్
బంగారు
చెల్లెలు
ఈస్ట్మన్ కలర్
నిర్మాత: టి. త్రివిక్రమరావు B.A.,(Hons)
దర్శకత్వం: బోయిన సుబ్బారావు B.Sc.,
LAKSHMI PUBS
లక్ష్మీ ఫిలింస్